ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

2-4-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 62 పేజీలు: 12 వెల: 6.50

రాహుల్ గాంధీపై ఇసికి బిజెపి ఫిర్యాదు

తీహార్ జైలుకు కేజ్రీవాల్.. 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

9లో



సోమవారం సిఎం జగన్ బస్సుయాత్రలో స్థానికులతో మాట్లాడుతున్న దృశ్యం

## అవ్వా! బాగున్నావా!

### ఎదురొచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించిన సిఎం జగన్

### ముదిగుబ్బ, బత్తలపల్లిలో అన్యూహ్య స్పందన

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో:** మేమంతా సిద్ధం పేరుతో వైఎస్సార్సీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్రకు సోమవారం శ్రీ సత్య సాయి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. దారి పొడవునా జనం నీరాజనాలు పలికారు. బస్సు యాత్రలో భాగంగా అక్కడక్కడ రైతులు, రైతు కూలీలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఇతర వర్గాల వారితో మాట్లాడుతూ సిఎం జగన్ ముందుకు సాగారు. ధర్మవరం, కదిరి నియోజక వర్గాల్లో కొనసాగనుంది. బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామం వద్ద ఆదివారం రాత్రి బస చేసిన ప్రాంతం నుంచి ఉదయం 10:30 గంటల ప్రాంతంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సులో బయల్దేరారు. బస్సులో సిఎంపక్కన ధర్మ వరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, >>2

# సరిహద్దుల్లో మరింత నిఘా

## శాంతి భద్రతల్లో అధికారులు అప్రమత్తం

### ప్రజలు తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించాలి

### 33 నిత్యావసర సేవల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలట్ సౌకర్యం

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారిని జాగృతం చేయాలని ఎపి ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. అంతే కాకుండా ఎన్నికల్లో 85 ఏళ్లుదాటిన వారికి ఇంటివద్దనే ఓటు వేసే హక్కు కల్పించిన నేపథ్యంలో ఆ దిశలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీరి ఓటు, బ్యాలెట్ అంశాల్లో గోప్యత తదితరంశాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌కు సంబంధించి అధికారుల బాధ్యతలు, వారు నిర్వహించాల్సిన విధులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్‌గా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వివరించారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌కు సంబంధించి ఏప్రిల్, మే నెలల్లో తేదీల వారిగా నిర్వహించాల్సిన కార్యక్రమాలను, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, పోలీసులు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించడం, అందుకు అవసరమైన పెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు తదితరంశాలను వివరించారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని ఎలక్షన్ కమీషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.

ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీలను అప్రమత్తం చేయాలని జిల్లా సరిహద్దుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా పటిష్ట పర్చాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రతి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వలెన్స్ టీమ్‌ను ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులో ఉన్న క్రమంలో రాజకీయపార్టీ నిర్వహించే ఎటువంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉందనన్నారు. అయితే నేరుగాని, ఎన్కోర్ పోర్టల్ ద్వారాగాని అందే దరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనుమతులను మంజూరుచేయాలని ఆదేశించారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి దుర్ఘటనలకు తావు లేకుండా తగు ముందస్తు జాగ్రత్తల తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు ఎటువంటి >>2

## 'ప్రజాగళం' స్పందన

# గెలుపు సూచకం



### ● పెన్షన్లు ఇవ్వకుండా జగన్ నాటకాలు ● అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే ఇంటింటికి రూ. 4 వేల పెన్షన్ ఇస్తాం ● రేపటినుంచి మళ్లీ 'ప్రజాగళం' సభలు ● పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అవ్వా, తాత అంటూనే జగన్ వృద్ధులనూ మోసం చేశారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 1వ తేదీన ఇంటి వద్దకు తెచ్చి పెన్షన్ ఇవ్వకపోవటం వెనుక వైఎస్సార్సీ కుట్ర ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లోనే జగన్‌రెడ్డి రూ.13వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచిపెట్టారని మండిపడ్డారు. ఖజానా ఖాళీ చేసి పెన్షన్ ఇవ్వలేకపోయిన జగన్.. ఆ పాపాన్ని తమపై, ఎన్నికల సఘంపై నెడుతున్నారని దుయ్యబట్టారు.. పార్టీనేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో చంద్రబాబు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పెన్షన్‌లపై ప్రభుత్వ అబద్ధాలు, తప్పుడుప్రచారాలు జగన్ నీచ రాజకీయాలకు నిదర్శమని పేర్కొన్నారు. జగన్‌కు వచ్చే ఎన్నికల్లో తన ఓటమి అర్థమైందన్నారు. అందుకే ఫేక్ ప్రచారాలు, కుట్ర రాజకీయాలకు స్పీడ్ పెంచారన్నారు.. వృద్ధులు, వికలాంగులకు మానవీయ కోణంలో పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.. వలంటీర్లను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్న కారణంగానే వారిని కేంద్ర ఎన్నికల సంఘం విధులకు దూరం పెట్టిందన్నారు.

**సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్కరోజులోనే పెన్షన్ అందించే అవకాశం ఉన్నా ఇవ్వలేదు:** వలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయకూడదని టిడిపి ఎవరినీ కోరలేదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడ చెప్పలేదన్నారు. 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారని, వారితో ఒక్కరోజులోనే ఇంటింటికీ పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వమే కావాలని ఇవ్వలేదన్నారు.. ప్రభుత్వ పథకాలకు ఇవ్వాల్సిన పెన్షన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. గ్రామకార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులతో ఎందుకు ఇంటింటికీ పెన్షన్ ఇవ్వలేకపోతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ విషయంలో వైఎస్సార్సీ ప్రభుత్వం కుట్రలు, వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు.. తన రాజకీయ లబ్ధికోసం బాబాయినే చంపేసిన జగన్.. ఓట్ల కోసం ఇలాంటి కుట్రలు అనేకం చేయడనుకోకూడదని అన్నారు.. మనం వచ్చాక రూ.4వేల పెన్షన్ ఇంటింటికీ ఇస్తామని, రెండు మూడు నెలలు తీసుకోకపోయినా అన్నీ కలిపి ఇస్తామన్నారు.. ఈ అన్ని విషయాలు లబ్దిదారులకు వివరించండి అని పేర్కొన్నారు. ప్రభుత్వం గత 15 రోజుల్లో >>2



## జగన్ బెయిలు రద్దు పిటిషన్‌పై విచారణ ఆగస్టుకు వాయిదా

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సిబిఐ కేసుల్లో నిందితునిగా ఉన్న ఎపి సిఎం జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో సోమ వారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఆగస్టు నెల 5వ తేది తరువాతి వారంలో చేపడతా మని స్పష్టం చేసింది. సిఎం కాకమునుపు వైఎస్ జగన్‌పై సిబిఐ పలు ఆర్థిక ఆరోపణలు చేసింది. ఈ కేసుల్లో కొంత కాలం జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ కేసుల్లో తీవ్ర జాప్యం అవుతుందని, ఆయనకు బెయిల్ రద్దు చేయాలని నర్సాపురం పార్లమెంటు సభ్యుడు కనుమూరి రామకృష్ణంరాజు సుప్రీం కోర్టు పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఆర్థిక అభియోగాలకు సంబంధించి కేసుల విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని సిబిఐని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఆలస్యం కావటానికి గల కారణాలను వివరిస్తూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించింది. డిశ్చార్జ్ పిటిషన్లు కారణంగా విచారణ ఆలస్యం అవుతుందని సిబిఐని >>2

## జనసేనలోకి మండలి బుద్ధప్రసాద్

### అవనిగడ్డనుంచే పోటీ



సోమవారం పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయవేత్త, టిడిపి మాజీ శాసనసభ్యుడు మండలి బుద్ద ప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేసారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేన పార్టీలో చేరినట్లు సమాచారం. అవనిగడ్డ అసెంబ్లీ సిగ్మెంట్‌నుంచి ఆ పార్టీ అభ్య ర్థిగా పోటీ చేయనున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన ఆ పార్టీ కండువా కప్పుకోన్న తరువాత మండలి బుద్ద ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తన్ను తప్పకుండా గెలిపిస్తారని నమ్ముతున్నానన్నారు. మీ సహకా రంతో ఎమ్మెల్యే గెలిస్తే మీకోసం పనిచేస్తానన్నారు. ఇవి ప్రజల భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు, ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని పిలుపుని చ్చారు. అవనిగడ్డ అధ్వాన్నంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. బుద్ధప్రసాద్ తన జనసేనలో చేరుతున్న విషయాన్ని స్పష్టం చేయలేదు, ఈ ఎన్నికల్లో టిడిపిలో అవనిగడ్డ టికెట్ బుద్దప్రసాద్‌కు దక్కకలేదు, పొత్తులో భాగంగా ఈ సీటు జనసేనకు దక్కింది. ఈ సీటు టిడిపికే కేటాయించాలని మండలి బుద్ధప్రసాద్ అనుచరులు అధిష్టానంపై వత్తిడితీసుకునివచ్చారు. ప్రయోజనం లేకపోవడంతో ఆయన జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. జనసేనకూడా అసెంబ్లీ అభ్యర్థిని ప్రకటించలేదు. అభ్యర్థి ప్రకటనపై మల్లగుల్లాలు పడుతున్న జనసేన ఇక తమ అభ్యర్థిగా మండలి బుద్ద ప్రసాద్‌ను ప్రకటించనున్నది.

వాస్తవానికి మండలి పిఠాపురంలో పవన్‌సమక్షంలో జనసేనలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఆ పార్టీలో చేరారు. అవనిగడ్డ నుంచి టిడిపి అభ్యర్థిగా గతంలో గెలిచిన బుద్ద ప్రసాద్ 2014-19మధ్య శాసనసభ ఉపసభాపతిగా చేసారు.



సోమవారం సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన టిడిపి నేతలు

## పెన్షన్లు సకాలంలో అందించండి..

### సిఎస్‌ను కోరిన టిడిపి నేతలు

### ఏ ఒక్క లబ్ధిదారునికి అందకపోయినా ప్రభుత్వానిదే బాధ్యత

### మీడియాతో టిడిపి నేతలు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ చేయవద్దని కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులపై వైఎస్సార్సీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని, పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేసే విధంగా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిని టిడిపి నేతలు కోరారు.. ఈమేరకు సోమవారం అమరావతిలోని సచివాలయంలో సిఎస్‌ను కలిసి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల టిడిపి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ నేతలు మీడియాతో మాట్లాడారు.

**దొడ్డిదారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాని చూస్తున్న జగన్: వర్ల రామయ్య**

దొడ్డిదారుల్లో అధికారాన్ని నిలబెట్టుకోవాలని జగన్‌రెడ్డిచూస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు.. ఓడిపోతున్నానని జగన్‌రెడ్డికి అర్థమైపోయిందన్నారు. అందుకే తప్పుడు దారుల్లో గట్టెక్కాలని, టిడిపి, చంద్రబాబుపై ప్రజల్లో వ్యతిరేకత తీసుకురావాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాని అన్నారు. వలంటీర్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉందని ఎన్నికల కమిషన్ గ్రహించిందని, అందుకే ప్రత్యామ్నాయ మార్గాలతోలబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసి, >>2

# అమరావతే మన రాజధాని

## అధికారంలోకి రాగానే పూర్తి చేస్తాం

### తొలి యేడాదిలోనే కెజి టు పిజి సిలబస్ ప్రక్షాళన

### మంగళగిరి స్థానికులతో లోకేష్



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వార్థ రాజకీయాల కోసం సమాజాన్ని కుల, మతాల పేరుతో చీల్చిరాష్ట్రాన్ని విధ్వంసం చేయటమే జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్‌మెంట్ వాసులతోఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, జగన్ పరిపాలన ప్రజావేదిక కూల్చివేతతో మొదలైందన్నారు. కుల ముద్ర వేసి అమరావతి రాజధానిని నాశనం చేశారన్నారు. కోవిడ్ సమయంలో కోవ్యాక్సిన్ తయారుచేసి ప్రపంచానికి తెలుగోడి సత్తాచాటిన భారత్‌బయోటిక్‌పై కూడా కులముద్ర వేశారన్నారు. దీంతో ఎపిలో 1200 కోట్లతో యూనిట్ పెట్టాలనుకున్న ఆ సంస్థ ఒరిస్సాకు తరలివెళ్లిందన్నారు. జగన్ వినాశకర చర్యల కారణంగా రాష్ట్రానికి ఒకపక్క పరిశ్రమ రాకపోగా, ఇక్కడి పరిశ్రమలు కూడ పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని అన్నారు. మన బిడ్డలు ఉద్యోగాల కోసం తమిళనాడు, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారన్నారు.

అభివృద్ధి చేయటం చేతగాని జగన్ ఎపిని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చి యువత భవిష్యతను నాశనం చేశారన్నారు. 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిన జగన్ ఎక్కడా ఒక్క ఇటుక కూడ పెట్టలేదన్నారు. విశాఖలో రుషికొండను బోడిగుండు చేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ మాత్రం కట్టుకున్నారని అన్నారు.. అమరావతిని రాజధానిని కొనసాగించి ఉంటే 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించేవని చెప్పారు. జగన్ విధానాల కారణంగా రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. అభివృద్ధి అంటే కూల్చివేతలుకాదని, 2014లో రాష్ట్ర విభజన ఆంధ్రు కోరుకున్నది కాదని అన్నారు. కట్టుబట్టలతో ఆనాడు బటయకు గెంటివేయబడిన పరిస్థితుల్లో అందరినీ ఒప్పించి చంద్రబాబు అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టారని, దీనికి జగన్‌కూడ సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు. 99శాతం మంది రైతులుస్వచ్ఛంధంగా ముందుకు వచ్చి భూములిచ్చారని గుర్తుచేశారు. రాజధాని డిజైన్, మాస్టర్ ప్లాన్‌కోసం చంద్రబాబు రేయింబ >>2

## భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్

2లో

## వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు

**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్త:** ఎపిలో గ్రామ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. పలు జిల్లాల్లో వారు తమపట్ల అగౌరవంగా మాట్లాడటం, ఎన్నికల కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదులు చేసి, లబ్దిదారులకు పెన్షన్ ఇవ్వకుండా పక్కన పెట్టడం వంటి చర్యల తీసుకోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామని వారంటున్నారు. తామంతా స్వచ్ఛందంగా లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామంటున్నారు. కొన్ని రాజకీయ పక్షాలు పరోక్ష విధానంలో తమ వ్యవస్థపై నిప్పులు చిమ్మడం, తమకు రాజకీయాలను ఆపాదించడం దుర్మార్గమన్నారు. ఏపీలో వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తరువాత కొన్ని సంస్కరణల్లో భాగంగా గ్రామ/వార్డు వాలంటీర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. వీరు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. గ్రామ వాలంటీర్లను ఎన్నికల విధులకు వినియోగించవద్దని విపక్షాలు ఆరోపిస్తూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసాయి. వాలంటీర్లును ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికలసంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం గ్రామ వాలంటీ ర్లను ఫించనుల పంపిణీకి వినియోగించవద్దని, వారితో నగదు సేవలు చేయించవద్దని ఆదేశం చింది. ఈ ఆదేశాలపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వాలంటీర్లు సాముహిక రాజీనామ చేస్తున్నారు.



సోమవారం జోధ్‌పూర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, రాజస్థాన్ సిఎం భజన్‌లాల్ శర్మ

# అమరావతే మన రాజధాని

>> వళ్లు కష్టపడదారని అన్నారు. పనులు వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన జగన్ 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును దెబ్బతీశారన్నారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం అని అన్నారు. ఎన్నికల తర్వాత అమరావతి రాజధానిని పూర్తిచేసితీరుతాం అని అన్నారు. చంద్రబాబు సైబర్ టవర్స్ కడితే కంప్యూటర్ అన్నం పెడుతుందా? అని ఎగతాళి చేశారని, నేడు హైదరాబాద్ ఐటి పరిశ్రమతో 10 లక్షల మంది యువత ఉపాధి పొందుతున్నారని తెలిపారు.. విజనరీ నాయకుడికి, విధ్వంస పాలకుడికి తేడాను యావత్ రాష్ట్ర ప్రజలు గమనించాల్సిఉందన్నారు. తొలి ఏడాదిలోనే కేజీ టు పీజీ సిలబస్‌ను ప్రక్షాళన చేస్తామన్నారు. నైపుణ్యంతో కూడిన విద్యను అందించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని తెలిపారు.. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పి నమ్మించినంతగా మేం వాస్తవాలను ప్రజలకు చెప్పలేకపోయామని, ఇది కచ్చితంగా మా బలహీనతేనని లోకేష్ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే మంగళగిరికి వచ్చానని, గత ఎన్నికల్లో ఓడిపోయినా 4.11 సంవత్సరాలుగా ప్రజల వెన్నంటే ఉండి సేవలందిస్తున్నానని లోకేష్ అన్నారు. నేను చేసిన మంచిపనులు చూసి నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఒక్క పనిచేయలేని అసమర్థుడు ఎమ్మెల్యే ఆర్కే అని అన్నారు. ఎన్నికలు రావటంతో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌కు వెళ్లి మంగళగిరికి పరిశ్రమలు,ఐటి సంస్థలు రావని చెబుతున్నారని, ఇంతకంటే సిగ్గుచేటైన విషయం మరేదైనా ఉందా? అని అన్నారు. కాంటినెంటల్ కాఫీ, కోకోకోలా యూనిట్లు ఎలా వచ్చాయి అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మేం ఐటి పరిశ్రమలు ఎలా తెచ్చాం? అని అన్నారు. ఎన్నికల తర్వాత ఈ ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ చెప్పారు. తాను ఐటి మంత్రిగా ఉన్నప్పుడు మంగళగిరి ఆటోనగర్‌కి పరిశ్రమలు, ఐటీసంస్థలను తీసుకొచ్చానని అన్నారు. ఆదివారం టీడీపీ ఐటి పరిశ్రమల సముదాయంతో సెల్ఫీ ఛాలెంజ్ కూడా చేశానని అన్నారు. ఆర్కే చేతగాని తనం వల్ల మంగళగిరి యువత ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని దక్షిణ భారత దేశంలోనే గోల్డ్ హబ్‌గా చేసి 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

**కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆర్కేలదే:**

మంగళగిరిలో లోకేష్ గెలిస్తే ఇళ్లు కూల్చేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారని, కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆళ్ల రామకృష్ణారెడ్డిలే అని అన్నారు. తాడేపల్లిలోని జగన్ ఇంటి వద్ద ఆక్రమణ, ఇప్పటంలో పేదల ఇళ్లనూ కూల్చారో చెప్పాలన్నారు. వైకాపా నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని లోకేష్ పిలుపునిచ్చారు.. గత 25ఏళ్లుగా రెండు కుటుంబాలకు అధికారం ఇచ్చారని,నేను చేసిన సేవా కార్యక్రమాల్లో 10శాతంకూడా గెలిచినవారు చేయలేదన్నారు. మంగళగిరిలో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. టాటాతో ఒప్పందం చేసుకుని 25 మగ్గాలతో వీవర్స్ శాల ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

# గెలుపు సూచకం

>> ఎవరెవరికి, ఎంతెంత బిల్లులు ఇచ్చిందో ప్రకటన చేయాలన్నారు.. మే 13 తర్వాత ఇంటికి పోయే ప్రభుత్వం ఖజానాలో ఉన్న డబ్బునంతా సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి పేదలకు ఇచ్చే డబ్బుల విషయంలో మాత్రం నాటకాలు ఆడుతోందన్నారు.. ఇంటింటికీ పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం వెంటనే తగు చర్యలుతీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం కూడా ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. జిల్లా నేతలు, కలెక్టర్లు, మండల నేతలు, తహశీల్దార్లు కలిసి పెన్షన్ల పంపిణీ చేయాలని చెప్పాలన్నారు.. వలంటీర్ల విషయంలో మనం స్పష్టంగా ఉన్నామని, వైఎస్సార్సీపీ కోసం పనిచేయకండి.. మీ భవిష్యత్‌ను చూసుకునే బాధ్యత మాది అని అన్నారు. వలంటీర్ల ఎన్నికల వేళ తప్పులుచేస్తే వారిపైనా కేసులు పడే అవకాశం ఉందన్నారు.. వాళ్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జగన్ రాజకీయ క్రీడలో వలంటీర్ల జీవితాలను నాశం చేయాలని చూస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజాగళం సభలకు వచ్చిన స్పందనతో గెలుపు సూచకంగా కన్పిస్తోంది:**

ప్రజాగళం సభలకు వచ్చే స్పందనతో మిత్రపక్షాల గెలుపు సూచకంగా కన్పిస్తోందని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి అనే బలమైన భావన, కసి ప్రజల్లో స్పష్టంగా కన్పిస్తోందని చంద్రబాబు అన్నారు.. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచేస్తున్న అంశాన్ని ప్రతిఒక్కరికీ వివరించాలని విజ్ఞప్తి చేశారు.. నా పేరుతోనూ పొత్తులపై తప్పుడుపోస్టులు సృష్టిస్తున్నారని, శింగనమలలో టిప్పర్ డ్రైవర్‌కు సీటు ఇచ్చారంటే.. దాన్నీ డ్రైవర్‌ను అవమానపరిచినట్లు ప్రచారం చేశారన్నారు. యువత, ప్రజలు, రాష్ట్రానికి నేనే డ్రైవర్‌గా ఉండి గమ్యాన్ని చేరుస్తా అని అన్నారు. 3 రాజధానులు కట్టలేని జగన్ సిగ్గూఎగ్గూ లేకుండా చెప్పుకుంటున్నారని, ప్రజాగళం ప్రచార సభలు మళ్లీ 3వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు. రాష్ట్రప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నామని, ముస్లింలలో అభద్రతాభావం కల్పించేందుకు వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. ఎన్డీఏ పార్లమెంట్‌లో పెట్టిన ప్రతి బిల్లుకు, వైఎస్సార్సీపీ బేషరతుగా మద్దతు తెలిపిందని, గతంలోనూ మనం ఐతే ఎన్డీఏలో ఉన్నామని అన్నారు. ఏనాడూ, ముస్లింలకు ఇబ్బంది కలగనీయలేదన్నారు. పాకీజాలు, హజ్‌హౌస్‌లు, ఉర్దూ రెండో భాష, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, దుల్హన్ ఇచ్చింది మనమే అనిఅన్నారు.. కానీ అధికారంలోకి వచ్చాక వాటిని జగన్ రద్దుచేశారని గుర్తుచేశారు.. జగన్ రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశారని, వాటన్నింటినీ తీర్చి, రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కేంద్ర సహకారం అవసరం అని చంద్రబాబు అన్నారు.

# భారీగా పెరిగిన టోల్ ట్యాక్స్

**విజయవాడ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల అథీకృతసంస్థ(ఎన్‌హెచ్ఎ) ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్‌లో టోల్ ట్యాక్స్ గణనీయంగా పెరిగాయి.సోమవారం తొలిగంటల నుంచి ఈ పెంచిన టోల్ ధరలు అమలులోకి వచ్చాయి. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుం పెరుగుతుంది. 2025 మార్చి 31వరకు అమలులో ఉంటాయి. పెరిగిన ధార్ల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో కార్లు,, జీపులు,వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.5,రానుపోనుకలిపి రూ.10 అదనంగా చెల్లించాలి. తేలికపాటి వాణిజ్య వాహనాలు ఒక వైపు రూ.10, ఇరువైపులా అయితే రూ.20, బస్సు ,ట్రక్కులకు వరుసగా రూ.25, రూ.35 నుంచి రూ50 చొప్పున పెంచారు.24గంటల లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు రుసుంలో 25శాతం మినహాయింపు అభిస్తుంది.ఫాస్టాగ్ అమల్లోకి వచ్చాక టోల్ ప్లాజాల వద్ద వాహనాల్ని కూడా భారీగా పెరిగాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టారు. నగదు రహిత లావాదేవీలు చేసేందుకు ఫాస్టాగ్ ఉపయోగపడుతుంది. ఒక స్టిక్కర్‌లా కనిపించే ఫాస్టాగ్‌ను మొబైల్ నంబర్‌లా రీఛార్జ్ చేసుకోవచ్చు.ఈ ఫాస్టాగ్‌ను కొన్ని మొబైల్ యాప్‌లు, టోల్‌ప్లాజా కేంద్రాల వద్ద విక్రయిస్తారు.ఏదైనా కారణాల వల్ల టోల్ ప్లాజాల దగ్గర 100 మీటర్లు కన్నా ఎక్కువ క్యూ ఉన్నట్లయితే వాహనదారులు టోల్ ఫీజు చెల్లించకుండా ముందుకు వెళ్ళిపోవచ్చు.టోల్ ప్లాజాల వద్ద రాష్ట్రపతి,ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, రాష్ట్రాల గవర్నరర్లు, ముఖ్యమంత్రులు,స్పీకర్లు.మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు,ఆర్మీ, పోలీసు ఉన్నతాధికారులు ప్రయాణించే అధికారిక వాహనాలకు మినహాయింపు ఉంటుంది. అంబులెన్సులు,అగ్నిమాపక వాహనాలు, అంతిమ యాత్ర వాహనాల నుంచి టోల్ తీసుకోరు. టోల్ ఫ్లాజాకు 20కిలో మీటర్లు పరిధిలో ఆర్టీవో ఆఫీసులో రిజిస్టర్ అయిన వాహనాలకు స్ధానికులు ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చు.



ముంబయిలో సోమవారం రిజర్వ్‌బ్యాంక్ 90వ వార్షికోత్సవానికి హాజరైన ప్రధాని మోదీ, తదితరులు

# సరిహద్దుల్లో మరింత నిఘా

>> దుర్ఘటనలు జరిగినా తక్షణమే తగు చర్య తీసుకోవడంతో పాటు ఆ సంఘటనకు సంబంధించి వాస్తవ నివేదికను వెంటనే పంపాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలిగింపునకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-7లను,వివరాలను సరిదిద్దేందు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-8లను ఏప్రిల్ 25లోపు విచారించి ఈ నెల 26లోగా పరిష్కరించాలని ఆదేశించారు.నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చివరి నిమిషంలో పెద్దఎత్తున వచ్చిన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టి వద్దని క్రమ పద్ధతిలో వ్యక్తిగతంగా దాఖలు చేసిన ఫార్మ్-7లను క్షణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజు తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని ఈ నివేదికలు పంపే విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని అధికారలను ఆదేశించారు. ఎన్నికల నిర్వాహణకు ఎవ్వరు ఆటంకం కలిగించినా సహించవద్దన్నారు. ఆయా రాజకీయ పార్టీలు ఇచ్చే ప్రతి ఫిర్యాదు విచారిస్తామన్నారు.వాటిలో నిజానిజాలను విచారించిన తరువాత చర్యలుంటాయన్నారు.వాటిలో ఫిర్యాదు లోని అంశంలో ఉన్న ఆరోపణల తీవ్రతను బట్టి కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం పంపిస్తామన్నారు. అదనపు సిఇఒ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లు 1.78 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** జీఎస్టీ అమలుకు వచ్చిన తర్వాత రెండోసారి భారీ ఎత్తున పరోక్షపన్ను వసూళ్లు నమోదయ్యాయి. వార్షిక పద్ధతిలో చూస్తే జీఎస్టీ మార్చినెల వసూళ్లు 1.78 లక్షలకోట్లుగా ఉన్నాయి. 11.5శాతం గత ఏడాది ఇదేనెలకంటే వృద్ధిని సాధించినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. దేశీయ లావాదేవీల నుంచే ఎక్కువ పన్ను వసూలయిందని గత ఏడాది ఏప్రిల్ నెలలోకూడా 1.87 లక్షల కోట్లువసూలయిందని, తిరిగి రెండోసారి తాజాగా మార్చినెలలో నమోదుచేసినట్లు ఆర్థికశాఖ విశ్లేషించింది. స్థూల జీఎస్టీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరానికిగాను 2014 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2023 ఆర్థిక సంవత్సరం కంటే 11.7శాతం పెరిగాయి. ఆర్థిక శాఖ వివరాల ప్రకారం సగటు నెలవారీ వసూళ్లు 2024 ఆర్థిక సంవత్సరంలో 1.68 లక్షలకోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది సగటు వసూళ్లు 1.5 లక్షలకోట్లకంటే అధికంగా వచ్చాయి. జీఎస్టీ రెవెన్యూ రీఫండ్‌లు మార్చి నాటికి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 18.01 లక్షలకోట్లుగా ఉన్నాయని, గత ఆర్థిక సంవత్సరంకంటే 13.4 శాతం ఎక్కువ ఉన్నట్లు ఆర్థికశాఖప్రకటించింది. ఇక మార్చినెలవరకూ పరిశీలిస్తే సిజీఎస్టీ 34,532 కోట్లుగా ఉంది. రాష్ట్ర జీఎస్టీ ఎస్టీఎస్టీ వరకూ చూస్తే 43,746 కోట్లు వసూలయిందని తేలింది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ పరంగాచూస్తే 87,947 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో 40, 322 కోట్లు దిగుమతిచేసుకున్న వస్తువులపైనే వసూలుచేసినట్లు తేలింది. ఇక ఫిబ్రవరిలో జీఎస్టీ వసూళ్లు 12.5శాతం పెరిగాయి. జనవరి నెలకంటే ఎక్కువగా అంటే మొత్తం 1.68 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతకుముందు జనవరి నెలలో 1.72 లక్షలకోట్లుగాఉన్నాయి. గత ఏడాది జనవరినెల వసూళ్లు 1.56 లక్షలకోట్లతో పోలిస్తే 10.4శాతంపెరిగి 1.72 లక్షలకోట్లుగా ఉన్నట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/04/24

DAY - SINGAM SERIES Dr No:233
1st Prize Rs.100000/- 562886
2nd Prize Rs.7000/- 00755
3rd Prize Rs.3500/-
07831 18557 18943 34526 47854
49886 62370 68096 73189 76288
4th Prize Rs.200/-
1665 1753 2555 2569 4820 5410 5670
6573 9416 9672
5th Prize Rs.100/-
0365 1012 2496 4160 5194 5314 6300
7108 9380 9627
6th Prize Rs.50/-
0021 1698 3058 4842 6599 8199 9391
0066 1774 3123 4923 6619 8305 9550
0130 1820 3226 4957 6726 8356 9648
0203 1938 3604 5032 6787 8391 9665
0468 2006 3833 5325 6994 8404 9758
0515 2113 3906 5362 7070 8498 9766
0667 2142 3913 5472 7144 8538 9783
0959 2250 3958 5597 7613 8608 9802
0994 2405 3968 5751 7889 8627 9828
1015 2581 4156 5786 7935 8719 9894
1023 2615 4191 5952 7940 8720
1084 2641 4229 6208 7957 8792
1149 2713 4314 6221 7963 8930
1327 2809 4341 6366 8018 9145
1611 2960 4737 6534 8132 9365

DAY - KUIL SERIES Dr No:233
1st Prize Rs.100000/- 425585
2nd Prize Rs.7000/- 43025
3rd Prize Rs.3500/-
08090 08311 08802 26471 30606
36969 38107 74380 75923 99020
4th Prize Rs.200/-
0226 0343 3187 3240 4118 5416 6871
7440 7924 8082
5th Prize Rs.100/-
1374 1435 1669 2202 3424 3649 6137
6378 7087 7433
6th Prize Rs.50/-
0038 1061 1978 3744 5261 6464 8706
0093 1137 1989 3831 5376 6480 8908
0163 1214 2126 3973 5396 6494 8922
0174 1238 2196 4011 5430 6525 9105
0371 1252 2733 4026 5455 6586 9136
0591 1332 2740 4122 5606 6734 9329
0681 1436 2769 4166 5619 6761 9373
0688 1702 2813 4430 5787 6771 9778
0694 1754 3011 4481 6034 6792 9935
0786 1756 3065 4674 6189 6819 9978
0966 1860 3098 4701 6197 6822
0978 1864 3296 4899 6346 7229
0989 1866 3304 4945 6351 7260
1018 1942 3633 4958 6420 7556
1038 1949 3712 5232 6445 7745

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/04/24

DAY - ROSA SERIES Dr No:233
1st Prize Rs.100000/- 192372
2nd Prize Rs.7000/- 92805
3rd Prize Rs.3500/-
03953 09647 22130 30833 39591
64361 72184 73073 86463 92109
4th Prize Rs.200/-
1416 3152 3561 4274 4852 4996 5338
7772 7890 8383
5th Prize Rs.100/-
0493 1348 4127 4466 5064 5176 6251
7165 8505 9327
6th Prize Rs.50/-
0081 1892 3547 4888 7147 8255 9624
0152 2042 3821 5027 7216 8470 9652
0220 2298 3943 5477 7219 8700 9674
0363 2319 3948 5811 7242 8704 9680
0514 2347 3957 5862 7245 8839 9717
0763 2417 4085 5884 7323 8939 9732
0774 2584 4105 5939 7615 9014 9736
0824 2754 4455 5964 7642 9190 9754
1139 2970 4469 6041 7704 9193 9858
1235 3064 4510 6360 7791 9311 9884
1242 3066 4519 6405 7795 9332
1383 3098 4616 6671 7832 9402
1453 3329 4666 7000 7836 9428
1464 3361 4700 7002 7987 9431
1467 3458 4781 7083 8140 9498

DAY - DEAR SERIES Dr No:233
1st Prize Rs.100000/- 387384
2nd Prize Rs.7000/- 57638
3rd Prize Rs.3500/-
09544 19345 21129 32316 33685
36657 52296 85879 89744 90770
4th Prize Rs.200/-
1251 1779 2052 2827 3556 3878 5457
7564 9596 9986
5th Prize Rs.100/-
0286 0435 1583 1842 2278 2368 2533
3921 4337 6434
6th Prize Rs.50/-
0052 2156 3681 4898 6187 7540 9342
0547 2182 3844 4910 6198 7739 9448
0741 2196 4321 5031 6319 7751 9482
0750 2480 4368 5060 6368 8057 9511
0881 2549 4403 5208 6433 8487 9571
0903 2631 4434 5246 6497 8548 9731
0935 2810 4484 5402 6645 8561 9746
1074 2962 4502 5403 6664 8565 9776
1211 3001 4515 5466 6832 8632 9972
1305 3043 4552 5512 6881 8642 9988
1606 3083 4652 5519 6926 8904
1662 3144 4685 5541 6989 8967
1705 3293 4729 5553 7260 9026
1839 3301 4745 5922 7315 9251
2141 3543 4769 6183 7529 9319

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/04/24

DAY - THANGAM SERIES Dr No:233
1st Prize Rs.100000/- 848637
2nd Prize Rs.7000/- 84798
3rd Prize Rs.3500/-
10349 48440 54505 75474 77031
80529 81944 82037 93499 99175
4th Prize Rs.200/-
2395 2830 5142 5351 5465 6162 6499
8053 8553 8952
5th Prize Rs.100/-
0113 0357 0605 1687 1857 6890 7488
7767 8814 9298
6th Prize Rs.50/-
0048 1220 3977 5279 6908 8021 9327
0073 1495 4200 5367 7171 8138 9376
0191 1555 4306 5460 7186 8164 9635
0247 1841 4393 5488 7291 8239 9649
0283 2072 4405 5517 7295 8343 9652
0334 2110 4571 6009 7430 8482 9653
0401 2233 4703 6282 7637 8488 9668
0543 2302 4711 6288 7638 8494 9692
0664 2584 4779 6366 7702 8684 9707
0769 3205 4871 6388 7710 8743 9787
0790 3318 4888 6490 7823 8836
0816 3373 4942 6601 7869 8840
0904 3552 5153 6637 7890 8920
1153 3836 5166 6690 7897 9031
1177 3896 5264 6896 7938 9268

DAY - VAIRAM SERIES Dr No:92
1st Prize Rs.50000/- 321838
2nd Prize Rs.7000/- 58863
3rd Prize Rs.3500/-
02259 02592 05429 08870 28513
37855 38588 60795 70901 77311
4th Prize Rs.200/-
0156 0330 1826 2817 6552 6581 6802
7331 7869 9906
5th Prize Rs.100/-
0043 0077 1138 3191 3364 3741 4246
4772 5218 7298
6th Prize Rs.50/-
0115 1997 3657 5022 6265 7859 9228
0196 2004 3716 5119 6643 7980 9318
0212 2014 3827 5227 6654 8006 9325
0419 2026 3844 5304 6690 8013 9402
0621 2063 3904 5306 6838 8077 9464
0721 2241 4166 5454 7007 8080 9484
0903 2270 4225 5584 7052 8269 9574
1009 2282 4252 5598 7132 8272 9746
1028 2388 4265 5613 7371 8330 9815
1458 2637 4521 5680 7492 8450 9946
1464 2672 4562 5829 7522 8523
1663 2685 4728 5857 7615 8570
1734 3354 4964 6105 7625 8717
1785 3557 4997 6170 7634 8848
1800 3588 5008 6241 7729 9081

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/04/24

DAY - NALLANERAM SERIES Dr No:233
1st Prize Rs.50000/- 541727
2nd Prize Rs.7000/- 16890
3rd Prize Rs.3500/-
00886 06148 06242 23201 31923
34021 61040 84859 89380 97330
4th Prize Rs.200/-
0622 0930 1740 1797 3007 6323 6359
6846 8697 8715
5th Prize Rs.100/-
0876 1224 2020 2418 3207 4403 4850
6457 9206 9493
6th Prize Rs.50/-
0138 1758 2995 4210 5635 6953 8874
0246 1908 3002 4262 5676 6983 9091
0267 1959 3129 4885 5851 7024 9249
0459 1961 3281 5145 5971 7277 9284
0477 1963 3324 5183 5998 7303 9307
0554 1984 3348 5211 6027 7317 9354
0804 1993 3533 5232 6168 7368 9562
0855 2471 3704 5340 6246 7460 9573
1082 2512 3713 5382 6342 7572 9627
1159 2523 3752 5390 6648 7812 9977
1396 2688 3843 5457 6687 7946
1397 2692 3905 5524 6715 8006
1679 2753 4002 5542 6797 8102
1684 2877 4061 5604 6841 8466
1723 2895 4187 5610 6899 8748

DAY - MANI SERIES Dr No:92
1st Prize Rs.50000/- 913688
2nd Prize Rs.7000/- 46533
3rd Prize Rs.3500/-
09437 09958 17380 30457 33674
34291 45833 66887 76105 99002
4th Prize Rs.200/-
1978 4342 4554 5558 6144 6314 6698
6756 6816 6869
5th Prize Rs.100/-
1614 2239 2504 4294 5789 6308 7768
8769 9127 9491
6th Prize Rs.50/-
0148 1005 2894 4933 6497 7775 9229
0176 1035 3191 5039 6606 8006 9274
0203 1233 3290 5098 6713 8312 9301
0395 1290 3488 5103 6724 8447 9370
0419 1345 3508 5287 6782 8510 9505
0458 1506 3654 5328 6823 8536 9519
0493 1703 3807 5454 6838 8649 9600
0495 1706 3863 5484 6867 8661 9757
0546 1768 4022 5553 6949 8746 9810
0573 2227 4126 5721 7066 8767 9811
0615 2459 4352 5795 7268 8782
0662 2467 4408 5931 7305 8832
0770 2497 4581 6142 7314 8902
0876 2660 4596 6229 7425 8954
0970 2736 4876 6484 7766 9124

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/04/24

DAY - KUMARAN SERIES Dr No:233
1st Prize Rs.50000/- 522659
2nd Prize Rs.7000/- 36933
3rd Prize Rs.3500/-
03491 10666 21829 31268 45297
68224 71077 82183 83445 92628
4th Prize Rs.200/-
1397 2498 3240 3405 3857 5271 6400
8203 8723 9196
5th Prize Rs.100/-
3108 3570 4826 5115 6576 6949 8117
8694 9365 9525
6th Prize Rs.50/-
0148 1778 3249 5047 5945 7306 8794
0150 1819 3727 5077 5964 7396 8823
0499 1869 3945 5114 5972 7413 8980
0550 1894 3957 5185 6189 7441 9084
0833 2077 4136 5187 6264 7665 9618
0945 2086 4138 5283 6322 7766 9642
1103 2196 4395 5462 6341 7814 9692
1248 2209 4441 5541 6351 8110 9725
1465 2378 4509 5655 6433 8171 9749
1692 2550 4599 5662 6616 8312 9787
1709 2621 4769 5724 6876 8330
1711 2646 4778 5738 6947 8336
1736 2768 4819 5867 7159 8497
1737 2838 4827 5877 7172 8560
1754 3170 4968 5926 7190 8635

DAY - VISHNU SERIES Dr No:233
1st Prize Rs.50000/- 532912
2nd Prize Rs.7000/- 58489
3rd Prize Rs.3500/-
00169 42503 46450 67461 74082
77472 79885 86248 88346 97474
4th Prize Rs.200/-
0827 2121 3510 4927 5047 6191 6952
7808 7852 9133
5th Prize Rs.100/-
1015 1390 1486 1705 3876 5622 5859
7113 8295 8303
6th Prize Rs.50/-
0119 1192 3222 5573 6369 7440 9209
0227 1245 3392 5650 6547 7544 9263
0259 1555 3450 5743 6608 7692 9277
0292 1929 3701 5757 6609 7779 9552
0387 1957 4267 5779 6651 7997 9660
0475 1999 4285 5837 6654 8009 9688
0531 2012 4365 5865 6665 8033 9691
0540 2014 4708 5921 6675 8128 9704
0619 2030 4719 5935 6729 8302 9928
0848 2035 4937 5937 6782 8416 9946
0856 2248 4971 5967 6814 8510
0864 2501 5137 6096 7086 8588
0987 2511 5200 6099 7107 8627
0998 2659 5204 6108 7378 8706
1130 3057 5424 6119 7427 8854

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/04/24

DAY - SWARNALAXMI SERIES Dr No:233
1st Prize Rs.50000/- 735437
2nd Prize Rs.7000/- 68663
3rd Prize Rs.3500/-
13574 24896 35831 46846 57218
68111 79117 79816 81509 92427
4th Prize Rs.200/-
0466 0569 1109 1212 1507 1769 2061
5159 5917 7947
5th Prize Rs.100/-
1350 1655 2372 2775 3239 3244 4658
6898 8095 8602
6th Prize Rs.50/-
0158 1839 3026 4499 5539 7512 8820
0279 1870 3030 4597 5779 7532 8827
0289 2153 3216 4608 5955 7772 8914
0331 2171 3358 4654 6250 7790 8933
0416 2219 3408 4917 6413 7797 9190
0463 2242 3620 4924 6421 7842 9392
0758 2279 3710 4942 6442 7914 9545
0814 2281 3788 4971 6486 7919 9724
0939 2305 3894 5008 6618 8315 9767
1394 2480 3937 5040 6726 8389 9793
1398 2707 3977 5175 6851 8503
1583 2742 4285 5262 7087 8509
1639 2804 4367 5331 7191 8707
1680 2946 4429 5390 7345 8728
1733 2963 4487 5460 7487 8771

DAY - LION SERIES Dr No:92
1st Prize Rs.50000/- 178970
2nd Prize Rs.7000/- 45992
3rd Prize Rs.3500/-
12473 23124 34192 45495 56397
67401 67816 78468 89932 91372
4th Prize Rs.200/-
1160 1435 3090 4043 4127 4334 6529
7408 8694 9168
5th Prize Rs.100/-
1150 2170 2905 2963 3328 4001 5628
6636 8505 9463
6th Prize Rs.50/-
0127 1109 2369 4059 5949 7453 8770
0137 1191 2443 4296 5952 7499 8880
0143 1427 2619 4327 6206 7586 8904
0232 1456 2681 4363 6284 7643 9060
0252 1460 2700 4433 6302 7823 9147
0256 1497 3040 4589 6596 7850 9165
0311 1714 3206 5187 6612 7903 9393
0494 1840 3236 5251 6785 8013 9553
0630 1991 3332 5332 6859 8105 9730
0638 1996 3377 5390 6905 8109 9916
0689 2055 3621 5440 6923 8535
0696 2216 3788 5467 6970 8559
0745 2218 3801 5487 7034 8632
0888 2317 3886 5863 7085 8710
0943 2340 3905 5906 7283 8711

# ఆగస్టుకు వాయిదా

>> సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఆలస్యం కావడానికి గల కారణాలను వివరిస్తూ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. డిశ్చార్ పిటిషన్ల కారణంగా విచారణ ఆలస్యం అవుతొందని సిబిఐ తరపున సోలిసిటర్ జనరల్ ఏస్వీరాజు కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతో విచారణలో జాప్యం జరగకూడదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు.జగన్ బెయిల్ రద్దు,కేసుల విచారణ తెలంగాణఫా నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనే పిటిషన్లను కలిపే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది.

# అవ్వా! బాగున్నావా!

>> హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మలు ఉన్నారు. దారి పొడవునా అక్కడక్కడ బస్సును నిలుపుదల చేసి వివిధ వర్గాల ప్రజలతో సిఎం మాట్లాడడం కనిపించింది. బత్తలపల్లి, ముదిగుబ్బ, మండల కేంద్రాల్లో భారీ ఎత్తున జన హాజరు కావడంతో బస్సు యాత్రలో జన సమూహం ఎ క్కడ చూసినా కనిపించింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో భాగంగా బత్తలపల్లి, రామాపురం, కట్ట కిందపల్లి, రాళ్ల అనంతపురం, ముదిగుబ్బ, ఎస్ఎస్‌పి కొట్టాల, మలకవేముల మీదుగా పట్నం చేరుకున్నారు. అక్కడి నుంచి నడింపల్లి, కాలసముద్రం, ఎర్రదొడ్డి మీదుగా కుట్రగుల్ల చేరుకుని మధ్యాహ్న భోజన విరామం తీసుకున్నారు. భోజన విరామం అనంతరం బయల్దేరి కదిరి పట్టణం చేరుకుని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

**వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు, నేతలతో భేటీ :**

బత్తలపల్లి మండలం సంజీవపురం వద్ద సిఎం బస చేసిన చోట సోమవారం ఉదయం పలువురు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర నేతలు సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర్‌నారాయణ, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ చాకలి రంగన్న, తాడిపత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పేరం నాగిరెడ్డి తదితర నేతలు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. శింగనమల, అనంతపురం అర్బన్, పుట్టపర్తి, పెనుకొండ, తదితర నియోజకవర్గంలో పార్టీలో అసంతృప్తిలో ఉన్న నేతలతో, టికెట్లు ఆశించి దక ఒకని వారితో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలియవచ్చింది. పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా అందరూ పని చేయాలని, ఏదైనా సమస్య ఉంటే నన్ను కలవచ్చని సిఎం వారికి భరోసా కల్పించినట్లు సమాచారం.

# అందించండి..

>> పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎస్‌కు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయానికి చంద్రబాబుకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. లబ్దిదారులందరికీ పింఛన్ అందేటట్టు చూడాల్సింది ప్రభుత్వమే అనిచెకప్పారు. నాడు రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలకు చేసింది చంద్రబాబే అని అన్నారు. మరలా అధికారంలోకి రాగానే రూ.4వేల పింఛన్ నేరుగా అవ్వా, తాతల ఇంటికి వచ్చి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు.పెన్షన్ దారులెవ్వరూ భయపడాల్సిన పనిలేదన్నారు. కచ్చితంగా మీఇంటికే వచ్చి పింఛన్ ఇస్తారన్నారు.

**అవ్వా,తాతలను అడ్డంపెట్టుకుని జగన్‌రెడ్డి రాజకీయ కుట్ర: నక్కా ఆనంద్‌బాబు**

పార్టీ సీనియర్ నేత టిడిపి అభ్యర్థి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, బాబాయిని చంపి ఆ నేరాన్ని చంద్రబాబుపై మోపి గత ఎన్నికల్లో లబ్దిపొందిన జగన్‌రెడ్డి నేడు అవ్వా,తాతలను అడ్డంపెట్టుకుని రాజకీయ కుట్రలకు తెరలేపారని అన్నారు. అవ్వా తాతలకు పింఛన్ పంపిణీ చేయకుండా చేసి ఆ నిందను చంద్రబాబుపై మోపి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు.

**రాజకీయ లబ్దికోసం జగన్‌రెడ్డి డ్రామాలు: మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజం**

మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ, రాజకీయ లబ్దికోసం జగన్‌రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని, అందుకోసం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను జగన్‌రెడ్డి వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. వలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయించవద్దని ఇసి చెప్పింది తప్ప, ఇంటికి వెళ్లి ఇవ్వొద్దని చెప్పలేదన్నారు. కానీ చంద్రబాబే పింఛన్లు పంపిణీ ఆపించారని తప్పుడు ప్రచారాలను వైఎస్సార్సీ నాయకులు చేస్తున్నారని ఆరోపించారు.

**పింఛన్లు మొదలుపెట్టింది టిడిపినే: తెనాలి శ్రావణ్‌కుమార్**

ఏ విషయాన్ని అయినా రాజకీయ లబ్దికోసం వాడుకోవటంలో వైఎస్సార్సీ పిహెచ్‌డి చేసిందని తాడికొండ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు..వలంటీర్లందరూ మనకార్యకర్తలే.. మనపార్టీ కోసమే పనిచేయాలని మొదటి నుంచి అధికార పార్టీ నాయకులు చెబుతూనేఉన్నారని, అలాగేకొంతమంది మినహా మిగిలిన వాలంటీర్లు వైఎస్సార్సీకి అనుకూలంగా పనిచేసి నేడు సస్పెండ్ అయి ఇంట్లో కూర్చురన్నారని అన్నారు.ఇవన్నీ ఎన్నికల కమిషన్ గమనించిందన్నారు.. అందుకే వాళ్లతోపెన్షన్ల పంపిణీ చేయించవద్దని ఈసీ ఆదేశాలిచ్చిందన్నారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పెన్షన్ల పంపిణీలోప్రత్యామ్నా విధానాలు చూడాల్సిన బాధ్యత సిఎస్‌పై ఉందన్నారు. సచివాలయ సిబ్బందతో పెన్షన్లు పంపిణీ చేయించవచ్చని అన్నారు.కార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా, కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎంపి కొనకళ్ల సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జిలు వర్ల కుమార్‌రాజా, జూలకంటి బ్రహ్మారెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, బోడెప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, గల్లా మాధవి, టీడీపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, బుచ్చిరాం ప్రసాద్, నాదెండ్ల బ్రహ్మం, చిట్టాబత్తిన చిట్టిబాబు, కోడూరు అఖిల్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 02-04-24 మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం**
**ఫాల్గుణమాసం, ఉత్తరాయనం,**
**శిశిరఋతువు, బహుళ పక్షం,**
అష్టమి రా. 08:10 పూర్వాషాఢ రా. 10:48
వ1. ఉ. 08:38 - 10:12
దు. రా. 11:25 – 12:14
రాహుకాలం. మ. 03:00 - 04:30
శుభసమయం - లేదు.

## వార్తాఫలం

**మేషం:**ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయం. శిరో వేదన కలుగుతుంది.

**వృషభ:** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఇల్లు మారతారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**కర్కాటకం :** ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

**సింహం:** ఇతరుల విషయాల్లో జోక్యం వద్దు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య:** శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**తుల :** ముఖ్య వ్యవహారాలలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. కార్య జయం.

**వృశ్చికం:** కుటుంభం క్షేమం కోసం ఆలోచిస్తారు. వాహన అమ్మకం, కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మకరం :** సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**కుంభం:**ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తొలగును. ఆర్థిక లావాదేవీలు అనుకూలం.

**మీనం :** ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. ముఖ్య విషయాలు గ్రహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# ప్రభుత్వ పనితీరు "మేమంతా సిద్ధం" ప్రజా స్పందనే నిదర్శనం

## - "ఎక్స్"వేదికగా సిఎం జగన్ ట్వీట్

**విజయవాడ,ఏప్రిల్1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పనితీరుకు "మేమంతా సిద్ధం" అని ఏపీ సీఎం జగన్ వేదికగా "ఎక్స్" వేదికగా ట్వీట్ చేసారు.సీఎం జగన్ "మేమంతా సిద్ధం"' పేరిట బస్సు యాత్రను నిర్వహిస్తున్నారు.ఈ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందనే లభిస్తోంది.ఎప్పటికప్పుడు తన బస్సు యాత్ర విశేషాలను సీఎం జగన్ తన "ఎక్స్'లో ట్వీట్ చేయడం ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నారు. విద్యా,వైద్యం,మహిళా,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదల సంక్షేమం కోసం మనం అమలు చేసిన పథకాలు ప్రయోజనాలు అందరికి అందుతున్నాయి,.వారు సంతోషంతో ఈ విషయం చెబుతుంటే మరింతగా వారికి సేవా కార్యక్రమాలందించలనే ఆకాంక్ష పెరుగుతుందన్నారు.సంతృప్త స్థాయిలో మనం పథకాలు అందరికి అందిస్తున్నామన్నారు.వారితో తాను మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగం ఇంటరాక్ట్ అవుతుంటే ఎంతో ఫీడ్ బ్యాక్ లభిస్తోందన్నారు.ప్రజలు తమ జరుగుతున్న మేలు చెబుతున్నారు.కావాల్సి నవి అడుగుతున్నారు.పేదరికాన్ని నిర్మూలించాలనే దిశలో మన పాలన సాగుతుంది.ప్రజలకు మెరుగైన రీతిలో ఈ ఎన్నికల సందర్భంలోను కొన్ని వాగ్దానాలను చేస్తామన్నారు.వాటన్నింటిని అమలు చేస్తామన్నారు.తాను పాదయాత్రలో ప్రజల కష్టాలను గమనించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసానన్నారు. ప్రజల ద్వారా నేరుగా తెలుసుకున్న సమస్యలు,అవసరాలను అనుసరించే నవరత్నాలు అమలు చేస్తామన్నారు.విద్యా,వైద్యం,వ్యవసాయం.మహిళా,.మైనార్టీ సంక్షేమం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేసామన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు ఉచిత వైద్యసేవల అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇంటి ముంగిటకే పరిపాలనా వ్యవస్థ,.విద్యా,వైద్యం వంటి సదుపాయాలు తెచ్చామన్నారు.ఫస్ట్ తారీఖు వస్తే తెల్లవారు జాముననే లేపి అవ్వతాతలకు పెన్షన్లు అందించే దిశలో గ్రామ వాలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. పెన్షదారులందరికి పెన్షన్ అందుతుందన్నారు. అవినీతి రహితంగా పారదర్శకంగా అయిదేళ్ళగా సాగుతున్న మన పరిపాలనకు మెచ్చి, మన వెంటనే జనం ఉంటున్నారన్నారు.

# దేశవ్యాప్తంగా 'పింఛన్ దొంగ జగన్' రెండోస్థానంలో ట్రెండ్

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా 'పెన్షన్ దొంగ జగన్' హాష్‌ట్యాగ్ 2వ స్థానంలో ట్రెండ్ అవుతోంది.. వేల కోట్ల బిల్లులు సొంతవారికి చెల్లించుకుని, ఇంటి ఇంటికీ పెన్షన్ వెళ్లకుండా రాష్ట్రవ్యాప్తగా అవ్వా,తాతలను ఇబ్బంది పెట్టిన జగన్ కుట్ర బయటపడింది.. అంటూ నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. ఇపుడీ హాష్‌ట్యాగ్ విపరీతంగా వైరల్ అవుతోంది.

# వైఎస్సార్సీకి అనుకూలంగా మారిన ఇంటర్ విద్యాశాఖాధికారులు

## - ప్రభుత్వ జూ.,కళాశాలలో అడ్మిషన్లు పెంచాలనే నెపంతో ప్రభుత్వ ప్రచారం - నేటి నుంచి జూనియర్ లెక్చరర్లు చేపట్టబోయే 'ఇంటింటి కార్యక్రమం'ను వెంటనే నిలుపుదల చేయాలి

## - కేంద్ర ఎన్నికల సంఘానికి మాజీ ఎంపి 'కనకమేడల' లేఖ

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు వైసిపికి అనుకూలంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నారంటూ పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి టిడిపి రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్ర సోమవారం లేఖరాశారు.టీచర్- పేరెంట్ సమావేశాలు, సర్టిఫికెట్ల పంపిణీ పేరుతో అధికార పార్టీకి అనుకూలంగా అధికారులు నిర్ణయాలు చేస్తునాన్నరని తెలిపారు.. మార్చిలో పరీక్షలు పూర్తిచేసుకున్న టెన్త్ విద్యార్థుల కుటుంబాలను కలవాలంటూ జూనియర్ లెక్చర్లకు ఇంటర్మీడియల్ ఎడ్యుకేషన్ శాఖ అదేశాలు జారీ చేసిందన్నారు. ప్రభుత్వ జూనియర్‌కళాశాల్లో అడ్మిషన్లు పెంచాలనే నెపంతో ప్రభుత్వ ప్రచారం మొదలెట్టారన్నారు.. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద లాంటి పథకల గురించి కుటుంబ సభ్యులకు చెప్పాలని ఆదేశించారన్నారు. ఇలాంటి రకమైన ప్రచారం గతంలోఎన్నడూ, ఎవరూ చేయలేదని పేర్కొన్నారు.. 6.3 లక్షల మంది విద్యార్థుల కుటుంబాలను ప్రభావితం చేయాలనేది అధికారపార్టీ లక్ష్యంగా కన్పిస్తోందని లేఖలో పేర్కొన్నారు. రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వం సేవలు వాడుకుంటున్నారని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులతో ఇలాంటి పనులు చేయించటం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. ఏప్రిల్2 నుంచి మే13 వరకు జూనియర్ లెక్చరర్లు చేపట్టబోయే ఇంటింటి



కార్యక్రమాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరారు.. రాజకీయ ప్రేరేపితమైన ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనకు కారకులైన విద్యాశాఖాధి కారులపై తగిన చర్యలు తీసుకోవాలని కనకమేడల విజ్ఞప్తి చేశారు.

# తెలుగురాష్ట్రాల నుంచి వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో తెలుగు రాష్ట్రాలతోపాటు దక్షిణాది నుంచి తూర్పు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పలు ప్రత్యేక రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-తిరుపతి-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 08583 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 01 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి మంగళవారం ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 02 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం రాత్రి 09:55 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-సికింద్రాబాద్-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి, గురువారం ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04 ను ంచి జూన్ 27 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్; కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-కర్నూలు-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వెళ్లే న ంబర్ 08585 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 02 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 5:35 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, బుధవారం మధ్యాహ్నం 1:25 గంటలకు కర్నూలు సిటీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08586 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 03 నుంచి జూన్ 26 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:30 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, గురవుఆరం ఉదయం 9:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి,మిర్యాలగూడ, నల్గొండ, మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల స్టేషన్లలో నిలుస్తాయి.

**విశాఖ-బెంగుళూరు-విశాఖ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి జూన్ 30 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08 నుంచి జులై 01 వరకు ప్రతి సోమవారం మ ధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖ పట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యంలో దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, కుప్పం, బంగారుపేట, కృష్ణరాజపురం, స్టేషన్లలో నిలుస్తాయి.

# సేవచేయాలంటే మంచి మనసు కూడా ఉండాలి: లోకేష్ 'సెల్ఫీ' స్పందన



**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసేవ చేయాలంటే అధికారం ఒక్కటే సరిపోదని, పదిమందికి సాయపడాలన్న మనసుకూడా ఉండాలని లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లికి చెందిన ఈ దివ్యాంగ సోదరుడి పేరు కోడె కోటేశ్వరరావు, సొంతకాళ్లపై నిలబడి కుటుంబాన్ని పోషించుకుంటాననంటే,, కొద్ది నెలల క్రితం తోపుడుబడి ఇచ్చాను.. ఇలాంటి వేలాది మందికి గత అయిదేళ్లగా నేను చేయూతనిచ్చానని లోకేష్‌తెలిపారు.. మహిళల స్వయం ఉపాధి శిక్షణతోపాటు కుట్టుమిషన్లు ఇచ్చా.. తాగునీటికి ఇబ్బంది పడుతున్నామంటే ట్యాంకర్లు ఏర్పాటుచేశా... 29 సంక్షేమ కార్యక్రమాలను అయిదేళ్లగా సొంత నిదులతో అమలు చేస్తున్నానంటూ ఆయన పేర్కొన్నారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే, నేనుచేసిన పనుల్లో పదోవంతైనా సాయం చేశారా? అని ప్రశ్నించారు. మీరుచేసింది ఏంటంటే. సిఎం ఇంటివద్ద ఇరుకుగా ఉందని పేదల ఇళ్లు కూల్చేశారు.. ఇప్పటం, ఆత్మకూరులో రోడ్డు విస్తరణ పేరతో బుల్డోజర్లను పంపి పేదల బతులకులను రోడ్డు పాల్జేశారన్నారు. సేవచేయడమంటే కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకోవటం , పైసాపైసా కూడబెడిట్ట కట్టుకున్న పేదల గూళ్లు కూల్చివేయటం కాదు కరకట్ట కమల్‌హాసన్.. అంటూ నారా లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.



# రెండో ఘాట్‌లో పిట్టగోడనెక్కిన ఆర్టీసి బస్సు

## - తప్పిన ప్రమాదం

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు ప్రయాణీకులతో వస్తున్న అలిపిరి డిపో ఆర్టీసి బస్సు ఘాట్‌లో అదుపుతప్పి పక్కనే ఉన్న రైలింగ్ పిట్టగోడపైకెక్కింది. ఆర్టీసి బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సు బ్రేకులు వేసి నియంత్రించడంతో పెను ప్రమాదం తప్పింది. కొంచెం ముందుకు వెళ్ళివున్నా 40అడుగుల లోయలోకి దూసుకెళ్ళేది. అలిపిరి డిపో ఆర్టీసి బస్సు సోమవారం మధ్యాహ్నం తిరుమలకు వస్తుండగా వినాయకుని గుడి దాటిన తరువాత ఘాట్‌రోడ్డుపై ఏదో వాహనం ఇంజిన్ ఆయిల్ లీకైంది. బస్సు కొంత వేగంతో వస్తుండటంతో ఆయిల్‌పై చక్రాలు అదుపుతప్పింది. వెంటనే పరిస్థితిని గమనించిన బస్సు డ్రైవర్ బస్సును పక్కకు మళ్ళించి పిట్టగోడ రైలింగ్ ను ,చెట్టును ఢీ కొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి చిన్నపాటి గాయాలు కూడా కాలేదు. ఇటీవల టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఘాట్‌రోడ్లపై రక్షణగోడలను ఎత్తు పెంచడం, మరింత పటిష్టంగా నిర్మించడంతో ఆర్టీసి బస్సు ప్రమాదంనుండి బయటపడేందుకు దోహద పడింది. ఈ విషయంపై అలిపిరి డిపో మేనేజర్ హరిబాబు కూడా సమాచారం తెలుసుకుని డ్రైవర్ సమయస్ఫూర్తిని అభినం దించారు. అంతగేగాక దేవదేవుడు శ్రీవారే తమను కాపాడాడంటూ భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# విభూదీశుని అలంకరణలో మృత్యుంజయస్వామి

## - పరవశించిన భక్తజనం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయుంస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణమో స్వామి అమ్మవార్ల మహత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపున ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడశాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లను ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు,డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఓలు ధనపాల్ తదితరులు పర్యవేక్షించారు.



విభూదీశుని అలంకరణలో మృత్యుంజయస్వామివారు దర్శనం

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్ల రద్దు

## - మరికొన్ని పాక్షికరద్దు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 01 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ ఉందా నగర్- ద్రోణాచలం సెక్షన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా సికింద్రాబాద్-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో తిరిగే పలు రైళ్లను ఏప్రిల్ మాసంలో నెల రో జులపాటు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్-మాన్యంకొండ-దేవరకద్ర స్టేషన్ల మధ్య రైలు మార్గం పునర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున గుంతకల్లు నుంచి భోధన్ వె ళ్లే నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సోమవారం నుంచి ఈనెల 30 వరకు రద్దు చేయడం తోపాటు, బోధన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275, కాచిగూడ ను ంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07670 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి ( ఈ నెల 02) నుంచి మే 01 వరకు రద్దు చేశారు. అలాగే క ఆచిగూడ-రాయచూరు-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07477/78 ప్రత్యేకరైలు సర్వీసులను ఈ నెల 02, 04, 06, 07, 09, 11, 13, 14, 16, 18, 20, 21, 23, 25, 27, 28, 30 తేదీల్లో జడ్చర్ల-రాయచూరు-జడ్చర్లల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# తిరుమల సమాచారం

## 17న శ్రీరామనవమి ఆస్థానం -18న పట్టాభిషేకం



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 17వతేదీ బుధవారం శ్రీవారిఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 18న శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 17వతేదీ బుధవారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 7గంటల నుంచి 9వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత అదేరోజు రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారు వాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా సాయంత్రం ఆలయంలో జరిగే సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.18వతేదీ గురువారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారు వాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# గోవిందుని సన్నిధిలో రుగ్వేద పారాయణం ప్రారంభం

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో సోమవారం రుగ్వేద పారాయణం ప్రారంభమైంది. ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ఆధ్వర్యంలో 12మంది నిష్ణాతులైన వేదపండితులు ఈ పారాయణం చేశారు. లోకకళ్యాణార్థం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ 2020 ఏప్రిల్ 11వతేదీ నుండి టిటిడి చతుర్వేద పారాయణం ప్రారంభించింది. మొత్తం నాలుగువేదాల్లోని ఐదుశాఖలు మూలం పారాయణం చేశారు. ఇప్పటివరకు మూడుదఫాలు చతుర్వేద పారాయణం పూర్తిచేసి, మళ్ళీ 4వ దఫా నేటినుండి రుగ్వేద పారాయణం ప్రారంభించారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తారు. డాక్టర్ ఆకెళ్ళ విభీషణ శర్మ పర్యవేక్షణలో జరుగుతుంది.

# కలియుగంలో భగవన్నామస్మరణతోనే ముక్తిదాయకం

## - అహోబిలం పీఠాధిపతి రంగనాధయతీంద్ర



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రజలు భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర దేశికన్ అనుగ్రహించారు, లోకక్షేమం కోసం దివ్యక్షేత్రం తిరుమలలో నిత్యం అనేక రకాల పారాయణం జరిపించడం శుభకరమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని మరింతగా ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు మంచివన్నారు. సామాన్యభక్తులకోసం తిరుమల ఆలయంలో కల్పిస్తున్న దర్శనాలు అభినందనీయమన్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో పీఠాధిపతి రగంనాథయతీంద్ర దేశికన్ తన శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. మహద్వారం వద్ద స్వామికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఇస్తికపాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభం మొక్కిన మహాదేశికన్‌స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇష్టదైవం వెంకన్నకు పరదాలు

## - నేడు వినియోగించేందుకు సమర్పించిన మణి



**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే ఆయన వృత్తిరీత్యా టైలర్.అంతకంటే ఆయన కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియభక్తుడు. ఆయన తిరుపతికి చెందిన పరదాల మణి. ప్రతి ఏటా స్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగిన రోజు ఆలయంలోపల పలు ద్వారాలు, స్వామివారి రాములవారిమేడ, కులశేఖరపడి గడపలకు పరదాలు అలంకరించేందుకు ఈయన పరదాలు సమర్పిస్తారు. ఆలయం శుద్ధిచేసిన తరువాత అప్పటి వరకు వినియోగించిన పరదాలు తొలగించి మణి ఇచ్చిన నూతన పరదాలను అలంకరిస్తారు. ఇలా ఏటా నాలుగుదఫాలుగా స్వామివారిసేవలో మణి తరిస్తారు. మంగళవారం (నేడు)జరిగే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవకు ముందు సోమవారం ఈ పరదాలను తిరుమలకు తీసుకువచ్చి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా వెళ్ళి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ జన్మకు స్వామివారి సేవలో తరించే భాగ్యం కలగడం ఆనందంగా ఉందన్నారు.

# దేవస్థానానికి మఠం తరపునే ఆభరణాలు తయారు

## -గుప్తనిధుల కోసం తవ్వకాలు జరగలేదు

## -అహోబిలం పీఠాధిపతి రంగనాధ మహాదేశికన్

**తిరుమల,ఏప్రిల్ 1ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం అహోబిలం దేవస్థానంలో స్వామివారికి మఠం తరపునే ఆభరణాలు తయారుచేయించామని, దేవస్థానం ఎలాంటి ఆర్థిక సాయాన్ని మఠం పొందదని అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంత్ర మహాదేశికన్ స్పష్టం చేశారు. దేవస్థానంలో గుప్తనిధుల కోసం ఎప్పుడూ ఎలాంటి తవ్వకాలు జరగలేదని ఆయన తేల్చేశారు. టిటిడి మాజీ ఆలయ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు ఇలాంటి ఆరోపణలు ఎందుకు చేశారనేది తెలియదని అసహనం చెందారు. దేవస్థానంకు మఠం తరపున ఆభరణాలు చేయించడం పరిపాటన్నారు. గత ఐదు సంవత్సరాలలో అహోబిలానికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఎప్పుడూ రాలేదని తెలిపారు.

అహోబిల మఠంపై రమణదీక్షితులు చేసిన ఆరోపణలను రంగనాథ మహాదేశికన్ ఖండించారు. తన శిష్యులతో కలసి సోమవారం తిరుమలకు వచ్చిన స్వామి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

పొరపాట్లు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం.

-ఎమ్.షాగిన్యాన్

# ప్రకృతితో పరాచకాలొద్దు

తలపాకుతో నువ్వట్లంటే, తలుపు చెక్కతో నేన్నిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయి. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్టుగా ప్రకృతి మానవునిపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. వాతావరణంలో వస్తున్న మార్పులతో అటువ్యవసాయ రంగమే కాదు ఇటు సామాన్యుల జీవితాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఒకపక్క గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతుంటే మరొకపక్క అకాల వర్షాలు, వడగండ్లతో ప్రకృతి కొన్ని ప్రాంతాల్లో విరుచుకుపడుతున్నది. ఫలితంగా నోటికొచ్చిన పంట నీటిపాలైపోతున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలకు వడగాల్పుల ముప్పు ఉన్నదని వాతావరణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు జారీ చేయడంతోపాటు మరో పదహారు జిల్లాలకు పసుపురంగు హెచ్చరికలు విడుదల చేసింది. మార్చి చివరివారం నాటికే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో నలభైమూడు డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్నది. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు ఏస్థాయికి పోతాయోనని ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో ఈ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది. మానవుడి పర్యావరణ విధ్వంసం చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణం అవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతున్నదని ఎందరో పర్యావరణ శాస్త్రజ్ఞులు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోయాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి కొన్ని చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు మొదలుపెడితే కొండను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాలు సాగు భూములను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ జరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియాజనాభా నూటనలభైఐదు కోట్లకు చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద తరిగిపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకూ 330 ఎకరాలకుపైగా అటవీభూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. రోజురోజుకూ ఆ వినియోగం పెరిగిపోతున్నది. అందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి వాడకం గూర్చి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి వాయుకాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత క్రమేపీ పెరుగుతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతో సహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాటినుంచో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతికగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం కారణంగానే సకాలంలో వర్షాలు కురియకపోవడం, అకాలవర్షాలు ఒకే ప్రాంతంలో కుంభవృష్టివి లాంటివి పెరిగిపోతున్నాయి. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు మానవాళిపై దాడి చేయడం పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా 380పైగా యేటా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్తల వల్ల ఇటీవల కాలంలో ప్రాణ, ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కాని పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషిచేయాల్సిన అవసరంఉంది. ప్రజల్లో కూడా అవగాహన పెంచాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించక తప్పదు.



మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.

మహాత్మాగాంధీ



బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు. బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.

జార్జి ఎలియట్

## ప్రజావాక్కు



### విస్తరిస్తున్న యుద్ధమేఘాలు

ఇప్పటికే ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధం గాజా దాటి రఫాను చేరడం ప్రమాదకరం. అంతేకాదు రఫామీదుగా సరఫరా అయ్యే రొట్టెముక్కలు కూడా ఇప్పుడు అక్కడి జనానికి అందకుండాపోయాయి. బహుశాపరిస్థితిఇలాగే కొనసాగితే ప్రపంచంలోని అతిపెద్ద ఆకలి చావులకి నిలయంగా ఇవాళరఫా, గాజానిలవబోతున్నాయి. అయితే ప్రపంచానికి స్వేచ్ఛ సామర్థ్యం నేర్పిన ఫ్రెంచ్ కానీ, మనదేశానికి ప్రాథమిక హక్కులను అందించినఅమెరికా కానీ ఇవాళ నిలబడి చోద్యం చూస్తున్నాయి. బహుశా ఈ దశాబ్దపు అత్యంత అమానవీయ సన్నివేశంగా నిలువబోతున్నది. ఆధిపత్యం రాజ్యమేలుతున్న ఈ సందర్భంలో మనుషుల ప్రాణాలకు వారి జీవించే హక్కుకు ఇంత అభివృద్ధి చెందిన దేశాలు తమఆర్థికవ్యవస్థలనుట్రిలియన్లకోణంలోనే చూస్తున్నాయి.

-భారత అవినాష్, జనగామ

### శుభ్రమైన తాగునీరు అందించాలి

మంచినీరు జీవకోటి జీవించుట కోసం అత్యంత ప్రధానమైనది. తిండి లేకున్నా దోసెడు నీళ్లు తాగి బతకవచ్చు అనే నానుడి కూడా ఉన్నది. బయటి నుండి వచ్చిన ప్రతి వారికి మంచినీళ్లు ఉచితంగా అందించడం ఒక బాధ్యత, సాంప్రదాయం కూడా. కానీ ఇటీవల కాలంలో హోటళ్లలో శుభ్రమైన నీరు పేరుతో మినరల్ వాటర్‌సీసాలను అదనంగా ఖరీదుకు అందిస్తున్నారు. చాలావరకు హోటళ్లలో మినరల్ వాటర్ అడగకముందే టేబుళ్లపై పెడుతున్నారు. మామూలు నీరును అందించడం లేదు. వసతి కోసం వచ్చే వారికి అదనపు ఖరీదుతో మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### తూకాలలో మోసాలు ఆగేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా వివిధజిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించే షాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్నాఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకంబాట్లుకిలో ఉండడం లేదు. ఇకనైనా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘావేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఆహార నాణ్యతా తనిఖీలు

నేషనల్ క్రైమ్స్ బ్యూరో ఇటీవల 19 నగరాల్లో ఆహార నాణ్యతపై తనిఖీలు చేసి ఇచ్చిన నివేదికలతో హైదరాబాద్ దేశంలోనే 246 కేసులతో అగ్రస్థానంలో నిలిచిందని, ఇది దేశవ్యాప్త కేసుల్లో 84శాతమని బ్యూరో గణాంకాలతో సహా ప్రకటించడం ఆరోగ్యరంగ నిపుణులను ఆందోళనపరుస్తోంది. అత్యధిక జన సాంద్రత, వేలాది హోటళ్లున్న హైదరాబాద్ ఆహార కల్తీని నిరోధించే అధికారులు కేవలం 30 మంది మాత్రమే ఉన్నారంటే నియంత్రణ పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కల్తీ ఆహారపదార్థాలు మార్కెట్‌లో రాజ్యమేలుతున్నాయి. తయారీదారులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఆయా ఆహార పదార్థాలపై తయారీ తేదీ, ముగింపు తేదీని ముద్రించకుండానే విక్రయిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దేశంలో తగ్గని పేదరికం

నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యక్తిగత ప్రతిష్ట కోసం పాకులాడారు. ఆర్భాటపు ప్రచారానికి ప్రాధాన్యత నిచ్చారు. కార్పొరేట్ శక్తులకు దాసోహమంటూ వారి కోసమే పని చేశారు. వారు తమ సంపదను పెంచుకోవడానికి సాయపడ్డారు. పేదలను నిర్లక్ష్యం చేశారు. తన పదేళ్ల పాలనలో వారిని ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టారు. పేదరికాన్ని నిర్మూలించడంలో పూర్తిగా విఫలమయ్యారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల తరువాత ఏర్పడబోయేప్రభుత్వం ఇలా ఉండకూడదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఓటు వేయడం మన హక్కు

పద్దెనిమిది సంవత్సరాల వయస్సు దాటిన వారు సార్వత్రిక ఎన్నికలకోసం ఓటరుగా నమోదు చేసుకోవాలి. యువతీయువకులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఓటు ప్రాధాన్యత గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. అర్హత ఉన్న సభ్యులను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలి. గత ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే హైదరాబాద్ వంటి పెద్ద పెద్ద నగరాలలో ఓటింగ్‌శాతం 40శాతం దాటట్లేదు. ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరం. ఈసారిఎన్నికల్లో 90శాతం పైగా ఓటింగ్ జరగాలి. ఈ దేశంలో మనం కోరుకుంటున్న ఉచిత విద్య, వైద్యం, సమాన ఉపాధి అవకాశాలు వంటి మార్పులు మన ఓటుతోనే సాధ్యం.

-అరుణ్‌కుమార్, నాగర్ కర్నూల్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆహార వృధాను అరికట్టలేమా?

*ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృధా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒకవైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవి స్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృధా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగమించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృధాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది. ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలి ఉంది. చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పౌరసమాజంతో సమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృధాను అరికట్టగలుగుతాం.*



రుద్రరాజు

అన్నమో రామచంద్రా ..అంటూ కోట్ల మంది అన్నార్తుల ఆకలి కేకలు ఒక వైపు, ఆహారపు వృధాలు వేరొకవైపు మనకు సర్వత్రా కనిపించే పరిస్థితి. ఆహారం విలువ కొంతమందికే తెలుసు. ఎందుకంటే ఆహారం తినేవారికన్నా దానిని పండించే వారికే దాని విలువ ఎక్కువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్కక్షణం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. దీనినిదృష్టిలో ఉంచుకుని పెద్దలు అన్నం పరబ్రహ్మ స్వరూపం దానిని వృధా చేయకూడదు అని అంటారు. ఈ విషయం తెలిసినప్పటికీ కూడా చాలా మంది దానిని వృధా చేస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక ఉత్పత్తి విధానాల ద్వారా ఆహారఉత్పత్తి మెరుగైనప్పటికీ ఆకలి మరణాలకు మరొక ప్రధాన కారణం ఆహారపు వృథాగా చెప్పవచ్చు. ప్రపంచంలో ఒకవైపు కొందరు ఆకలితో అలమటిస్తుంటే, మరొకవైపు కొందరు నిర్లక్ష్యంగా ఆహార పదార్థాలను వృధా చేస్తున్నారు. ఈ వృధా అనేది భారీ స్థాయిలో నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా ఈ ఆహార వృథాల పరిమాణం చూస్తే ప్రతి ఏటా 931 మిలియన్ టన్నులు కాగా, ఇందులో 569మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు(61శాతం), 244మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం), 118 మిలియన్ టన్నుల రిటెల్ ఆహార వ్యర్థాలు(13శాతం) ఉన్నాయని విశ్లేషించారు. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121కేజీలు ఉండగా, అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15కేజీల ఆహారం వ్యర్థమవుతున్నది. 68.7 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థపదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పలో వేస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్'ఆహార వ్యర్థాల సూచిక-2021(ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్-2021)' నివేదిక బహిర్గతపరిచింది. అంతేకాదు సంపన్న దేశాలతో పాటు నిరుపేద దేశాల్లో సైతం ఆహార వృథా దాదాపు ఒకే స్థాయిలో జరుగుతోందని ఆహార వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ)చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే యేటా దాదాపు 130 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. జనాభా వినియోగించే ఆహార పరిమాణంలో ఇది దాదాపు మూడోవంతు వృధా అవుతున్న ఆహారం విలువ సుమారు 2.6లక్షల కోట్ల డాలర్లు. ఎఫ్ఏఓ లెక్కల ప్రకారం సంపన్న దేశాల్లో సగటున యేటా 67కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతుంటే, పేద దేశాల్లో సగటున 63 కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. మనదేశంలో పెరుగుతున్న జనాభాతోపాటు ఆహారంఉత్పత్తి కూడా అనూహ్యంగా పెరిగింది. అయితే మనదేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారంలో 40 శాతం వృథా మట్టిపాలవుతోందని, దాని విలువ ఏడాదికి దాదాపు లక్షకోట్ల రూపాయలని ఐరాస ఆహారవ్యవసాయసంస్థ లోగడే లెక్కగట్టింది. ఆహార ధాన్యాలను భవిష్యత్ అవసరాల కోసం నిల్వచేసుకునేందుకుతగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలాదేశాల్లో దాదాపు 40 శాతం మేరకు తిండి గింజలు వినియోగానికి పనికిరాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. పంటకోతల ఆధునికపరికరాలుఅందు



బాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల భారీ స్థాయి ఆహార నష్టం వాటిల్లుతోంది. ప్రత్యేకించి మన దేశంలో వివాహాలు, సామాజిక వేడుకలు వంటి సందర్భాలలో వృథా కాబట్టేఆహార పదార్థాలు పరిమాణాలు మనం చూస్తునే ఉన్నాం. ఆహార పదార్థాల వృధాను సమర్థంగా అరికట్టగలిగితే ఆకలి సమస్యను చాలావరకు అరికట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఆహారవృధాలను అరికడితే ఆహార ఉత్పత్తిని చేపట్టినట్టే. ఆహారవృధా కారణంగా పర్యావరణంపై చాలా ప్రతికూల ప్రభావం పడుతోంది. వృధా అవుతున్న ఆహార పదార్థాల కారణంగా ఏటా330 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పర్యావరణంలో కలుస్తుంది. వృధాగా పారవేసిన ఆహార పదార్థాలు కుళ్లిపోయే దశలో విడుదలయ్యే మీథేన్ వాయువు కూడా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. కేవలం బొగ్గు, చమురు ఇంధనాల వల్ల మాత్రమే కాదు. ఆహార వృధా కారణంగా కూడా భూతాపం అంతకంతకు పెరిగి పర్యావరణానికి తీవ్రహాని కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న కర్బన ఉద్గారాల్లో 8-10 శాతానికి వృధా అవుతున్న ఆహారమే కారణం. రెండేళ్ల క్రితం ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వెలువరించిన నివేదిక ప్రకారం ప్రపంచ ఆహార సరఫరాలో పంటకోత తరువాత చిల్లర విపణికి చేరేలోగా 14శాతం వృధా అవుతోంది. ఆ తరువాత దాన్ని వినియోగించేలోగా మరో 17శాతాన్ని నష్టపోవాల్సివస్తోందని అంచనా. భారత్లో యేటా 6.88కోట్ల టన్నుల ఆహారం వృధా అవుతోంది. ప్రపంచ ఆహారవృధాలో భారత్‌వాటా ఏడు శాతం. చైనాలో ఒక్కో ఇంటి నుంచి సగటున ఏటాదికి 64కిలోల ఆహారాన్ని బయట పారబోస్తున్నారు. మరోవంక అమెరికన్లు సగటున 59 కిలోలు, భారతీయులు 50కిలోల ఆహార వృధా చేస్తున్నా. అవసరానికి మించి కొనుగోలు చేయడం, శీతలీకరణ సదుపాయలు లేకపోవడం మనదేశంలో ఆహార వృధాకు కారణం చెప్పవచ్చు. 2018లో విడుదలైన ఓ నివేదిక ప్రకారం భారత్లో వృధా అవుతున్న ఆహారం-యూకేలోని ప్రజలు వినియోగించే మొత్తం ఆహారానికి సమానం! మరో అంచనా ప్రకారం-దేశంలో సుమారు 10 శాతం నుంచి 20 శాతం వరకూ ఆహారం వివాహాది శుభకార్యాల్లోనే వృధా అవుతోంది. భారత్లో పంట కోత తరువాత అత్యధికంగా పండ్లు 6-15 శాతం, కూరగాయలు 5-12శాతం వృధా అవుతున్నాయి. మత్సరంగంలో వృధా తొమ్మిది శాతం ఉంది. ఈ మేరకు ఆహార శుద్ధి పరిశ్రమ మంత్రిత్వశాఖ అధ్యయనం వెల్లడించింది. 2021లో వెలువడిన నివేదిక ప్రకారం ..2019లో ప్రపచం వ్యాప్తంగా ఉత్పత్తి అయిన ఆహారంలో 17శాతం వృధా అయినట్టు అంచనా వేశారు. ఇది 93.1 కోట్ల టన్నులకు సమానం కాగా ప్రతి వ్యక్తి ఏడాదికి దాదాపు 79 కిలోల ఆహారాన్ని వృధా చేస్తున్నట్టుగా పరిశోధకులు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా ఇది రోజులకు కనీసంవందకోట్ల భోజనాలవృధాకు సమానంగా పేర్కొన్నారు. ఈ వృధాలో ఎక్కువగా అంటే 60 శాతం గృహాల నుంచే ఉంటోంది. ఆహార సర్వీసులు లేదా రెస్టారెంట్లనుంచి వృధా దాదాపు 28శాతం ఉండగా రిటైలర్ల వృధా దాదాపు 12శాతంగా ఉంది. ప్రపచంవ్యాప్తంగా 78.3 కోట్లమంది తీవ్రమైన క్షుద్బాధను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆహార వృధా పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతోంది. ఐక్యరాజ్యసమితి తాజాగా ఆహార వృధా సూచిక నివేదిక 2024 విడుదల చేసింది దీని ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఒక వైపు కోట్లాదిమంది తిండి లేక క్షుద్బాధను అనుభవిస్తుంటే మరోవైపు టన్నుల కొద్దీ ఆహారం వృధా అవుతోందని తాజా నివేదిక స్పష్టంచేసింది. ఈపరిస్థితి అధిగ మించడానికి ప్రపంచవ్యాప్తంగా రీటైల్ వినియోగదారులు స్థాయిల్లో తలసరి ఆహార వృధాకు అడ్డుకట్టువేసి 2030 నాటికి పరిమాణాన్ని సగానికిసగం తగ్గించాలన్నది సమితి సుస్థిరాభివృద్ధి కీలకమైనది. ఈ లక్ష్యసాధనలో భారత్‌కు ఇక ఆరు సం॥ల సమయం మిగిలిఉంది. చట్టాలు ఆశయాలు ప్రకటిస్తే సరిపోదు. క్షేత్రస్థాయి పౌరసమాజంతోసమన్వయం చేసుకొని ముందుకుసాగితేనే ఆహార వృధాను అరికట్టగలుగుతాం. •

# బిఆర్ఎస్, బిజెపి పంథాలో కాంగ్రెస్!




డాక్టర్ సంగని మల్లేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత రేవంత్ మార్క్ చూపెట్టి ప్రజల మన్ననలు పొందేందుకు నిరంతరం పోరాడుతున్నారు. అధికారదాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం నిలవదనిబిజెపి, బిఆర్ఎస్ చవకబారు విమర్శలు చేశాయి. అయితే అందుకు తగ్గట్టుగానే ముప్పై మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని మేము గేట్లు తెరిస్తే తెలంగాణ పార్టీఖాళీ అవుతుందనిఅధినాయకత్వం చెప్పుకొచ్చింది. పిల్లికి గంట ఎవ్వరు కట్టాలనే దానికి 100 రోజులు పట్టింది. దీనికి కారణం లేకపోలేదు. దుశ్చర్యలకు పాల్పడిన నాయకులను ఉరితీయండి? రాళ్లతో కొట్టి చంపండి అంటూ ప్రతి సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పసాగారు. కేటిఆర్ వచ్చే ఆగస్టు కల్లా మనదే ప్రభుత్వం అంటూ రెచ్చగొట్టడం వల్ల రేవంత్‌రెడ్డి గేట్లు తెరవక తప్పలేదు. కానీ లోక్‌సభ ఎన్నికల సమయంలో ఫిరాయింపులు రేవంత్‌ను ఇరకాటంలో పడేసింది. చక్రవర్తులే చేలో మేస్తున్నప్పుడు సామంతులు గట్టున మేస్తారా? అని పట్టుమని ఎనిమిది సీట్లు కూడాలేని బిజెపి ఏకంగా 48 గంటల్లో మేము కూలగొడదాం అంటూ ప్రగల్భాలుపలుకుతుంది. ఒకపార్టీ తరపునఎన్నికై మరోపార్టీలోకి అదీ ఓటర్లవేళ్ల మీద ఇంకు గుర్తు ఆరకముందే మారిపోవడం అందుకు కావలసిన బేరసారాలన్నీ ఏమాత్రం బెరకులేకుండా చకచకా జరిగిపోవడం రెండు దశాబ్దాలుగా చూస్తున్నాం. తతంగం చూస్తుంటే మనంఎక్కడఉన్నాం? తెలంగాణలో జరుగుతున్నదాన్నితప్పు పట్టడానికేముంది? ఆనాడు ఫిరాయింపులను ప్రోత్సహించకపోతే ఈగతి పట్టేదికాదుకదా? వలస నాయకులు దశాబ్దకాలంపాటు పదవులను అనుభవించి, ఆస్తులు కాపాడుకునేందుకు కొందరు బిజెపిని ఎంచుకోగా అధికారం కోసం ఫిరాయింపులకు వెనుకాడడంలేదు. వంచనకు మారు పేరు ఈ కాలం రాజకీయాలు అని అనుకుంటే సరిగ్గా సరిపోతుంది. రేవంత్ ప్రభుత్వం గేట్లు బార్లా తెరిచిపెట్టినందువల్ల ఈ అనాచరం జరుగుతోందని అను కుంటే అదిపొరపాటు, ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి. తాను స్వయంగా ఈ అనైతికతకు పాల్పడడానికి ఒకప్పుడు బిఆర్ఎస్, కాంగ్రెస్ కూడా బాధితురాలే. ప్రత్యేక రాష్ట్రం రాకముందు ఉద్యమ దశ కాలంలో ప్రజలుప్రేమగా ఎన్నుకున్న కొద్దిమంది శాసన సభ్యుల్ని తన్నుకుపోయారు. వైఎస్సార్ రెండో దఫాల్లో పంచభూతాల సాక్షిగా హెలిక్యాప్టర్ క్రాష్‌లో కాలంచెల్లక పోయి ఉంటే నాటి టిఆర్ఎస్ విలీనం కాదు. నిమజ్జనం జరిగి ఉండేది. ఆ రోజు అలా చేసింది కాబట్టి ఇప్పుడు మేమిట్లా చేయాల్సివచ్చిందని టిఆర్ఎస్ నాయకులు వాదించారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీమారితే తప్పేందని ఎదురుదాడి చేశారు. రేవంత్ పిసిసి అధ్యక్షులుగా బాధ్యతతీసుకున్న తర్వాత ఫిరాయింపులను ఎండగట్టారు. ఇప్పుడు ఎందుకో తెలంగాణ పునరేకీకరణ పేరుతో అదే తప్పులకు, ప్రతిగా తప్పులు చేసి, తప్పును ఒప్పు చేసే పనిలో పడ్డారు. దానికి కారణం లేకపోలేదు. బిఆర్ఎస్‌కానీ, కాంగ్రెస్ కానీ రాజకీయ నైతికత గురించి చెప్పుకునే నాయకులు కడిగిన ముత్యంబిజెపిపార్టీ అని డంబాచారం చేయడానికే సరిపోయింది. ఉద్యమకారులను కాదని, వలసలుప్రోత్సహించి బిఆర్ఎస్ నిండామునిగింది. ఫ్యామిలీ ప్యాక్‌తోనే అనే ప్రచారంఉంది. ఆశ్చర్యం ఏమిటంటే సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని చెప్పుకునే హిందుత్వపార్టీ సైతం ఫిరాయింపులను ప్రోత్సహించి దాదాపు ఎనిమిదిమంది బిజెపి యేతర ప్రభుత్వాలను కూల దోసినచరిత్ర ఉంది. ఇటీవలభారతీయ జనతాపార్టీ అనుసరించిన పద్ధతులు, జన సంఘీయులకే కాదు, వాజపేయి కాలపు పార్టీ నేతలకు కూడా మింగుడు పడడంలేదంటే అతిశయోక్తికాదు. ప్రజాప్రతినిధులను కేవలం సంఖ్యాబలంగా పరిగణిస్తూ, అధికారాన్ని నిలబెట్టుకుంటున్న పార్టీల నేరంలేదనికాదు, ఆ పార్టీలు మొత్తంగా దేశరాజకీయ వృక్షానికే చీడపట్టిస్తున్నాయి. దాన్ని నిరోధించవల్సిన రాజకీయపార్టీలు అవకాశ ధోరణితో ఏ ఎండకా గొడుగు పడుతున్నారు. ఏకంగా లెజిస్లేచర్ పార్టీని విలీనం చేసుకుంటున్నారు. రక్షించండి అంటూ గవర్నర్ దగ్గరికి, న్యాయస్థానాలకు మొరపెట్టుకున్నా ప్రయోజనం ఉండడంలేదు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాల కనుసన్నుల్లో ఒకటి, రెండుసీట్లు లేకున్నా షిండేలను తయారుచేసి, కనుసైగలతో కూలదోస్తున్నారు. రేవంత్ రాజకీయ చతురత ఉపయోగించి ముల్లును ముల్లుతోటే తీయాలనే బలమైన సంకల్పంతో నయాన్నోభయాన్నో బలగంతయారు చేసుకుంటున్నారు. దీనికి ఎవరిని తప్పుపట్టవలసిన అవసరం లేదు. ఈ ప్రతీకార్చేఈనాటిది కాదు. నాడు 2014లో టిడిపిని, 2018లో కాంగ్రెస్‌ను విలీనంచేసుకున్నందుకు తగిన శాస్తిజరిగింది. ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉండకుండా రేవంత్ ప్రభుత్వాన్ని అస్థిరపర్చే కుట్రను పసిగట్టి, గెలిచి నిలిచేందుకు అనుసరిస్తున్న వ్యూహంలో భాగం గానే రాజకీయ పునరేకీకరణ జరుగుతున్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. లోతుగా ఆలోచిస్తే ఎటువంటి తరహా నేతలను మనం తయారు చేస్తున్నాం. ఎటువంటి వారిని మనం ప్రతినిధులుగా ఎన్నుకుంటున్నాం. వాళ్ల నమ్మక ద్రోహం చేస్తే ఎంత తేలికగా తీసుకుంటున్నాం. ప్రజలు ఈప్రశ్నలు వేసుకోవడం మొదలు పెడితే పార్టీ మారినా పదవి వదులు కోని సంప్రదాయం రాజశేఖర్ రెడ్డికాలం నుంచే పాతుకుపోయిందనేది జగద్విదితం. దేశంలో గాలిఎటువైపు వీస్తుందో అటువైపు పయనించడం రాజకీయనాయకుల లక్షణం. పార్టీ లు ఫిరాయించడం ఏ ఎండకాగొడుగు పట్టం నాయకుల లక్షణం. అయితే రాజకీయ పార్టీలు సిద్ధాంతాల ప్రాతిపదికగా నడుస్తాయని ఎవరైనా అనుకుంటే పొరపాటే. సిద్ధాంతాలు పట్టుకొనే పార్టీలు తక్కువైనాయి. చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్లు 138ఏళ్ల చరిత్రఉన్న కాంగ్రెస్ బిజెపి మార్గంలో నడిచేందుకు కూడా వెనుకాడడంలేదు. రేవంత్ నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుచేస్తే సహకరించకుండా గోతులు తవ్వడం తప్పప్రతిపక్షంగా ఉన్నప్పుడు అధికార పక్షానికి ఉన్నంత చెలాయింపు కుదరదు కదా? రాజకీయ స్థిరత్వం కోసం కెసిఆర్ చేసిన తప్పు రేవత్ చేయకుండా ఉండాలని ప్రజల నుంచి ఒత్తిడి మొదలైంది. •

# కాల్పుల విరమణకు కట్టుబడి ఉండాలి

**జె.జె.సి.పి. బాబూరావు**

గత ఆరు నెలలుగా 'రక్తపు రుచి మరిగిన ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం' పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. నేడు గాజాలో భీకర పోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు, మరచిపోలేని నెత్తుటి గాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే అనేక యుద్ధ నేరాలకు పాల్పడుతూనే ఉంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధోన్మాదంతో ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యం అని పేర్కొంటూ ఇజ్రాయిల్ మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యు కూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. కాల్పుల విరమణ పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తున్నప్పటికీ కూడా వాటిన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదంతో దుందుడుకుగా వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు. ఈ తరుణంలోనే స్లోవేనియా, స్విట్జర్లాండ్‌తోసహా భద్రతా మండలిలోని అరబ్ దేశాల కూటమి అల్జీరియా ద్వారా గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండను పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తక్షణమే ఆపివేసే దిశగా వెంటనే కాల్పుల విరమణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తొలిసారి తీర్మానాన్ని ప్రతిపాదించడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలి అని తీర్మానం నొక్కి చెప్పింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి మొట్టమొదటిసారిగా చేసిన తీర్మానాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాలు స్వాగతించాయి. గతంలో గాజాపై రూపొందించిన మూడు ముసాయిదా తీర్మానాలను వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకున్న అమెరికా ఈసారి ఓటింగ్ సమయంలో గైర్హాజరు కాబడి తన వీటో అధికారాన్ని వినియోగించుకోకపోవడాన్ని



ప్రత్యేకంగా గమనించవచ్చు. కాగా భద్రతా మండలిలోని మిగతా 14దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటువేశాయి. ఈ అన్యాయ యుద్ధోన్మాద పరిస్థితులలో నేడు ఇజ్రాయిల్ క్రమంగా ప్రపంచ దేశాల మద్దతును కోల్పోతూనే ఉంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒంటెద్దుపోకడలతో దుందుడుకుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘించి గాజాపై కొనసాగించిన దాడుల్లో మరుసటి రోజే 80 మందికిపైగా చనిపోగా మరో 90మందికిపైగా గాయాలపాలు కావడం విచారకరం. గాజా ప్రజలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ రకంగా ఇజ్రాయిల్ ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి తూట్లు పొడిచి అన్యాయంగా కాల్పుల మోతలను కొనసాగిస్తూ కర్కశంగా వ్యవహరించడం ఏ రకంగానూ సహేతుకం కాదు. అందువలన ఇకనైనను ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మాద విధానాలను విడనాడాల్సిన అవసరం ఉంది. నేడు గాజా ప్రజానీకం కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కుబిక్కుమంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ఉత్తర గాజాలో ఇప్పటికే 70 శాతానికిపైగా ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నేడు గాజాలో అక్కడిప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతూ విమానాల నుండి జారవిడచబడే ఆహార పొట్లాల కోసం ఎగబడుతూనే మృత్యువు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజాలో 2023, అక్టోబరు ఏడు నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33వేల మందికిపైగా పాలస్తీనా ప్రజలు చనిపోగా 74 వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి పరాకాష్ఠగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలి కావడం కడు విషాదకరం. ఏదిఏమైననూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం తప్పకుండా ఉంది. తద్వారా గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా నరమేధాన్ని నిలువరించి శాంతిని నెలకొల్పవచ్చు. గాజాలో కాల్పుల విరమణ జరిగి అంతిమంగా శాంతిస్థాపన జరిగే వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. •

గుంటూరు వార్త



# ప్రభుత్వ వైఫల్యం వల్లే పెన్షన్లు ఆలస్యం



పెదకాకాని,ఏప్రిల్1,ప్రభాతవార్త: పెదకాకాని సెంటర్లో గల తెలుగుదేశం మండల కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది.ఈసమావేశంలో తెలుగు దేశం మండల అధ్యక్షులు పలివేటి మురళీకృష్ణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యం వల్లే పెన్షన్లు ఆలస్యం అయ్యాయని తెలిపారు.రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాలంటీర్లను ఎన్నికల కోడ్ వచ్చింది కాబట్టి పెన్షన్ల పంపిణీ వద్దని చెప్పిందని ఎన్నికల కమిషన్ చెబితే వైసిపినాయకులు చంద్రబాబు పెన్షన్ల ఆపుతున్నాడని అసత్యప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తగా ఉండకుండా పెన్షన్ దారులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధానకార్యదర్శి బొల్లెద్దు సుశీలరావు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు సిఎస్ను కూడా కలవడం జరిగిందని.ఏటి పరిస్థితుల్లో పెన్షనర్లను ఇబ్బంది పెట్టకుండా ఆదేశించాలంగాగవర్నమెంట్ ఉద్యోగస్తులను ఉపయోగించి పెన్షన్ ఇవ్వాల్సిందిగా సిఎస్ను కోరామని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు, పొన్నూరు తెలుగుయువత అధ్యక్షులు మేడా కృష్ణ,సీనియర్నాయకులు పెండ్యాల బుల్లబ్బాయి, తక్కెళ్లపాడు గ్రామ అధ్యక్షులు అలపాటి సంపత్కుమార్, పొన్నూరు ఎస్సీసెల్ అధికార ప్రతినిధి అత్యకూరి వెంకటేశ్వర్లు, బిట్రగుంట తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్లో ప్రాంగణ ఎంపికలు

గుంటూరు విద్య,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : స్థానిక గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్లో మార్చి 20న మెడ్ప్లస్ ఫార్మసీ మార్ట్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 11మంది విద్యార్థినులు ఎంపికైయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్రావు తెలిపారు.ప్లేస్మెంట్ పొందిన విద్యార్థినులకు



అభినందనలు తెలియజేశారు.ఇంటర్మీడియట్ ఎంపిసి లేదా బైపిసి,ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ద్వారా చదివిన ఎంపిసి లేదా బైపిసి విద్యార్థినులకు గవర్నమెంట్ మహిళా పాలిటెక్నిక్లో డిప్లొమా ఇన్ ఫార్మసీ కోర్సును అందిస్తుందని తెలిపారు.ముఖ్యంగా డిఫార్మసీ కోర్సు విద్యార్థినులు ఫార్మసీ రంగం ద్వారా తొందరగా జీవితంలో స్థిరపడటానికి దోహదపడుతుందని,కనుక ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్ రావు తెలిపారు.మరిన్ని వివరాలకు 9959324563, 9848038769, 9398620953, 8309765377లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## పరీక్షల ఒత్తిడిని విద్యార్థులు అధిగమించాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : విద్యార్థులు ఎప్పటికప్పుడు సిలబస్ ప్రకారం చదివితే పరీక్షల సమయంలో ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని విశ్వవిద్యాలయ సైకాలజీ డాక్టర్ సరోజ సూచించారు.కామర్స్,ఎంబిఏ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలి



అనే అంశంపై సోమవారం వర్క్షాప్ నిర్వహించారు.వర్క్షాప్కు హాజరైన డాక్టర్ సరోజ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిడి అవసరం లేదని మానసిక ప్రశాంతతతో చదువుకున్నట్లుయితే పరీక్షల సమయంలో వాటిని రాసే వీలుంటుందని పేర్కొన్నారు.ప్రతి సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవడం,చదవటం,రాయటం వంటి కార్యక్రమాలను నిరంతరం సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు.ఈ వర్క్షాప్కు విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు అధ్యక్షత వహించారు.విభాగం అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత నాయకుల సామాజిక సేవలు ఎనలేనివి

గుంటూరు విద్య,ఏప్రిల్ 1,ప్రభాతవార్త :,దళిత నాయకుల సామాజిక సాంఘీక సేవలు ఎనలేనివని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు.స్థానిక లాడ్జిసెంటర్లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఇరువురు దళిత నాయకులకు జరిగిన పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని దేవానంద్ మాట్లాడారు.స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి.కొండలరావు,మాల ఐక్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండ్లమూడి స్టాలిన్బాబుల పుట్టినరోజు వేడుకలను జరిపారు.ఈ



సందర్భంగా నాయకులు ఆనంద ఉత్సాహాల మధ్య కేకులు కట్చేసి ఇరువురు దళిత నాయకులకు తినిపించారు.ఈ సందర్భంగా స్టాలిన్బాబు మాట్లాడుతూ మాలలందరూ ఐక్యతతో ఉండి సమస్యల సాధన అంశాల్లో కలసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు.మనమందరం ఐక్యతతో ఉంటే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.కార్యక్రమంలో చిన్నం డేవిడ్ విలియమ్స్,మద్దు ప్రేమజ్యోతి బాబు,పాగళ్ళ ప్రకాష్,బత్తుల వీరాస్వామి,డాక్టర్ ఎంట్రపాటి అశోక్,మేళం సునీల్ ప్రకాష్,తాడికొండ నరసింహారావు,ఎంట్రపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి భగవంతుడు ఇచ్చినవరం

గుంటూరు విద్య,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : ఉపాధ్యా వృత్తి భగవంతుడు ఇచ్చిన వరం అని దీన్ని ఎవరితో పోల్చడం కుదరదని అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి అనేకమందికి విజ్ఞానాన్ని పంచుతూ అనేకమందిని సమాజంలో ఉన్నతస్థాయికి చేరేందుకు పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దేదని ఉపాధ్యాయుడు మాత్రమేనని సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందరబాబు పేర్కొన్నారు.సోమవారం




గుంటూరు నగరం చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల ఉర్దూ నందు,40ఒక సంవత్సరాల సర్వీస్ చేసి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బోధనేతల సిబ్బంది మరియు విద్యార్థులు అందరూ కలసి సీనియర్ ఉపాధ్యాయిని జుబేదా బేగంను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్బాబు మాట్లాడుతూ భారతదేశ జాతి పాఠశల నాలుగు గోడలు మధ్యనే రూపొందించబడడుతుదని తద్వారా భారతదేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరె వృత్తితోనో పోల్చలేమని ఆ వృత్తి దేవుడిచ్చిన వరమని డాక్టర్ గోళ్ళమూడి అన్నారు. పేర్కొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్ళలో జిఎంసి కి రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం



గుంటూరు నగరపాలక సంస్థ,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : ఆస్తి పన్ను వసూళ్ళలో గుంటూరు నగరపాలక సంస్థ రాష్ట్రస్థాయిలో తృతీయస్థాయిలో నిలించిందని,చివరిరోజు రూ.5.09కోట్లు వసూళ్ళు చేసి ద్వితీయస్థానంలో నిలిచిందన నగర కమీషనర్ కీర్తి చేకూరి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీని నగర ప్రజలు విరివిగా సద్వినియోగం చేసుకున్నారని,పన్ను వసూళ్ళలో రాష్ట్రసాయిలో విశాఖపట్టణం, విజయవాడ తర్వాత 3వ స్థానంలో గుంటూరు నగరపాలక సంస్థ నిలిచిందని తెలిపారు.సుమారు రూ.20కోట్ల అన్ కలెక్టబుల్ డిమాండ్ తో కలసి మొత్తంగా ఉన్న రూ.143.46కోట్ల ప్రైవేట్ డిమాండ్ గాను మార్చి 31నాటికి రూ.98.25కోట్లు వసూళ్ళు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మార్చి 31(ఆదివారం) ఒక్కరోజు రూ.5.09కోట్లు వసూళ్ళు చేయడం ద్వారా రాష్ట్రస్థాయిలో ఒక్కరోజులో అధిక కలెక్షన్ చేసి ద్వితీయస్థానంలో నిలిచిందన్నారు.నగరంలో ప్రభుత్వ,ప్రైవేట్ అసిస్మెంట్ల నుంచి సుమారు రూ.280.86కోట్లు డిమాండ్ ఉండగా ఏప్రిల్ 1,2023నుంచి మార్చి 31,2024నాటికి అందులో రూ.114.68కోట్లు వసూళ్ళు జరిగిందని పేర్కొన్నారు.ఏప్రిల్1 నుండి 5వ తేది వరకు ఈఆర్పీ సర్వర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సర డిమాండ్ అప్ డేట్ చేస్తున్నందున సర్వర్ అందుబాటులో ఉండదని, 6వ తేది నుంచి తిరిగి అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## గుంటూరు కు పేరు తెచ్చిన ఉత్తమ రచయిత్రి తేజోవతి

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : గతకాలపు రచయిత్రుల్లో గుంటూరుకు పేరు తెచ్చిన రచయిత్రిగా డాక్టర్ అధరాపురపు తేజోవతి పాఠకుల అభిమానం పొందారని ఆమె మృతి సాహితీ రంగానికి,సామాజిక సేవారంగాలకు తీరని లోటని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.తేజోవతి రచనలు మధ్యతరగతి మహిళల జీవితాలను ప్రతిబింబిస్తు వారిని ఆలోచింపచేసే విధంగా ఉండేవని ఆమె రాసిన 15నవలలు,250కథలు సాహితీలోకంలో ఆణిముత్యాలుగా నిలిచిపోతాయని అవగాహన సంస్థ జేజేలు పలుకుతుంది.బొమ్మిడాల కృష్ణమూర్తి ఫౌండేషన్ జాతీయసాహిత్య పురస్కారం,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారంలాంటి అనేక పురస్కారాలు పొందిన తేజోవతి చివరివరకు సాహితీ వ్యాసంగంలో కొనసాగారని,వృద్ధాశ్రమాల పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూనే ఉన్నారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తేజోవతి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## అమరావతి రైతుల త్యాగాలు అజరామరం

### --డాక్టర్ రాయపాటి శైలజ

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : ప్రపంచ రాజకీయ చరిత్రలో ఒక రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం దశాబ్దాలుగా 3పంటలు పండే పంటల భూములు 33వేల ఎకరాలు ధారాదత్తంచేసిన రైతుల త్యాగాలు ఎన్ని జన్మలెత్తినా రాష్ట్ర ప్రజలు తీర్చుకోలేరని రైతు నాయకురాలు డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు.సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్స్లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో నవాంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కొరకు స్వచ్ఛందంగా భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిన వేలాదిమంది రైతులు తరపున రైతు నాయకులు డాక్టర్



వజ్జా రామలింగయ్య,విధ్వంసం పుస్తక రచయిత ఆలపాటి సురేష్,అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులు ఆళ్ళ శివారెడ్డి,రైతు మహిళా నాయకురాలు కంభంపాటి శిరీషలను ఘనంగా సత్కరించారు.కాకతీయ కన్వెన్షన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ యర్ర నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర శైలజ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రేరేపితంతోనే అమరావతి రాజధాని సర్వనాశనం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.అమరావతి రైతుల కష్టాలు చూసి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు తమ మద్దతును తెలియజేశారని చెప్పారు.రైతుల పక్షంగా న్యాయస్థానాలు నిలబడటం అదృష్టమన్నారు. రైతులపై,మహిళలపై,వృద్ధులపై,చిన్నారులపై అనేక రకాల వేధింపులు,అకృత్యాలు,చేసిన దారుణాలు అమానుషం ప్రజలు గ్రహించి రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా మద్దతు తెలియజేశారన్నారు.త్వరలో మంచి రోజులు వస్తున్నాయని తెలిపారు.దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా సభ నిర్వహణ డాక్టర్ చిట్టినేని శివ కోటేశ్వరరావు గావించారు.కార్యక్రమంలో గుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ కన్వీనర్ గొల్లపల్లి రాఘవేంద్రరావు,రైతు ఉద్యమ నాయకులు జమ్ముల శ్యామ్ కిషోర్,స్వరాజ్యరావు, యుగంధర్, గోవిందమ్మ,అరుంధతి,వరలక్ష్మీ,దుర్గ అధికసంఖ్యలో అమరావతి రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజీ,ఫిలాసఫీల్లో మాస్టర్స్ పూర్తిచేసిన ఏఎన్యు విసి రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : విద్యకు వయస్సుతో,వృత్తితో సంబంధం లేదంటారు పెద్దలు,చిన్నతనం నుంచే విద్యాబుద్దులు నేర్చుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను వారిస్తూ ఉంటారు.చాలామంది తమకు నచ్చిన రంగాలవైపు మొగ్గుచూపుతుంటారు.ఈ క్రమంలో వారు అనుకున్న లక్ష్యాలు సాధించి తల్లిదండ్రులకు మంచి గుర్తింపును ఇస్తుంటారు.ఇదిలా ఉంటే "లేటు వయస్సులో లేటెస్టు డిగ్రీలు" సాధించిన వారు చాలా తక్కువ మంది ఉంటారు.వారిలో



ముందువరుసలో నిలుస్తారు విసి ప్రొఫెసర్ రాజశేఖర్,ఎంఏ ఇంగ్లీష్,ఎంఫిల్,పిహెచ్డి పూర్తిచేసి అధ్యాపక వృత్తిని చేపట్టిన రాజశేఖర్ అనతి కాలంలోనే 100కు పైగా ఎంఫిల్,పిహెచ్డి డిగ్రీలను అందించిన అధ్యాపకునిగా ఘనతకెక్కారు.పరిశోధన పటిమ,పరిపాలన అనుభవం పరిగణనలోనికి తీసుకుని రిజిస్ట్రార్ హోదాకు ఎంపికయ్యారు.రిజిస్ట్రార్గా తనదైన శైలిలో పరిపాలన చేసి వర్సిటీ అభివృద్ధిని ముందుకు నడిపారు.కొన్నాళ్ళకు ఎఫ్ఏసి వైస్ చాన్సలర్గా నియమితులయ్యారు.నాలుగేళ్ళుగా విసిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తూనే చదువుపై ఆసక్తికొనసాగిస్తూ విద్యార్థిగా మారాడు.ఎంత బిజీగా ఉన్న నిత్యం 3గంటలపాటు పుస్తకాలు చదవడం ఆయనకు హాబీగా అలవాడుపడింది,తనకు నచ్చిన మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ఫిలాసఫీ,మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ సైకాలజీ కోర్సులను పూర్తిచేశారు.కోర్సులుపూర్తయిన సందర్భంగా విజయవాడ ఇగ్నో రీజనల్ సెంటర్ నుంచి అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రసాద్బాబు విసి రాజశేఖర్కు కోర్సులకు సంబంధించిన ప్రొవిజనల్ సర్టిఫికేట్తో పాటు మార్కుల జాబితాలను కూడా అందజేశారు.తనకు నచ్చిన అంశాలను నేర్చుకోవడానికి ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటానని విసి పేర్కొన్నారు.ఈ సందర్భంలో నూట అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ వైస్ చాన్సలర్గా విధులు నిర్వహిస్తూ విద్యార్థిగా పిజీ కోర్సులన పూర్తిచేయడం చాలా అరుదని అలాంటి ఘనతను సాధించిన రాజశేఖర్కు అభినందనలు తెలిపారు.

# చంద్రబాబు సారధ్యంతోనే సంక్షేమం, సాధికారత : ప్రత్తిపాటి


చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలకు నిజమైన సంక్షేమాన్ని అందించి వారిని సాధికారతవైపు నడిపించగలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడు మాత్రమేనని మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని 6.7 వార్డులలో సూపర్సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబులాంటి అపార అనుభవజ్ఞుడికి, జగన్లాంటి ఆవేశపరుడు, అరాచకవాదికి మధ్య ఉన్న తేడాను, అందువల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఇప్పటికే ప్రజలంతా గుర్తించారని అన్నారు. అందుకే చంద్రబాబులాంటి అనుభవం, అభివృద్ధి దృక్పదం ఉన్న



డ్రైవర్లచేతిలో రాష్ట్ర స్టీరింగ్ను పెట్టాలని వారంతా ఇప్పటికే నిర్ణయానికి వచ్చేసారని అన్నారు. బాబుష్యూరిటీ-భవిష్యత్కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆ వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సాధికార సారథులు, టిడిపి,జనసేన,బిజెపి కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి గురించి చెప్పుకోవడానికి ఏమిలేక ప్రతి విషయాన్ని రాజకీయం చేసి వైకాపా ప్రయోజనం పొందాలని చూస్తూందని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. పసలేని ప్రసంగాలతో ఇప్పటికే ప్రజలకు విసుగు తెప్పిస్తున్న జగన్ ఇక చేసేది ఏమీలేక తనకు తెలిసిన అబద్ధపు తప్పుడు ప్రచారాలను తిరిగి నమ్ముకున్నట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. దీనికి పూర్తి భిన్నంగా సాగుతున్న తెలుగుదేశం పార్టీ అధినేత ఇప్పటికే అన్నివర్గాలకు చేరువయ్యారని, ఆ విశ్వాసంతోనే రాష్ట్రంలో 160కు పైగా స్థానాలలో కూటమి విజయం సాధించబోతుందని చెబుతున్నాం అన్నారు. ఐదేండ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయి ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని, మిగిలిన రాష్ట్రాలతో పోటీలోనూ ఏపి పూర్తిగా వెనుకబడిపోయిందని తెలియచేశారు. జగన్రెడ్డి రివర్స్పాలననుండి రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో పరుగెత్తించగల డ్రైవర్గా ఉన్న చంద్రాబు నేతృత్వంలోని కూటమిని ప్రజలంతా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు, యువత ఆయన వెంట నడిస్తే తరువాత అభివృద్ధి పథంలో అందరిని ఆయనే ముందుకు నడిపిస్తారని స్పష్టం చేశారు. సూపర్సిక్స్ హామీలకు తోడు కేంద్ర, రాష్ట్రా స్థాయిలో అనుకూల ప్రభుత్వాలు ఉంటే ఏపిని అద్భుతంగా అభివృద్ధి చేసుకోవచ్చునని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలకు కనీసం 2సెంట్ల స్థలంలో ఇళ్లు నిర్మించాలన్న చంద్రబాబునాయుడు సంకల్పం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ,బిజెపి,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలపై కక్ష తీర్చుకుంటున్న టిడిపి, జనసేన: గోపిరెడ్డి

నరసరావుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పేదలు, అవ్వ తాతలు, వికలాంగులు, ఒంటరి మహిళలపై టిడిపి, జనసేన పార్టీలు కక్ష్య తీర్చుకుంటున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కేవలం సిఎం వై.ఎస్.జగన్మోహన్రెడ్డిపై వారికి ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక ఎలక్షన్ కమీషన్కు వాలంటీర్లపై ఫిర్యాదు చేసి వారిని పింఛన్ ఇంటికి ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. చివరకు కోర్టుకు సైతం ఎక్కి వాలంటీర్ల సేవలు ఏ ఇంటికి చేరకూడదని కోర్టు ద్వారా ఉత్తర్వులు తీసుకురావడం దారుణంగా ఉందన్నారు. పట్టణ పర్యటనలో ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను, కలలను సిఎం జగన్ గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో కళ్ళ ముందు నిలిపారన్నారు. వాలంటీర్లు ఎండలు, వర్షాలు, తుఫాన్లు, వడగాల్పులు లెక్క చేయకుండా తమకు ఇస్తున్న చాలిచాలని వేతనం ఎంతైనా ఠంచన్గా 1వతేదీన పెన్షన్ను చేతికి అందించేవారని గుర్తు చేశారు. టిడిపి, జనసేన ఆడిన దుర్మార్గపు ఆటలో వృద్ధులు, వికలాంగులు, పింఛన్ తీసుకుంటున్నవారు ఈ నెల నానా కష్టాలు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వందల రూపాయలు ఆటో ఛార్జీలు పెట్టుకొని సచివాలయాలలో ఎవరిని కలవాలో అర్థంకాక అయోమయ పరిస్థితిలోకి పింఛన్దారులను నెట్టిన పాపం టిడిపి, జనసేనదేనన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోనూ ముస్లింలను రెచ్చగొట్టే కుట్ర చేయడం అన్యాయంగా ఉందన్నారు. సొంత నిధులతో 15 మసీదులకు కరెంట్ బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఐదు పెద్ద మసీదులకు రూ.27 లక్షలను వ్యక్తిగత నగదును ఇవ్వడం జరిగిందన్నారు. రూ.2 కోట్లతో జామియా మసీదు నిర్మిస్తూ దానిలో కూడా రూ.15 లక్షల నిధులను అందించానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు.

## చంద్రబాబు నాయుడితోనే రాష్ట్రానికి భవిష్యత్

మంగళగిరి,ఏప్రిల్ 1,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే మీ ముందుకు వచ్చా,తనను ఆశీర్వదించి సమగ్రాభివృద్ధికి సహకారం అందించాలని యువ నేత నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు.నియోజకవర్గానికి చెందిన పలువురు తటస్థ ప్రముఖులను యువనేత లోకేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు.తొలుత నవులూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,మంగళగిరి ఆటోనగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదెపు శివనాగేశ్వరరావును కలుసుకున్నారు.ఈ సందర్భంగా పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన యువనేత ఎదుట ప్రస్తావించారు.లోకేష్ స్పందిస్తూ...యువగళం పాదయాత్ర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను



ప్రత్యక్షంగా చూశాను.ప్రత్యేకించి మంగళగిరిలో చేనేత సమస్యలపై పూర్తి అవగాహణ ఉంది,టాటా సంస్థతో ఒప్పందం చేసుకొని మార్కెటింగ్,డిజైనింగ్ సహకారం అందిస్తునా ...చేనేత ఉత్పత్తులకు జిఎస్టి రద్దుచేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నా మన్నారు.చేనేతలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారు.ఉండవల్లికి చెందిన ప్రముఖుడు గాదె పోలయ్యను కలుసుకున్నాడు.కృష్ణానది చెంతనే ఉన్నా ఇక్కడి ప్రజలు నీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితులను నెలకొన్నాయని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్కు నిధులు కేటాయించి బలోపేతం చేస్తామని,కాపు విద్యార్థుల విద్య,ఉపాధి అవకాశాల మెరుగుకు చర్యలు చేపడతామన్నారు.చివరకు ఉండవల్లికి చెందిన మరో ప్రముఖుడు పల్లప్రోలు నాగిరెడ్డి కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పలు సమస్యలను నాగిరెడ్డి యువనేత దృష్టికి తెచ్చారు.మంగళగిరి ప్రజలతో మమేకమై ఐదేళ్ళుగా చిత్తశుద్ధితో సేవలందిస్తున్నానని,రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డలా ఆశీర్వదించాలని కోరారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Shaik Basha HNo-14-5-88/80, ward-31, Vijayalaxmipuram, Bapatla, AP, my name Syed Basha to Shaik Basha has changed for all purposes. (Ro.No.56479)

★ I, Shaik Begum Jani W/o Shaik Basha. Residing at HNo-14-5-88/80, ward-31 Vijayalakhmipuram, Bapatla Town, AP. Have my name changed Syed Begum Jani to Shaik Begum Jani for all Purposes. (Ro.No.56480)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కాంగ్రెస్ ఎం.పి.అభ్యర్థిగా అలెగ్జాండర్ సుధాకర్



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : నరసరావుపేట పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా జి.అలెగ్జాండర్ సుధాకర్ పోటీ చేస్తున్నారు. ఆయనను పార్టీ అధిష్ఠానం బరిలోకి దింపింది. గత ఎన్నికల్లో ఆయన అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేశారు. కాగా పోటీలో ఉన్న అలెగ్జాండర్ డిసిసి అధ్యక్షునిగా, ప్రముఖ న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఎం.పి.అభ్యర్థిగా అధిష్ఠానం తనకు అవకాశం కల్పించడం పట్ల సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనకు అవకాశం కల్పించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే, రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిలాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు కోరుతున్నామని ఎం.పి.అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్ తెలియజేశారు.

## 'బొల్లా'కు దమ్ముంటే అభివృద్ధి గురించి మాట్లాడాలి: జీవి

### అక్రమ సంపాదన అహంకారంతో విర్రవీగితే తగిన మూల్యం చెల్లించక తప్పదు

వినుకొండ,ఏప్రిల్1,ప్రభాతవార్త: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అవినీతి, అక్రమాలపై ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడటం సిగ్గు చేటని ఇటువంటి సంస్కారం లేని వ్యక్తిని వినుకొండ చరిత్రలో ప్రజలు చూడలేదని జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలసి మాట్లాడారు. బొల్లా తమపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన ఎంపి కృష్ణదేవరాయలు, తన గురించి, మక్కెన గురించి మాట్లాడే నైతికత బొల్లాకు లేదన్నారు. అధికారం దూరం అవుతుందనే భయంతో బొల్లా నోటికొచ్చినట్లు తిట్ల పురాణం ఎంచుకున్నారని దుయ్యబట్టారు. ఐదేళ్ళలో చేసిన




అభివృద్ధి, తీసుకొచ్చిన నిధులు గురించి చెప్పమని అడిగితే ఉక్రోశం ఎందుకని ప్రశ్నించారు. వయసు పెరిగినా బుద్ధి పెరగని బొల్లాను చూసి వినుకొండ నియోజకవర్గ ప్రజలు సిగ్గు పడుతున్నారని చెప్పారు. జలవనరుల శాఖ మంత్రిగా పని చేసిన అనిల్‌కుమార్‌యాదవ్ ఏనాడైనా వరికపూడిశెల ప్రాజెక్టు గురించి ఆలోచించిన దాఖలాలు లేవన్నారు. ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారన్నారు. మక్కెన మాట్లాడుతూ బొల్లా చేసిన అభివృద్ధి అరాచకాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. బొల్లా చేసిన దుర్మార్గాలు, పాపాలు పద్దాయని ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. మాములు స్థితి నుంచి బొల్లా కోటీశ్వరునిగా ఎలా ఎదిగారో ప్రజలకు చెప్పాలన్నారు. అక్రమ వ్యాపారాలు చేసి అవినీతి సొమ్ముతో అహంకారంతో ప్రవర్తిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వైకాపా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తే, తెదేపా బీసీలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. బీసీల అభివృద్ధి సాధికారత చంద్రబాబునాయుడు ద్వారానే జరుగుతుందన్నారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టిడిపిలో చేరిన కౌన్సిలర్లుకు సత్కారం

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: వైసిపి నుంచి ఇటీవల టిడిపిలో చేరిన బేరింగ్ మౌలాలి, బిట్రా రాజేంద్రప్రసాద్‌లను సోమవారం పట్టణంలోని 26వ వార్డుకు చెందిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్



షేక్ నజీరున్నీసా బేగం ఆధ్వర్యంలో వార్డుకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

## వైసిపి అభ్యర్థి స్టిక్కర్లను తొలగించిన ఎన్నికల ఫ్లయింగ్‌స్కాడ్ సిబ్బంది

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: పట్టణంలోని 9వ వార్డులో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్న పేట నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు ఎన్నికల ప్రచారంలో బాగంగా వార్డులోని గృహాల గోడలపై మనోహర్ నాయుడు చిత్రం వేసి స్టిక్కర్లపై



సి విజిల్ యాప్ ద్వారా స్థానిక న్యాయవాడి యం వెంకట్రావు ఆర్ఓకు పిర్యాదుచేశారు. కాగా సోమవారం ఎన్నికలకు సంబందించిన ఫ్లయింగ్ స్కాడ్ ఆ ప్రాంతంలో పర్యటించి గోడలకు అంటించిన వైసిపి స్టిక్కర్లను తమ సిబ్బందితో తొలగించారు. అనుమతి లేకుండా, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఫ్లయింగ్ స్కాడ్ బృందం హామీ ఇచ్చారు.

## ప్రతి ఓటరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

కొల్లిపర,ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని...ప్రతి ఓటరు కూడా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ శేషన్న పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా తెనాలి పురపాలక సంఘం ఆద్వర్యంలో మండల స్థాయి అధికారులు బైక్ ర్యాలీ నిర్వహించి ఓటు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్



శ్రీనివాసులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు పెట్టే ప్రలోభాలకు లోను కాకుండా ఓటును వేయాలన్నారు.ఎంపిడిఓ విష్ణుప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రమోహన్,ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు ,ఆర్ఐ శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది,రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పట్టణంలో వైసిపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మనోహర్‌నాయుడు

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఓ అవకాశం ఇచ్చారని, దానిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు తనను ఆశీర్వదించాలని చిలకలూరిపేట వైఎస్‌ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్ నాయుడు అభ్యర్థించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి సోమవారం ఆయన శ్రీకారం చుట్టారు. పట్టణంలోని





9వ వార్డు రజకకాలనీలోని పార్క్ అవరణలో ఉన్న ఈశాన్య ఆంజనేయస్వామి దేవాలయంలో శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్‌తో కలసి పూజలు నిర్వహించి ప్రచారాన్ని రాజశేఖర్‌చే ప్రారంభించారు. వార్డు పరిధిలోని ఎస్‌సి,ఎస్‌టి ప్రాంతాలతో పాటు మిగిలిన ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు.వార్డులోని యువత, మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ ప్రచారంలో పాల్గొన్నారు. మనోహర్‌నాయుడికి వార్డు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. వైసిపి ప్రభుత్వంలో గత 5సంవత్సరా లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడు వివరించారు. భవిష్యత్‌లో అన్నివర్గాల ప్రజలకు మరింత మేలు జరగాలంటే జగనన్నకు అండగా ఉండి మరోమారు ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొంటు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, వార్డు కౌన్సిలర్ చింతపల్లి విల్సన్, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసమే పించన్‌కు సంబంధించి గందరగోళం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రాజకీయ లబ్ది కోసమే పించన్ పంపిణీ కార్యక్రమంలో గందరగోళాన్ని అధికారపార్టీ తెరపైకి తీసుకువచ్చిందని టిడిపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం పింఛన్ పంపిణీ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన



అవసరం లేదన్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు చేసి ఎటువంటి లబ్దిని మీరు పొందలేరన్నారు. సచివాలయ ఉద్యోగులు వేల సంఖ్యలో ఉన్నారని వారిని పింఛన్ పంపిణీకి ఎందుకు వినియోగించడం లేదన్నారు. వాలంటీర్లతో పింఛన్ పంపిణీ చేయడాన్ని తెలుగుదేశం వ్యతిరేకించడం లేదన్నారు. వృద్ధులు, వికలాంగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలనేది తాము చెప్తున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లోనూ ఇటువంటి నాటకాలతో వైకాపా గెలుపు సాధించిందని ఈ సారి ప్రజలు ఆ పార్టీని నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. కాగా పట్టణంలోని క్రిష్టియన్‌పాలెంకు చెందిన పలువురు టిడిపిలో చేరారు. వారికి డాక్టర్ అరవింద్‌బాబు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు ఎస్పీ సత్కారం

నరసరావుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పదవి విరమణ పొందిన హోంగార్డు ఎస్.వి. శ్రీనివాసరావును జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సోమవారం సత్కరించారు. జిల్లా పోలీస్‌శాఖ తరపున



బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన హోంగార్డులకు ఎల్లప్పుడు పోలీస్‌శాఖ అండగా నిలుస్తుందన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా జిల్లా పోలీస్‌శాఖ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. 28 సంవత్సరాల పాటు పోలీస్‌శాఖకు శ్రీనివాసరావు సేవలు అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, హోంగార్డు ఆర్.ఐ. ఎస్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి అధ్యాపకులకు పిహెచ్‌డి పట్టాలు



నరసరావుపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : స్థానిక ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకులకు పిహెచ్‌డి పట్టాలు లభించాయి. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు అధిపతులుగా సేవలు అందిస్తున్న కె.కృష్ణారెడ్డి, కె.శ్రీకర్‌చంద్‌లు పి.హెచ్.డి.పట్టాను సాధించారు. సత్యసాయి యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మెడికల్ సైన్సెస్ (మధ్యప్రదేశ్) నుండి వారు పట్టాలు సాధించారు. వేర్వేరు అంశాలపై వారు పరిశోధనా గ్రంథాలను సమర్పించి డాక్టరేట్‌లు సాధించారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ చేసే అధ్యాపకులకు ఎల్లప్పుడు తాము అండగా ఉంటామని డాక్టరేట్ సాధించిన అధ్యాపకులు కృష్ణారెడ్డి, శ్రీకర్‌చంద్ అభినందన కార్యక్రమంలో కళాశాల అధినేత అట్లూరి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## డాక్టర్ అరవింద్‌బాబుకు మద్దతుగా ఆరేపల్లి నుండి పాదయాత్ర

రొంపిచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : టిడిపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు మద్దతు తెలుపుతూ ఆరేపల్లి గ్రామానికి చెందిన ఆ పార్టీ నాయకులు పాదయాత్ర చేపట్టారు. స్థానిక గ్రామం నుండి కోటప్పకొండ వరకు 35 కిలో మీటర్లు పాదయాత్ర చేసినట్లు నాయకులు తెలిపారు. డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంచి మెజార్టీని సాధించి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టాలని త్రికోటేశ్వరస్వామిని వేడుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, డాక్టర్ అరవింద్‌బాబు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 పోస్టులు మూల్యాంకనలో అవినీతికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి : టిడిపి

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో జరిగిన గ్రూప్ -1 పోస్టుల మెయిన్స్‌లో మూల్యాంకణకు సంబంధించి అవినీతికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని తెలుగుయువత నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమానికి తెలుగుయువత నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు, కూరపాటి హనుమంతరావు, కుమ్మెత కోటిరెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్.నాగూర్, షేక్.రఫీలు నాయకత్వం వహించి మాట్లాడారు. 2018 గ్రూప్-1 మెయిన్స్ నోటిఫికేషన్‌కు సంబంధించి 2019లో ఫిలిమ్స్‌లో అర్హులైన వారికి 2020లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించారన్నారు. అధికారపార్టీ పరీక్షల మూల్యాంకణలో ఆన్సర్ షీట్‌లను మార్చిందన్నారు. 169 పోస్టులు అమ్ముకున్నారని తెలిపారు. దీనిలో పలువురు ప్రభుత్వ పెద్దలు ఉన్నారని వారు ఆరోపించారు.

# పేటలో వైకాపాకు షాక్!

## ప్రత్తిపాటి సమక్షంలో రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో వైసిపి కౌన్సిలర్, సర్పంచ్ తెదేపాలో చేరిక

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలోకి పట్టణంతోపాటు గ్రామాలనుంచి చేరికల సందడి జోరు పెరిగింది. ఒకవైపు ప్రజాప్రతినిధులు, మరొకవైపు అధికారపార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి వరుసకడుతున్నారు. తాజాగా సోమవారం ప్రత్తిపాటి సమక్షంలో మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని 14వ వార్డుకు చెందిన వైసిపి



కౌన్సిలర్ షేక్ జమీల, కొత్తపాలెం సర్పంచ్ యం సుబ్బారావు, అదే గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కొండబోయిన కోటయ్య వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాల వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి అందరూ కృషిచేయాలని కోరారు. వైసిపి విధానాలు నచ్చక చాలామంది ఆ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీకి చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆలపాటి జనార్దనరావు, మద్దిబోయిన దుర్గారావు, యం అంకుల్, రాట్నాల అంకారావు, తేళ్ల సుబ్బారావు, నెల్లూరి సదాశివరావు, మల్లెల రాజేష్‌నాయుడు, యడ్లపాడు జడ్‌పిటిసి ముక్తా వాసు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు బేరింగ్ మౌలాలి, జాలాది సుబ్బారావు, చెమిటిగంటి పార్వతి, బిట్రా రాజేంద్ర ప్రసాద్, గాలి బుచ్చయ్య, యంవి రత్నారెడ్డి, వెంగళరాయుడు, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, యాదల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలన్నీ కూటమి విజయానికి కదులుతున్నాయి

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: చిలకలూరిపేటతో పాటు ప్రతినియోజకవర్గంలోని ప్రజలంతా కూటమి పార్టీలవైపు చూస్తున్నారని, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం మండలంలోని గంగన్నపాలెం గ్రామానికి చెందిన 11వైసిపి కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలో చేరాయి. వారందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రచారానికి వెళ్లిన ప్రతిచోట ప్రజాదరణ కనిపిస్తుందని అన్నారు.



పల్లెపల్లెలో చంద్రబాబు పేరు మారుమ్రోగుతుందని తెలిపారు. జరగనున్న ఎన్నికలలో కూటమి ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, రాష్ట్రంలో పాటు ప్రతిపల్లె అబివృద్ధి సాధించాలంటే కూటమి అధికారంలోకి రావలసిందేనని అన్నారు. ఈ విషయంపై ప్రజలు క్లారిటీతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు కూటమి పార్టీలకు ఓటు వేసేందుకు సిద్దంగా ఉన్నారని, నేతలు సమన్వయం చేసుకొని వైసిపి గూండాల బారిన పడకుండా ప్రజలను పోలింగ్‌బూత్‌లకు తీసుకవచ్చేభాద్యత చేపట్టాలని సూచించారు. సూపర్‌సిక్స్ పధకాలు అన్నివర్గాల ప్రజలకు చేరువఅయ్యాయని, వాటిని ఇంకా విస్తృతంగా ప్రజలకు వివరించాలని నేతలకు, కార్యకర్తలకు సూచించారు.

## ప్రత్తిపాటిని కలిసిన బిజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా చిలకలూరిపేట నియోజకవర్గంలో పోటీచేస్తున్న ప్రత్తిపాటి పుల్లారావును సోమవారం వారినివాసంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలసి తన



సంపూర్ణమద్దతును ప్రకటించారు. రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీ సాధించే విధంగా బిజెపి కృషిచేస్తుందని ఆయన తెలియచేశారు. అన్నం శ్రీనివాసరావుతో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్, పార్టీ నాయకులు వంశీధర్, పోతవరం సుభాని, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, మద్ది సుధాకర్, గుమ్మా బాలకృష్ణ, జె రాయుడు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతులకు ఘననివాళి

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డుకు చెందిన మూకిరి కృపమ్మ ట్రాక్టర్‌లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు రోడ్డుపై పడిపోవడంతో మృతిచెందింది. సోమవారం జరిగిన ఈ సంఘటనను తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి కృపమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోటరాజారమేష్, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు. పట్టణంలోని విజయబ్యాంక్ సెంటర్ వద్ద ద్విచక్రవాహనంపై రోడ్డు క్రాస్ చేస్తున్న ఇద్దరు యువకులను వేగంగా వచ్చిన వ్యాన్ ఢీ కొట్టిన సంఘటనలో రామకృష్ణ అనే యువకుడు అక్కడిక్కడే మృతిచెందాడు. రెండవ వ్యక్తిని, రామకృష్ణ భౌతికకాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రామకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. త్వరితగతిన పోస్టుమార్టం పూర్తిచేసి రామకృష్ణ భౌతికకాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందచేయాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు నివాళులు అర్పించారు.

## వ్యాపారవేత్త 'గొట్టిపాటి'కి ఘననివాళి

చిలకలూరిపేట,ఏప్రిల్1,ప్రభాతవార్త: ధనలక్ష్మి గ్రూప్ కంపెనీల డైరక్టర్ గొట్టిపాటి ప్రసాదరావు కుమారుడు గొట్టిపాటి శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందారు. కాగా ఆయన పెద్దకర్మను సోమవారం స్థానిక నన్నపనేని వెంకటరత్నం కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి గ్రూప్ సంస్థల డైరక్టర్ పేర్ని వీరనారాయణ, సాదినేని హనుమంతురావు, యం లింగయ్యచౌదరి, టిడిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మోపర్రులో అఖిలేష్ పర్యటన

అమృతలూరు, ఏప్రియల్ 1, ప్రభాత వార్త: మండల పరిధిలోని మోపర్రు గ్రామంలో సోమవారం వేమూరు నియోజవర్గం టిడిపి-జనసేన పార్టీలు బలపరచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబును గెలిపించాలని ఆనందబాబు తనయుడు నక్కా అఖిలేష్ ఎన్నకల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలసి బాబు సూపర్ 6పధకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అఖిలేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో



ఆనందబాబు ముందుంటారని, రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబును గెలిపించాలని కోరారు. ప్రచారంలో టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ బాలరాజు, మాజీ ఎంపిటిసి సురేష్, ఎంపిటిసి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆకస్మిక తనిఖీలు

గంపలగూడెం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేయబడిన గంపలగూడెం మండలం, రాజవరం గ్రామ శివారులో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టును సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ నబీ, గంపల గూడెం ఎస్సై శ్రీను సరిహద్దుగుండా వస్తున్న వాహనాలను తనిఖీ చేస్తూ అక్రమ మధ్యం, నగదు,



మరేవిధమైన విలువైన వస్తువులు అక్రమ తరలింపు జరుగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు.

# నామినేషన్ల ప్రక్రియ 18 నుంచి ప్రారంభం

## రైతు సమస్యల పట్ల అవగాహన లేని చంద్రబాబు: కోనా

బాపట్ల రూరల్, ఏప్రిల్ 1,(ప్రభాతవార్త): రైతుల సమస్యల పట్ల అవగాహన లేని వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు బాపట్లలో జరిగిని ప్రజాగళం సభలో మాట్లాడినవన్నీ అసత్యాలేనన్నారు. బాపట్ల ప్రాంత రైతులు సమస్యల గురించి తెలుసుకుని మాట్లాడితే బాగుండేదన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేదని,కాల్వల పూడిక తీత పనులు జరగలేదని




బహిరంగ సభలో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సభలో ఏదో ఒకటి మాట్లాడాలని మాట్లాడటమే తప్ప బాపట్ల కోసం కనీసం రాష్ట్రం కోసం ఏమి చేస్తానేది కూడా చెప్పలేదన్నారు. పార్టీ కండువా కప్పని వ్యక్తిని వరంగల్ నుంచి తెచ్చి బాపట్ల ఎంపి టికెట్ ఇచ్చారన్నారు. బిజేపితో పొత్తు అనగానే చంద్రబాబు తన ఓటమిని అంగీకరించినట్లేనన్నారు. బిజేపితో పొత్తు లేకుంటే బాబు జైలుకెళ్లి ఊసలు లెక్కించే పరిస్థితి ఉండేదన్నారు.అందుకనే అడిగిన ఎంపి సీటు ఇవ్వడంతో పాటు అడిగని సీటు కూడా బాపట్ల బిజేపి అభ్యర్ధికి ఇచ్చారన్నారు. బాపట్లలో పేదలు జగనన్న కాలనీలో సెంటున్నర స్థలం ఇవ్వడం గొప్ప విషయమని ప్రజలుభావిస్తుంటే దానిని కూడా విమర్శలు చేయడం బాబు అవివేకానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గ ప్రజలు అందరూ గమనిస్తున్నారే ఉన్నారన్నారు. అభివృద్ధిని చూసి ఓటువేస్తారే తప్ప కల్లబొల్లి మాటలు విని పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిన్నపోతుల హరిబాబు,పట్టణ అధ్యక్షులు కాగిత సుదీర్‌బాబు,మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,సీనియర్ నాయకులు పెరికల జోసప్,గవిని కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో నేడు,రేపు జాతీయ సదస్సు

బాపట్ల,ఏప్రిల్ 1,(ప్రభాతవార్త): బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఈ నెల 2,3వ తేదీలలో జాతీయ స్థాయి సదస్సు ను నిర్వహిస్తున్నట్లు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లాంఫామ్ గుంటూరు డీన్ ఎవి.రమణ తెలిపారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బాపట్ల వ్యవసాయ కళాశాల సౌజన్యంతో జాతీయ స్థాయి శాస్త్ర సాంకేతిక సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో నూతన సాంకేతిక పరిజ్ఞాన ఆవిష్కరణ దిశ,రైతుల ఆర్ధిక స్థితిగతుల పై రెండు రోజుల పాటు సదస్సు జరుగుతుందన్నారు. ఇటువంటి సదస్సు తొలిసారిగా 2017 18లో



విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టి వరుసగా తిరుపతి,బాపట్లలో నిర్వహిస్తున్నారన్నారు.ఈ జాతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలతో పాటు ,మధ్యప్రదేశ్,ఛత్తీస్‌ఘడ్,మహారాష్ట్ర ,కేరళ,తదితర రాష్ట్రాల నుంచి పిజి,పిహెచ్‌డి విద్యార్థులు పరిశోధనా పత్రాలు ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో నిపుణుల కమిటీల ద్వారా ఎంపిక కాబడి పరిశోధనలకు ప్రశంసాపత్రాలతో పాటు బహుకరణ కూడా జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే ఇటువంటి శాస్త్ర సాంకేతిక సదస్సులో చక్కని అవకాశం కల్పిస్తున్న విశ్వవిద్యాలయం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అన్నారు. ఈ పరిశోధనలన్నింటిని క్రోడీకరించి ఒక పుస్తక రూపంలో ప్రచురించటం జరుగుతుందన్నారు. ఆ పుస్తకాన్ని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వ్యవసాయ విద్య ,జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి అగర్వాల్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావు,ఫుడ్ అండ్ సైన్సు కళాశాల డీన్ ఏడుకొండలు,ఇంజనీరింగ్ కళాశాల డీన్ డిడి స్మిత్,సాయిరామ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను పరిశీలించిన ఆర్డీవో

పొదిలిటౌన్,ప్రభాతవార్త: పట్టణంలోని రేషన్ దుకాణాలను,రేషన్ సరఫరా చేసే వాహనాలను కనిగిరి ఆర్డీవో జాన్ ఎర్విన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజా పంపిణీ వ్యవస్థలో



ఎలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.పేదలకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని సూచించారు.ఆయన వెంట ఇన్‌చార్జి ఆర్ఐ కిలారి సుబాబరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలోచేరిక

పొదిలిటౌన్,ప్రభాతవార్త: టిడిపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురంలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఒంగోలు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి,మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో మండలంలోని ఉప్పలపాడు పంచాయతీలోని సీనియర్ వైకాపా నాయకులు ఉలవా గోపి తన అనుచరులైన 200 కుటుంబాలతో టీడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ సంధర్భంగా చంద్రబాబు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వావనించారు.పార్టీకోసం పనిచేసే కార్యకర్తలకు,నాయకులకు ఎప్పుడూ సమన్యాయం జరుగుతుందని ఉలవా గోపికి చంద్రబాబు హామీనిచ్చారు.

## మంచి చేసిన ప్రభుత్వానికి అండదండలు అందించండి

బల్లికురవ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : అద్దంకి నియోజకవర్గం పరిధిలో వైకాపా ఇన్‌చార్జి పానెం చిన్నహనిమిరెడ్డి ప్రచారం మరింతగా పెంచారు. సోమవారం మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో ఆయన గడపగడప ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయన ఈర్లగంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మల్లాయపాలెం అభయాంజనేయస్వామి వద్ద ప్రత్యేక పూజలు చేసినఅనంతరం ప్రచారం ప్రారంభించారు. ఈసందర భ్ంగా ఆయన గ్రామస్తులతో మమేకమవుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ప్రత్యేకంగా వాలంటీర్లపై కక్షకట్టి ఆవ్వా,తాతలకు పింఛన్లు అందకుండా చేసిన ఘనత తెదేపా కూటమికి దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల యుద్ధంలో పేద ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓట్లువ ఏయటానికి సిద్దంగా ఉండాలన్నారు. పొత్తులను, జిత్తులను, మోసాలను, అబద్దాలను, కుట్రలను ఎదుర్కునేందుకు పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ58 నెలల కాలంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, నేను చెప్పే విషయాలు ప్రతి ఇంటికి వెళ్ళి ఈమార్పులు గురించి చెప్పాలని కోరారు.చదువులను ప్రోత్స హించేందుకు అమ్మఒడి పథకాన్ని తీసుకువచ్చామని, నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, క్లాస్ రూమ్‌లతో ఐబి ఫ్యానల్, డిజిటల్ బోధనలు, ట్యాబులు, విదా ్యకానుకౌ కిట్లు, గోరుముద్ద తీసుకురావడంకాని మన ప్రభుత్వంలోనే జరిగిందన్నారు.ఇలాంటి పరిస్థితుల నుండి క్యాలిటీ చదువు అందించాలని, పిల్లల భవిష్యత్ మారాలని విద్యారంగంలో సంస్కరణలు తీసుకువచ్చిన ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమని పేర్కొన్నారు. మీ పిల్లల భవిష్యత్ కోసం యుద్ధం చేయటానికి ఓటుతో మీరంతా సిద్దమేనా అని హనిమిరెడ్డి ఓటర్లను ప్రశ్నించారు.జగనన్న చేదోడు, విద్యాదీవెన, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, అసరా, సున్నావడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబిసి నేస్తం పథకాలు ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన వైకాపా ప్రభుత్వం అన్నారు.ఐదేళ్ళ అమలు చేసిన పథకాలు చూసి అడుగుతున్న అక్కచెల్లెమ్మలను మీరందరు మీ సహోదరుడికి రాఖీ కట్ట ండి, మీ ప్రభుత్వానికి రక్షాబంధన్ కట్టండి అని కోరారు.ఈ కార్యక్రమంలో సర ్పంచులు జూపల్లి రాఘవరావు, మాదాల శ్రీమన్నారాయణ,దేవినేని కృష్ణ, కల్లి ప్రసాదరెడ్డి, కన్వీనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

బాపట్ల,ఏప్రిల్ 1,ప్రభాతవార్త: సాధారణ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈ నెల 18వ తేది నుంచి ప్రారభం అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం సాధాన ఏన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధాన ఎన్నికల నామినేషన్‌ప్రక్రియ ఏప్రియల్ 18వ తేదని ప్రారంబమై 25వ తేదితో ముగుస్తుందన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన 26వ తేదిన జరుగుతుందన్నారు.నామినేషన్ పత్రాల ఉపసంహారణ 29వ తేదిన

**నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు నిబంధనలు తప్పని సరిగా పాటించాలి**
**ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టాం**
**బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష**



ముగుస్తుందన్నారు.మే 13వ తేదిన సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయన్నారు.జూన్ 4వ తేదిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహాణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పై ఎన్నికల కమీషన్‌కు ప్రతిపాధనలు పంపంచడం జగిందన్నారు.జిల్లాలో 1510 పోలింగ్ కేంద్రాలో మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు 120 శాతం ఈవిఎం యంత్రాలు సిద్దంగా ఉంచామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్వీస్ ఓటర్లు,విదులలో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వినియోగించుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా అందిస్తామన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్ధులు ఏన్నికల నిభందనలు తప్పని సరిగా పాటించాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి జిల్లా కలెక్టర్ ఆర్‌వో వ్యవహరిస్తారన్నారు. ఈ నెల 18 నుంచి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్‌లు అందుబాటులోఉంచామన్నారు.

నామినేషన్ సమయంలో అభ్యర్ధులకు మూడు వాహనాలకే అనుమతి ఉందన్నారు. ఆర్‌వో కార్యాలయానికి 100 మీటర్ల వరకు వాహనా ల అనుమతి ఉందన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థితో పాటు మరో 4గురికి మాత్రమే లోపలికి వేళ్లే అనుమతి ఉందన్నారు. అభ్యర్ధి నాల్గు నామినేషన్ పత్రాలు వేయడానికి అవకాశంఉందన్నారు. అఫిడవిట్ ,ఓటు ధృవీకరణ పత్రం,పార్టీ బలపరిస్తే సంబందిత ధృవీకరణ పత్రాలు,బ్యాంకు ఖాతాలు నామినేషన్‌తో పాటు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అభ్యర్ధి పై ఏమైన క్రిమనల్ కలేసులు ఉంటే పత్రికలు చానల్స్ లో ముందస్తుగా ప్రకటనలు ఇవ్వాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయడానికి 9టీమ్‌ల చొప్పున 54 టీమ్‌లు జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఫ్లయింగ్ స్వాడ్ ,.సెక్టార్ అధికారుల టీమ్‌లు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయన్నారు.సీజర్ మేనేజ్‌మెంట్ కింద రూ.92లక్షల నగదు సీజ్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 58లక్షల విలువైన మద్యం కూడా సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్ధులు పత్రికలు,చానల్స్ లో ప్రచారాల కోరకు ఎంసి,ఎంసీ కమిటి వద్ద ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా ప్రచారాలు,యాడ్స్ ఇస్తే చర్యలు ఉంటాయన్నారు.

**ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు: జిల్లా ఎస్పీవకుల్ జిందాల్**

ఏన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీవకుల్ జిందాల్ తెలిపారు. సరైన అనుమతులు లేకుండా ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తు చర్యలు తీసుకుంటామన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత బ్యాంకు సెక్యూరిటి సిబ్బంది తప్ప ఎవ్వరూ అయుధాలు కల్గి ఉండరాదన్నారు. ఎవరికైనా ఆయుదాలు కల్గి ఉండినా ప్రదర్శించినా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 137 లైసెన్స్ తుపాకులు ఉన్నాయని వాటిలో 86 తుపాకులు స్వాదీనం చేసుకున్నామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏన్నికల నేపధ్యంలో పాత నేరుస్తులపై బైండోవర్ కేసులు విధించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రివిన్యూ అధికారి సత్తిబాబు పాల్గొన్నారు.

---

## దంత రక్షణ బాగుంటే ఆరోగ్యం బాగుంటుంది

పెద్దదోర్నాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : నోటీలో దంత రక్షణ బాగుంటే నోటి కుహరం కూడా బాగుండి ఆరోగ్యవంతంగా ఉంటారని పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ కళా సంధ్య అన్నారు. పెద్దదోర్నాల ప్రభుత్వ పీహెచ్‌సీ నందు వరల్డ్ హెల్త్ మంత్ ను పురస్కరించుకుని సోమవారం దంత వైద్యురాలు డాక్టర్ కళా సంధ్య ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు దంతరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆసుపత్రి ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వరి, ఆర్థోపెటిక్ డాక్టర్ వైద్య సంజీవ్, హెడ్ నర్సు, సూపర్‌వైజర్ ఇశ్రాయిల్, ఆరోగ్య మిత్రులు సంగటి మణికుమార్, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కాటంరాజు తిరునాళ్లలో పాల్గొన్న ఉగ్ర తనయుడు జయసింహారెడ్డి

హనుమంతునిపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : హనుమంతునిపాడు మండలం దాసరిపల్లి గ్రామంలో కాటంరాజు తిరునాళ్ల కార్యక్రమంలో పాల్గొని దేవుని దర్శనం చేసుకున్న మాజీ యెమ్మెల్యే, కనిగిరి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల టీడీపీ నాయకులు దాసరిపల్లి గ్రామ టీడీపీ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం

హనుమంతునిపాడు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : మండలంలోని వాలిచర్ల గ్రామంలో కనిగిరి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం శంఖారావం సూపర్‌సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కనిగిరి టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, పగడాల శ్రీరాములురెడ్డి, వాలిచర్ల టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆలా బసవయ్య, కూరాకు బాల నారాయణ, కూరాకు నాగేశ్వరరావు, విక్టర్, కత్తి సాల్మన్, మోజెస్ రవి, సాల్మన్, డేవిడ్, నాగు రాము, చెన్నయ్య, ఐజాక్, ఆదాం, చిన్న బుడ్డయ్య, మరియబాబు, నహిమన్, పీటర్, దిల్లు, కత్తి దానియేలు, షేక్ కాశీం వలి, షేక్ హుస్సేన్, షేక్ గుంటూరు భాష, రేళ్ళ చక్ర, కత్తి రవి, శామ్యూల్, రోజాస్, రత్తయ్య, దమ్ము ఏసేబు, కత్తి మోజస్, ఏసు, రోశయ్య, జొన్నలగడ్డ ఇశ్రాయెలు, జాషువా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగుంట, స్వామి గెలుపు కోసం కృషి చేస్తా

పొన్నలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్వామిని, ఎంపీగా శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని పల్లపోతు రమేష్ తెలిపారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ నుండి టీడీపీలో చేరిన పల్లపోతు రమేష్ నిన్న మార్కాపురంలో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి గెలిపించాలని కోరారు. తన తన మద్దతు దారులు త్వరలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మే లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామిని, ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని తెలిపారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
### - తహశీల్దార్ డానియేలు

వెలిగండ్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ డానియేలు అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న సర్వే నెంబరు 349/2లో గల ప్రభుత్వ భూమిని కొందరు రియల్టర్లు ఆక్రమించి ఆ భూమిని చదును చేసి పక్కనే ఉన్న తమ భూమితో పాటు ప్రభుత్వ భూమిలో సైతం లేఅవుట్లు వేసి అమ్మేందుకు గతంలో ప్రయత్నించడంతో స్థానిక ప్రజలు ఓ ప్రజా ప్రతినిధి సహకారంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సదరు వెంచర్లో మండల రెవెన్యూ యంత్రాంగం సర్వే నిర్వహించి ప్రభుత్వ



భూమిని స్వాధీనం చేసుకొని బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో కొంత కాలం మౌనంగా ఉన్న రియల్టర్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అధికారులందరూ ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా ఉండటం గమణించి ఆదివారం సాయంత్రం జనసంచారం లేని సమయంలో అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి తిరిగి ఆ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది సదరు స్థలంలోకి చేరుకునే లోపు రియల్టర్లు అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో సోమవారం తహశీల్దార్ తిరిగి సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చేశారు. వీరి వెంట ఎస్సై శివ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఏల్చూరు, చవటిపాలెం గ్రామాల్లో వలంటరీ పోస్టులకు స్వచ్ఛంద రాజీనామాలు

అద్దంకి రూరల్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త,మానమ్మకం జగన్, మా భవిష్యత్ జగన్ ,మాకు సమాజంలో వాలంటీర్ గా గౌరవం దక్కించింది జగన్ మేము ప్రతి నెలా గడప గడపకు వెళ్లి అవ్వా తాతలకు పించను సొమ్ములు అందజేసే సమయంలో పెద్దల మొఖంలో చిరునవ్వులు, మాకు దీవెనలు గా భావించి మేము గౌరవ వేతనానికే ఇనాళ్లు గౌరవంగా గ్రామాల్లో మా ఇళ్ల మధ్యలో అందిరిలో ఒకరిలా కుటుంభ సభ్యుల్లా పనిచేశాం ఇప్పుడు దుష్ట శక్తులు ఏకమై మా సేవలు అడ్డుకున్నాయి మేము సేవలందిస్తే జగనన్నకు ఓట్లు అడిగినట్లంట ఐనా సరే మా జగనన్న ఎన్నికల్లో మళ్ళీ విజయమే మాలక్ష్యం జగనన్న కోసం మేం ఎందాకైనా .జగనన్నకు తోడుగా అద్దంకిలో పానెం చిన్న హనిమిరెడ్డికి అండగా నిలుస్తాం ....అంటూ వాలంటీర్లు తమ వాలంటీర్ పదవులను తృణ ప్రాయంగా రాజీనామాలు చేసి జగన్నకు బహిరంగంగా ఓట్లు వేయించేందుకు తమ సమయం కేటాయిస్తాం జగనన్నను మళ్లీ అదికారంలోకి తెచ్చుకుంటాం ....జూన్ నెలలో మళ్ళీ మేమే వాలంటీర్లుగా వస్తాం అందరికి సేవలు అందిస్తాం అంటున్నారు గ్రామ వాలంటీర్లు.. సంతమాగులూరు మండలంలో ఏల్చూరు, చవటిపాలెం గ్రామాలలో జగనన్న కు తోడుగా అద్దంకి నియోజకవర్గంలో 'వైసీపీ' జెండా ఎగురవేసేందుకు 'హనుమన్న'కు అండగా మేం ఎందాకైనా అంటూ సోమవారం సామూహిక వాలంటరీ పోస్టులకు రాజీనామాలకు శ్రీకారంచుట్టారు. ఏల్చూరు గ్రామంలో షేక్ మహమ్మద్ రఫీ తన వాలంటీర్ పదవికి రాజీనామా చేసి జగనన్నకు అండగా ఎందాకైనా అంటూ శ్రీకారంచుట్టగా చవటిపాలెంలో ఎం.పవన్‌కుమార్,ఎం.వెంకటేశ్వర్లు, జి.అరవింద్,కెనాగరాణి, పి.లక్ష్మి, జి.సుబ్బారావు, టి.వెంకటేశ్వర్లు వీరితో పాటు మరో ముగ్గురు మొత్తం పదిమంది తమ వాలంటీర్ల పోస్టులకు మూకుమ్మడి రాజీనామా చేసి ఈ క్షణం నుండే మాకు సమాజంలో గౌరవం దక్కించిన మా జగనన్నకు తోడుగా ఎన్నికల కురుక్షేత్ర రణ రంగంలో కదం తొక్కుతామంటూ ముందుకు వచ్చారు. ఏల్చూరు రఫీ రాజీనామాతో పాటు తాము ఇప్పటివరకు అందించిన సేవల ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## -చెక్‌పోస్టు దగ్గర రూ.1,46,080 నగదు స్వాధీనం
### - ఎన్నికల అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు

దర్శి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : దర్శి రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు వారు ఏ విధమైన రాజకీయ కార్యకలాపాలు చేయవలెనన్నా ముందుగానే సువిధ పోర్టల్లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందిన తర్వాత మాత్రమే వారి వారి కార్యకలాపాలు నిర్వహించాలని తెలియజేశారు. అంతే కాక పోలీసు డిపార్టుమెంట్, ఎక్సైజ్ డిపార్టుమెంటు, సెబ్ అధికారులకు కూడా తగు ఆదేశాలు జారీ చేశారు. లిక్కర్ స్కేల్ పైన ,పూర్తి స్థాయి బెల్టు షాపుల నిర్మూలన కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఖచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉలనంఘనలు లేకుండా రాజకీయ పార్టీలు కార్యకలాపాలు నిర్వహించాలని వారి ప్రతి ఖర్చును పార్టు ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్ కమిటీ పరిశీలించి నివేదికలు జిల్లా ఎన్నికల అధికారి వారికి ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. అంతేకాక ముండ్లమూరు మండలం శంకరాపురం అంతర జిల్లా చెక్‌పోస్టు వద్ద తనిఖీలలో ఎటువంటి ఆధారాలు లేని రూ.1,46,080 ఫీల్ట్ సర్వేలెన్స్ టీమ్ వారు, పోలీసు సిబ్బంది పట్టుకున్నారు. వాటిని పంచనామా ద్వారా సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలకు పూర్తి ఆధారాలతో జిల్లా నోడల్ కమిటీ వద్దకు హాజరు కావాలని, సదరు డబ్బును, జిల్లా ట్రెజరీ వద్ద జమ చేయడం కోసం తగు ఆదేశాలు జారీ చేశారు.

## ఆంజనేయస్వామి తిరునాళ్ళలో వైసీపీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి

దర్శి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : దర్శి శ్రీ సువర్చలా సమేతా ప్రసన్నాంజనేయస్వామి 54వ వార్షికోత్స వ తిరునాళ్ల సందర్భంగా ప్రసన్నాంజనేయస్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్స న్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందిని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో క్షేమంగా ఉండాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

దర్శి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : దర్శి నియోజకవర్గంలోని వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినిలు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం దర్శి నియోజకవర్గంలోని సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సోషల్ మీడియాకి సంబంధించి ప్రతి ఒక్కరూ భాగా పనిచేయాలని మీ అందరికి అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

దర్శి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : జరగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అయిన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిల గెలుపుకు కృషి చేయాలని మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత్‌సాగర్‌లు కోరారు. సోమవారం దర్శిలోని కురిచేడు రోడ్డులో గల పీటీఎస్ కళ్యాణ మండపంలో దర్శి రూరల్, మండల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈనెల 4వ తేదీన నియోజకవర్గ అభ్యర్థి రానున్నారని, ఆ రోజు దర్శి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, క్లష్టర్ ఇన్‌ఛార్జీ నానబాల అంకయ్య, రూపినేని రామారావు, నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, వెంకటరామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేమంతా సిద్ధం సభకు పనులు ప్రారంభించిన చెవిరెడ్డి

పొదిలిటౌన్,ప్రభాతవార్త: ఈ నెల 7వ తేదీన మండలంలోని దొనకొండ అడ్డరోడ్డు వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించే మేమంతా సిద్దం సభకు వైకాపా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోమవారం కబ్బరికాయకొట్టి లాంచనంగా పనులు ప్రారంభించారు.మేమంతా సిద్దం బహిరంగ సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యంగా కలగకుండా చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎస్ఆర్ఎంలో ఎంటెక్ అడ్మిషన్లు ప్రారంభం

## --అడ్మిషన్ పొందినవారికి 100శాతం ఫీజు మినహాయింపు
## --ఏడాదికి రూ.72వేల వరకు స్టైఫండ్
## --పేరున్న కంపెనీల్లో ప్లేస్‌మెంట్స్

మంగళగిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఎంటెక్ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో అడిమ్మషన్లు ప్రారంభం అయ్యాయి. సృజనాత్మకత, పరిశోధనలను ప్రోత్సహించడమే లక్ష్యాలుగా 2023-24ఏడాదికి గాను ఎంటెక్ లో అడిమ్మషన్లు ప్రారంభించినట్లు యూనివర్సిటీ



అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య శివశంకర్ సోమవారం పేర్కొన్నారు. ఎంటెక్ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఉపకార వేతనం కింద 100శాతం ట్యూషన్ ఫీజు మినహాయింపుతోపాటు ఏడాదికి రూ.72వేల వరకూ స్టయిఫండ్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలైజేషన్లు ఉన్నాయని, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో వివిఎల్ఎస్ఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ స్పెషలైజేషన్లు, అదేవిధంగా మెకానికల్ ఇంజనీరింగ్‌లో థర్మల్ ఇంజనీరింగ్ మెటీరియల్స్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయని శివశంకర్ వివరించారు.

## ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సిపి అజెండా

మంగళగిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే వైసీపీ అజెండా అని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు. నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఆయన నగరంలోని మెయిన్‌బజార్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



వైసీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్ళి ఓట్లను అభ్యర్ధించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమం పథకాలను అందించిన ఘనత వైసీపి ప్రభుత్వానిదేనన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. మళ్ళీ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే మిగిలిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగన్మోహనరెడ్డి ని మళ్ళీ సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని మురుగుడు లావణ్యను ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత రాజకీయాలు దిగజారి ప్రశ్నార్ధకంగా మారాయి...

మంగళగిరి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : రాజకీయాలు దిగజారి పోతున్నాయని, ప్రజాస్వామ్యం ప్రశ్నార్ధకంగా మారిందని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరి నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసినమీడియా సమావేశంలో జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చట్టసభల్లో ప్రజా సమస్యలపై ప్రజా గొంతుకలు వినిపించాలంటే (8 పార్టీలు) కలసి ఏర్పడిన ఏపి యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి, గెలిపించాలని ఆ ఫ్రంట్ కన్వీనర్, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జెడి లక్ష్మీనారాయణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పేద ప్రజల అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కోసం నిజాయితీతో పనిచేస్తున్న ఏపి యునైటెడ్ ఫ్రంట్‌కు ఒక్క ఛాన్స్




ఇవ్వాలని జేడి లక్ష్మీనారాయణ ఓటర్లను కోరారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు షేక్ జలీల మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి అభివృద్ధి చేయలేదని వైసీపీ అధినేత రాజధాని లేకుండా రాష్ట్రాన్ని చేసి మూడు రాజధానులను కొత్త నాటకం మొదలుపెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని విమర్శించారు. రాష్ట్రాన్ని, మంగళగిరిని అభివృద్ధి చేయాలంటే ఏపి యునైటెడ్ ఫ్రంట్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఫ్రంట్ ఆధ్వర్యంలవో 175అసెంబ్లీ, 25స్థానాకు పోటీ చేస్తుందని ఆయా అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు, ఆల్ తెలుగు ప్రజాపార్టీ అధ్యక్షులు కటికల శివభాగ్యరావు పాల్గొన్నారు. మీడియా సమావేశం అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షేక్ జలీల్ ఎన్నికల ప్రచారాన్ని ఏపి యూనైటెడ్ ఫ్రంట్ నాయకులు ప్రారంభించారు.

## 'అవ్వతాతల సామాజిక పెన్షన్లకు అడ్డుపడటం హేయమైన చర్య'

గుంటూరు విద్య, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : అవ్వతాతలకు అందించే సామాజిక పెన్షన్లను చంద్రబాబు అడ్డుకోవడం అవివేకమని వైసీపీ నాయకులు బోరుగడ్డ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెన్షన్‌దారుల సంక్షేమం కోసం ఆలోచించి వాలంటీర్ల ద్వారా వారికి సేవలు అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే దానిపై కక్షపెంచుకున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి పెన్షన్లను నిలుపుదల చేయించడం హేయమైన చర్య అని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి కోర్టు కేసుల ద్వారా అడ్డుపడుతున్నారని ఇలాంటి కక్షపూరిత చర్యలకు రానున్న ఎన్నికల్లో ఓటుద్వారా బుద్ధి చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అనిల్‌కుమార్ తెలిపారు.

## కొండమోడు జంక్షన్‌లో ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలి

రాజుపాలెం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కొండమోడు జంక్షన్‌లో ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని స్దానికులు కోరుతున్నారు. మండలంలోని జంక్షన్ వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారిపై కారును లారీ ఓవర్‌టెక్ చేస్తూ ఢీ కొంది. దీంతో కారు



ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. కొండమోడు జంక్షన్‌లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు సైతం లేకపోవడంతో వాహనదారులు అధిక వేగంగా వెళ్తున్నారు. ప్రమాదాలు జరిగినా పట్టించుకునేవారు లేకుండా పోయారు. ప్రతి సందర్భంలోనూ స్థానికులు క్షతగాత్రులు అవుతున్నారు.

## బొల్లాపల్లి నుంచి 10 కుటుంబాలు వైకాపాలో చేరిక

వినుకొండ, ఏప్రిల్1, ప్రభాతవార్త: బొల్లాపల్లి గ్రామం నుంచి 10 కుటుంబాలు వైకాపాలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీలో చేరిన వారికి వైకాపా కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



కార్యక్రమంలో పలువురు వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయలు ప్రచారరథం ప్రారంభం

గురజాల, ఏప్రిల్ 1: ఉమ్మడి కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రచారరథంను పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద ఆపార్టీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల



లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. పార్లమెంట్ పరిధిలో శ్రీకృష్ణదేవరాయలు చేసిన అభివృద్ధి, ఉమ్మడి కూటమి విజయానంతరం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించనున్నారు.

## నేడు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

గురజాల, ఏప్రిల్ 1: పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల నియమావళి విషయంపై ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు ఈ సమావేశం నిర్వహిస్తామని, అన్ని రాజకీయ పార్టీల నేతలు హాజరుకావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



మాచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన సంఘటన వెల్దుర్తి మండలం మండాది బోడు వద్ద సోమవారం జరిగింది. మాచర్ల పట్టణంలోని చెంచుకాలనీకి చెందిన ఐదుగురు వ్యవసాయ కూలీలు వెల్దుర్తి మండలం మండాదిలో మిర్చి కోతలతో ఆటోలో బయలుదేరారు. మార్గ మధ్యంలోని మండాది బోడు వద్ద అడవి పంది రోడ్డుకు అడ్డంగా రావడంతో డ్రైవర్ తప్పించ ప్రయత్నంలో ఆటో బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో నారోజు నారాయణమ్మ (55) అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులు పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఓటమి భయంతోనే దాడులు : డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష ముఖ్యమంత్రులపై సీబీఐ, ఈడీ దాడులు చేయించి బలహీనపరచాలని చూస్తోందని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో



మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీపై ఆదాయపు శాఖను ఉసిగొల్పి పన్నులు మీద పన్నులు వేయిస్తూ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయిస్తూ నిర్వీర్యం చేయాలని చూస్తోందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రధాన అజెండా ఒకే దేశం ఒకే పార్టీ అనే నినాదం అమలు చేసేలా ప్రతిపక్షాలపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. బ్రిటీష్ పాలనకు బీజేపీ పాలనకు తేడా లేదన్నారు. ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బీజేపీ భారీగా మూల్యం చెల్లించక తప్పదన్నారు. కాంగ్రెస్‌పార్టీ, మిత్రపక్షాలు కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆయన వెంట సమన్వయ కమిటి సభ్యుడు షేక్ బాబు, వంగపాటి నాగరాజు తదితరులు ఉన్నారు.

## పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ ఉచిత శిక్షణ

మాచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యాన పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు మాచర్ల పట్టణంలో సోమవారం పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ ఉచిత శిక్షణను ప్రారంభించారు. పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల స్వామి వివేకానంద స్టూడెంట్ హోంలో ఈ శిక్షణను అందిస్తున్నారు. పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని గోవిందరెడ్డి కోరారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీ

మాచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని విత్తన దుకాణాలను సోమవారం వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయం వ్యవసాయ సహాయ సంచాలకులు మద్దిలేటి, ఏవో సురేష్‌రెడ్డిలు



తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆదీకృత విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన కొనుగోలు సమయంలో బిల్లును ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా వేసవి పత్తి సాగు చేయవద్దన్నారు. అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే డీలర్లు విక్రయించాలన్నారు. విత్తన వ్యాపారానికి సంబంధించిన అనుమతి పత్రాలు పొందిన తరువాతనే విత్తనాలు విక్రయించాలని సూచించారు.

## నామినేషన్ ప్రక్రియపై అధికారులకు అవగాహన



మాచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని అధికారులతో రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నామినేషన్ ప్రక్రియపై పలు సూచనలు చేశారు. అలాగే పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలపై వివరించారు. అప్రమత్తంగా, నిష్పక్షపాతంగా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

## టీడీపీ హయాంలో సకాలంలో పెన్షన్లు : బ్రహ్మారెడ్డి

మాచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: టీడీపీ హయాంలో పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల ద్వారా ప్రజలకు సకాలంలో పెన్షన్లు అందించామని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం ఉండవల్లిలో జిల్లా నేతలతో కలిసి సీఎస్ జవహర్‌రెడ్డిని కలిశారు. పింఛన్లు అందించేందుకు ట్రెజరీలో సరిపడా నగదు ఉందా లేదా అని ప్రశ్నించగా నగదు ఉందని,



సోమవారం సెలవు దినం కావడంతో మంగళవారం విత్‌డ్రా చేసి లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తామని సీఎస్ చెప్పినట్లు బ్రహ్మారెడ్డి తెలిపారు. అవ్వతాతలకు పెన్షన్ అందించే విషయంలో కోడి కత్తి డ్రామాలు, గొడ్డలి వేటు నటనలను ఆపాలన్నారు. ఈఐదేళ్లుగా పెన్షన్ అందించడంలేదని, ఎన్నో యేళ్లుగా పింఛన్ అందిస్తున్న విషయం గుర్తుంచు కోవాల న్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఒకటో తేదీన సెలవు వచ్చిన పుడు ముందు రోజే డబ్బులు విత్‌డ్రా చేసి పింఛన్ అందించిన సందర్భాలు ఉన్నా యన్నారు. ప్రజలు మీ నాటకాలను గమనిస్తూనే ఉన్నారని, ఆ నాటకాలకు తెరదించే సమయం ఆసన్నమైందని అన్నారు.

## బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పడదాం: యాగంటి

మాచర్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డికి మనమంతా బ్రహ్మరథం పడదామని టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలోని 19వ వార్డులో జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు.



రానున్న ఎన్నికల్లో నరసరావుపేట ఉమ్మడి అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిలను అత్యధిక మోజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బ్రహ్మారెడ్డి గెలుపుతోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమన్నారు. వారివురిని గెలిపించుకుంటే పల్నాడు ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. బావితరాల బంగారు భవిష్యత్‌కు ఉమ్మడి కూటమిని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, మాచర్ల వాసు, బీమవరపు శ్రీనివాసరావు, వజ్రం నాయక్, కంభంపాటి అనిల్‌కుమార్, మంజుల వెంకటేశ్వర్లు, మాదినేని శాంతి, ఓర్సు క్రాంతికుమార్, రాంబాబు, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసు కవాతు

దుర్గి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దుర్గి మండలంలో పలు గ్రామాల్లో సోమవారం పోలీసులు కవాతు నిర్వహించారు. కారంపూడి సి.ఐ చిన్నమల్లయ్య ఆధ్వర్యంలో దుర్గి ఎస్సై కోటయ్య స్పెషల్ పోలీసులతో ఆత్మకూరు, జంగమహేశ్వరపాడు,



శ్యాంరాజుపురం, ధర్మవరం గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ చిన్నమల్లయ్య మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలకు చోటు ఇవ్వవద్దన్నారు. ఎమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధికసాయం

కారంపూడి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండలంలోని ఒప్పిచర్ల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పల్చూరి కుమారి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ మాజీ సర్పంచ్ రామిదేని లక్ష్మీ ఆంజనేయులు మట్టి ఖర్చులకు కుమారి భర్త బాబుకు రూ.10 వేలు ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో వైకాపా నేతలు ఓగూరి రామయ్య, పాలకీర్తి నరేంద్ర, అనంతరామయ్య, శ్రీను మల్లికార్జునరావు, నర్రా వెంకటరావు, బందారు రాముడు, కోట బాబు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపాను వీడి వైకాపాలోకి వలసలు

కారంపూడి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు లబ్ధిపొంది ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీని వీడి కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన 15 కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తనపై నమ్మకంతో పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే పీఆర్కే అన్నారు. 2024 ఎన్నికల్లో కూడా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి



వస్తుందని, సంక్షేమ పథకాలు రెట్టింపు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల యూత్ కన్వీనరు చిలుకూరి చంద్రశేఖర్‌రెడ్డి, అంజి, బొంకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరరావు

కారంపూడి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కారంపూడి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన లంకా నాగేశ్వరరావు నియమితులయ్యారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు.



కార్యక్రమంలో వేంపోగు అచ్యుతరావు, అమరయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో శివలింగ ప్రతిష్ఠలో పాల్గొన్న కన్నా

సత్తెనపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురాంనగర్‌లో గల రామాలయం నందు శివలింగ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం వివాహ వేడుకలలో పాల్గొన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం రూరల్ మండలంలోని ధూళిపాళ్ళ గ్రామంలో నిమ్మగడ్డ వారి వివాహ వేడుకల్లో ఆయన పాల్గొనడం జరిగింది. నూతన వధూవరులు నరేష్ - పావనిలకు ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. కన్నా వెంట యువ నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు, డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, వివాహ పెద్దలు ఉన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి రూ.1.25 లక్షల రసికాడోట్రిల్ ప్యాకెట్లు

సత్తెనపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్యవైశ్య యువజన సంఘం సోమవారం రూ.1.25 లక్షల విలువైన రసికాడోట్రిల్ ప్యాకెట్లు అందజేసింది. యువజన సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పిడియాట్రిక్ రోగులలో డయేరియా చికిత్సలో ఈ ప్యాకెట్లను ఉపయోగిస్తారని జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లికార్జునరావు తెలియజేశారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ వేసవికాలంలో చిన్న పిల్లల్లో డయేరియా ఎక్కువగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ ఏవో భవాని, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.



2-4pg5.qxd:2-4pg5.qxd 01/01/01 6:31 AM Page 1



# ఎన్నికల సమయంలో ఎలాంటి రికవరీ చర్యలు చేయబోం..

## సుప్రీంకు సొలిసిటర్ జనరల్ స్పష్టీకరణ, కాంగ్రెస్ ఐటి నోటీసులపై విచారణ జులై4కు వాయిదా



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** కాంగ్రెస్ పార్టీకి జారీచేసిన ఐటి నోటీసులు, 3500కోట్ల పన్ను వసూళ్లకు సంబంధించి తాము ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. పన్ను బకాయిలు రికవరీకి కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి చర్యలుచేపట్టడంలేదని కోర్టుకు వివరించింది. దీనితో కోర్టు ఈ కేసును వచ్చే జులై 24వ తేదీ విచారిస్తామని వాయిదా వేసింది. కాంగ్రెస్ పార్టీ ఈ పన్ను డిమాండ్ నోటీసులపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆదాయపు పన్నుశాఖనుంచి నోటీసులు వచ్చాయని, పన్ను బకాయిలు సుమారు 3567 కోట్లవరకూ ఉంటాయని ఐటిశాఖ నోటీసుల్లో వెల్లడించిందని అది అవాస్తవమని వాదించింది. కేవలం బిజెపి పన్ను ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఆదాయపు పన్నుశాఖ చర్యలు ఇందుకు దోహదంచేస్తున్నాయని అన్నారు.ఎన్నికల్లో ఆర్థికంగా బలహీనంచేసేందుకు అనుగుణంగానే తమకు ఈ పన్ను బకాయిల నోటీసులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ వాదించింది. అంతకు ముందు పన్ను అధికారులు సుమారు 135 కోట్ల రూపాయలను పార్టీ ఖాతాలనుంచి విత్‌డ్రా చేసేసుకున్నారు. జస్టిస్ బివినాగరత్న ఆధ్వర్యంలోని బెంచ్‌పైకి వచ్చిన తర్వాత ఈకేసు విచారణలో సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వివరించారు. ఈ ఏడాది 20శాతం చెల్లించాలన్న ఆప్షన్ ఇచ్చామని, 135 కోట్లను ఇప్పటికే రికవరీ చేసామని, 1700 కోట్ల డిమాండ్ నోటీసులు తర్వాత జారీ చేస్తారన్నారు. అందువల్ల కేవలం 1700కోట్లకు సంబంధించి మాత్రమే ప్రస్తావనకు వస్తుందని అందువల్ల ఈ విచారణను ఎన్నికల తర్వాతకు వాయిదా వేయాలని కాంగ్రెస్ తరపున న్యాయవాది కోరారు. అప్పటివరకూ మేం ఎలాంటి చర్యలు కూడా తీసుకోబోమని సొలిసిటర్ జనరల్ కూడా స్పష్టం చేసారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ కేంద్రం ఇప్పటికే 135 కోట్లు వసూలు చేసిందని, ఆస్తులు జప్తుచేసిందని, అయితే కాంగ్రెస్ పార్టీ లాభదాయక సంస్థగా లేదని గుర్తించాలని, ఇది కేవలం ఒక రాజకీయ పార్టీమాత్రమేనని కోర్టుకు నివేదించారు. అధికారంలో ఉన్న బిజెపి కూడా పన్ను చట్టాలను ఉల్లంఘిస్తోందని, అయినా కూడా ఆదాయపు పన్నుశాఖ ఆ ఆపార్టీకి నోటీసులు ఇవ్వడంలేదని గుర్తు చేసారు. కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీ అయితే ప్రభుత్వం మారిన వెంటనే ఇలా ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించిన వ్యక్తులు సంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వీరికి గుణపాఠం తప్పదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న వ్యక్తులు సంస్థలు మళ్లీ ఇలాంటి చర్యలు చేపట్టకుండా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుంటామని అందుకు నాదీ గ్యారంటీ అని అన్నారు. సీనియర్‌పార్టీ నాయకులు జైరామ్‌రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఎన్నికల సమయంలో ఆర్థికంగా బలహీనపరచాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి ఐటి సంస్థలను ప్రయోగిస్తోందన్నారు. పార్టీ నాయకుడు ఢిల్లీ పిసిసి మాజీ అధ్యక్షుడు అజయ్ మాకెన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కావాలనే టార్గెట్ చేస్తున్నారన్నారు. 1993-94 కాలానికి సంబంధించి నోటీసులని చెపుతున్నారని, నాటి కాలంలో పార్టీ కోశాధికారిగా సీతారామ్‌కేసరి ఉన్నారన్నారు. బిజెపి అనుబంధ సంఘాలు, థర్డ్‌పార్టీలపై చేసిన అవాంఛిత దాడులతో ఇలాంటి ఉత్తర్వులు వస్తున్నాయని, అంతేకాకుండా ఐటి శాఖ సైతం హైకమాండ్ ఆదేశాలను తూచా పాటిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తోందన్నారు. అయినా న్యాయం తమవైపే ఉంటుందని, ఎన్నికల తర్వాతకూడా ఇదే అంశంపై పోరాటం చేస్తామని మాకెన్ అన్నారు.

# తన సహచరులను కూడా మభ్యపెడుతున్న కేజ్రీవాల్

## రిమాండ్‌రిపోర్టు బయటికి రావడంతో ధ్వజమెత్తుతున్న బిజెపి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ కీలక నిందితుడని ఆప్ తన సహచరులను కూడా గందరగోళంలోనికి నెడుతూ మరో ఇద్దరిని కూడా అరెస్టుచేయవచ్చన్న సందేహాలను లేవనెత్తుతూ అందరినీ అయోమయానికి గురి చేస్తున్నారని భారతీయ జనతాపార్టీ నాయకులు ధ్వజమెత్తారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులోకేజ్రీవాల్ తప్పించుకునే సమాధానాలిస్తూ సమాచారం మొత్తం దాటవేస్తున్నారని, ఈ కుంభకోణంలో విచారణకు సంబంధించి పక్కదారి పట్టించేయత్నాలుచేస్తున్నారని ఆరోపించింది. ఈడీ అధికారులు ముఖ్యమంత్రిని మరో 15 రోజులపాటు రిమాండ్‌కు కోరుతున్నారు. అయితే ఈ విజ్ఞప్తిని మంజూరుచేసింది. ఏప్రిల్ 15వ తేదీ మళ్లీ తీహార్‌జైలుకు పంపించాలని ఆదేశాలు కూడా జారీచేసింది. ఈ కేసులో సంబంధం ఉన్న విజయ్‌నాయర్ ఢిల్లీ మంత్రులు అతిషి, సౌరభ్‌భరద్వాజ్‌లకు రిపోర్టుచేస్తారని తనకు కాదని, తాను నాయర్‌తో మాట్లాడినట్లు చెపుతున్న ఈడి వాదనలు కేవలం అతితక్కువ మాత్రమేనని అన్నారు. అయితే ఈడీ అధికారులు ఇందుకు సంబంధించి నాయర్ వాంగ్మూలాలను ప్రస్తావించారు.

కేబినెట్‌మంత్రికి కేటాయించిన బంగ్లాలో తను బసచేసానని, కేజ్రీవాల్ కార్యాలయంనుంచే పనిచేసినట్లు చెప్పారు. అరవింద్‌కేజ్రీవాల్ మాత్రం నాయర్ అతిషి, సౌరభ్ భరద్వాజ్‌లకు రిపోర్టు చేసేవా డన్నారు. ఢిల్లీప్రభుత్వ మద్యం పాలసీ పరిస్థితి మరింతగా స్పష్టత వస్తున్నదని అన్నారు. రానురాను చూస్తుంటే కేజ్రీవాల్ రాజీనామాచేసి కొత్త రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా కనిపిస్తోందని బిజెపి ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. గుప్తాను ఒక సీనియర్ నాయకుడిగా తాను తొలిసారి చూసానని ఈకుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై చేసిన వ్యాఖ్యల తర్వాత అతడిని పక్కనపెట్టినట్లు ఈడీ ఆరోపించింది. రాజ్యాంగబద్ధంగా నైతిక విలువలు పాటించి కేజ్రీవాల్ ఇప్పటికైనా రాజీనామా చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. అవినీతికేసుల్లో ఉన్నట్లు ఆధారాలున్న వెంటనే బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ నైతిక విలువలు పాటించి రాజీనామా చేసారని, రాజీనామా చేసిన తర్వాతనే ఆయన జైలుకు వెళ్లారని బిజెపి నేత గుర్తుచేసారు.

అయితే కేజ్రీవాల్ మాత్రం ఇప్పటికీ రాజీనామా చేయలేదన్నారు. ఈడీ రిమాండ్ కాపీ బహిరంగం అయినప్పటినుంచి బిజెపి కేజ్రీవాల్‌పై ధ్వజమెత్తుతోంది. ఇదిలా ఉంటే తీహార్‌నెంబర్2 జైలులో కేజ్రీవాల్ రానున్న రెండువారాలు గడపాల్సి ఉంటుంది. మాజీ డిప్యూటి సిఎం మనీష్‌సి సోడియా, మాజీ ఆరోగ్యమంత్రి సత్యేందర్‌జైన్, రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ తదితరులు కూడా ఇదే జైలులో ఉన్నారు. ఇదే స్కామ్‌లో వారిని కూడా ఈడీ అధికారులు అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే.

# తీహార్ జైలుకు కేజ్రీవాల్: 15 రోజుల జ్యూడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం విదితమే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా, తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో సిఎంను కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. 'విచారణకు సిఎం సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటి వరకూ జ్యుడిషియల్ కస్టడీ విధించాలి' అని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు సోమవారమే ఆయనను జైలుకు తరలించారు. కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ, 'ప్రధాని మోడీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదు' అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టై తిహార్ జైల్లో ఉన్న విషయం విదితమే.

**జైలులో కేజ్రీవాల్ దినచర్య**

తీహార్ జైల్లో ఇతర ఖైదీలతో పాటు కేజ్రీవాల్ దినచర్య సూర్యోదయం నుంచి ప్రారంభమవుతుంది. ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకు ఆయన లేవనున్నారు. అల్పాహారంగా టీ, కొన్ని బ్రెడ్ ఇవ్వనున్నారు. స్నానం చేసిన తర్వాత ఒకవేళ విచారణ ఉంటే కేజ్రీవాల్ కోర్టుకు హాజరు అవుతారు. లేదా తన న్యాయ బృందంతో సమావేశమవుతారు. ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్య భోజనం అందించనున్నారు. లంచ్‌లోకి అయిదు రోటీలు లేదా అన్నంతో పాటు పప్పు, మరో కూర ఇవ్వనున్నారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 3 గంటల వరకు కేజ్రీవాల్ తన సెల్లోకి ఉండనున్నారు. 3:30కు కప్పు టీ, రెండు బిస్కెట్లు స్నాక్స్ కింద తీసుకుంటారు. సాయంత్రం 4 గంటలకు తమ న్యాయవాదులను కలుసుకునే వెసులుబాటు ఉంది. అదే విధంగా సాయంత్రం 5.30 గంటలకే రాత్రి భోజనం అందించనున్నారు. ఆ తర్వాత రాత్రి 7 గంటలకు మళ్లీ తన సెల్‌లోకి వెళ్లనున్నారు. జైలు కార్యకలాపాల సమయంలో తప్ప కేజ్రీవాల్ టెలివిజన్ చూసే వెసులుబాటు కల్పించారు. వార్తలు, వినోదం, క్రీడలతో సహా 18నుంచి 20 ఛానళ్లు చూసేందుకు అనుమతి ఉంది. వైద్యులు, వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు. కేజ్రీవాల్‌కు డయాబెటిస్ ఉండడం వల్ల ఆయనకు రోజు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయనున్నారు వైద్యులు. అంతేకాకుండా సిఎం అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తనకు ప్రత్యేక ఆహారం అందచేయాలని ఆయన న్యాయవాది కోరారు. కేజ్రీవాల్‌కు వారానికి రెండు సార్లు కుటుంబ సభ్యులను కలుసుకోవచ్చు. అయితే జైలు అధికారుల వద్ద వారి పేర్లు తప్పనిసరిగా లిస్ట్ చేసి ఉండాలి.కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కేసులో ప్రధాన నిందితుడిగా ఢిల్లీ సిఎం ఈడీ నుంచి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో విచారణ కోసం రావాలంటూ తొమ్మిది సార్లు ఈడీ ఆయనకు సమన్లు జారీచేసింది. ఊరట కోసం కేజ్రీవాల్ కోర్టులను ఆశ్రయించినా లాభం లేకపోయింది.

# జల్పాయిగురి తుఫానుకు 8 మంది మృతి

## 200 మందికిపైగా గాయాలు, వందలాది ఇళ్లు నేలమట్టం






**జల్పాయిగురి(బెంగాల్), ఏప్రిల్ 1:** ఎన్నికలవేళ పశ్చిమబెంగాల్‌లో రాజకీయాలు వేడెక్కితే మరోపక్క ప్రజలపై ప్రకృతికూడా పగబట్టింది. జల్పాయిగురి పట్టణం, పరిసరప్రాంతాలు ఒక్కసారిగా భారీ తుపానుకు గురికావడంతో ఎనిమిదిమంది మృతిచెందగా 200 మందికిపైగా నిరాశ్రయులయ్యారు. తుపానుధాటికి ఇళ్లుకూలిపోయాయి. తీవ్ర గాయాలతో అనేకమంది ఆసుపత్రులపాలయ్యారు. జల్పాయిగురితోపాటు మెయినాగురిలోకూడా తుపానుభీభత్సం సృష్టించింది. 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. అనేక ఇళ్లు ధ్వంసం అయ్యాయి. భారీవృక్షాలు నేలకొరిగాయి, విద్యుత్‌స్తంభాలు కూలిపోయి ట్రాఫిక్‌కు విపరీతమైన ఆటంకాలు సృష్టించాయి. తుపాను తగ్గిన వెంటనే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ టిఎంసి నాయకులతో కలిసి జల్‌పాయిగురి వైద్యకళాశాల ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బిజెపి నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ సహాయక పనులను రాజకీయం చేయకూడదని, సర్వం కోల్పోయిన వారికి తక్షణ సాయం అందాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజార్‌హట్, బార్నిష్, బాకాలి, జోర్పాక్డి, మాధబ్‌దంగా, సప్తిబారి ప్రాంతాలు ఎక్కువ నష్టపోయినట్లు తేలింది. అనేకెకరాల్లోని వ్యవసాయ భూములు పంటలు దెబ్బతిన్నాయి. గవర్నర్ సివి ఆనంద్‌బోస్ కూడా సోమవారం జల్పాయిగురి ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ తన ఎక్స్ ఖాతాలో తుపాను భీభత్సం పట్ల ఆందోళన వ్యక్తంచేసారు. బాధితులకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. తక్షణ వైద్యసాయం అందించాలని రాష్ట్రాన్ని కోరారు. ధూప్‌గురి ఎమ్మెల్యే నిర్మల్‌చంద్రరాయ్ మాట్లాడుతూ అనేకమంది గాయాలతో ఆసుపత్రుల్లో చేరారని చెప్పారు. రాజ్‌భవన్‌లో ఎలాంటి పరిస్థితిని అయినా అధిగమించేందుకు వీలుగా ప్రత్యేక అత్యవసర సెల్ ఏర్పాటుచేసామని రాజ్‌భవన్ ప్రకటన విడుదలచేసింది.

# యుపిపై గురి.. ఏకంగా 40 మంది స్టార్ క్యాంపెయినర్లు

**లక్నో, ఏప్రిల్ 1:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌పై కాంగ్రెస్ గురి పెట్టింది. ఇక్కడ ఎన్నికల కోసం ఏకంగా 40 మంద స్టార్ క్యాంపెయినర్లను రంగంలోకి దించుతోంది. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు సీనియర్ కేంద్ర, రాష్ట్ర నాయకులు, మూడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని దశల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు పార్టీ కోసం ర్యాలీలు, బహిరంగ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఉత్తరప్రదేశ్‌కు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జి అవినాష్ పాండే, రాష్ట్ర అధ్యక్షుడు అజయ్‌రాయ్, ఎమ్మెల్యే అరాధన మిశ్రా, రాష్ట్ర మాజీ స్పీకర్ సల్మాన్ ఖుర్షీద్, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు ఉన్నారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమర్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్‌బఘేల్, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీష్‌రావత్, రాజస్థాన్ మాజీ డిప్యూటీ సిఎం సచిల్ పైలట్ స్టార్ క్యాంపెయినర్లుగా ప్రసంగించనున్నారు. వీరితో పాటు రాజ్యసభ ఎంపి ప్రమోద్ తివారీ, రాజీవ్‌శుక్లా, ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి, దీపేంద్ర సింగ్ హుడా, రంజిత్ రంజన్, ప్రదీప్ జైన్ ఆదిత్య, నిర్మల్ ఖత్రీ రాజ్‌బబ్బర్, బ్రిజ్‌లాల్ ఖబ్రీ, అజయ్‌కుమార్ లల్లు, పీఎల్ పునియా, ఇమ్రాన్ మసూద్, మీమ్‌అఫ్జాద్ నదీమ్ జావేద్, సుప్రియాసింగ్, ధీరజ్ గుర్జార్, ప్రదీప్ నర్వాల్, తౌకీర్ ఆలం, రాజేశ్ తివారీ, సత్యన్నారాయణ పటేల్, నీలాన్షు చతుర్వేది, అల్కాలాంబా ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

# రాష్ట్రీయ లోక్‌దళ్‌కు జాతీయ ఉపాధ్యక్షుడి రాజీనామా

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 1:** రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీకి చెందిన షాహిద్ సిద్ధిఖీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి సైతం రాజీనామాచేసారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమిలో పార్టీని విలీనం చేయడం సుతరాము ఇష్టంలేని సిద్ధికి పార్టీ అధినేత విధానాలు నచ్చక వైదొలిగినట్లు చెపుతున్నారు. తాను తన కుటుంబం భారత్‌లోని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా నడిచామని, ఇపుడున్న పరిస్థితులు వేరని పార్టీ విధానాలు తనకు సరిపడక పోవడంవల్లనే వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా పార్టీలో తనకు పూర్తిగా సహకరించిన పార్టీ అధ్యక్షుడు జయంత్‌చౌదరి, ఇతర పార్టీ సహచరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొన్ని నెలల పాటు ప్రచారం జరిగిన తర్వాత జయంత్ చౌదరి ఎన్డీయే కూటమిలోచేరారు.



తన తాత మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌కు భారత్‌రత్న పురస్కారం లభించిన తర్వాతనే ఆయన ఎన్డీయే కూటమిలో చేరు తున్నట్లు ప్రకటించారు. పశ్చిమ యూపిలో పట్టుకోసం బిజెపి మరింతగా కృషిచేస్తోంది. 370 సీట్లు పార్టీగుర్తుపైనా, మరో 30 సీట్లు కూటమి మిత్రపక్షాలనుంచి గెలవాలన్న లక్ష్యంతో ఉంది. అందుకోసం జాట్ ఓటుబ్యాంకుకోసం ఆర్‌ఎల్డీకి మంచి బేస్ ఉన్నందున ఎన్డీయే తనవైపునకు తిప్పుకుంది. 2014లో బిజెపి 27 స్థానాల్లో 24 స్థానాలు పశ్చిమయూపినుంచి రాబట్టుకుంది. 2019లో 19స్థానాలకు తగ్గాయి. ఎస్పీబిఎస్పీ ఆధ్వర్యంలో గట్టిపోటీ రావడంతో ఎనిమిదిస్థానాలు వాటికి వెళ్లిపోయాయి. ఇపుడు ఆర్ఎల్డీనుంచి జాతీయ ఉపాధ్యక్షుడు కూడా వెళ్లి పోతుండటంతో పార్టీకి కొంతమేర విఘాతం కలు గుతుందని విధిగా చెప్పవచ్చు.

# లిబియా ప్రధాని నివాసంపై రాకెట్ గ్రెనేడ్ దాడి



**ట్రిపోలి, ఏప్రిల్ 1:** లిబియాలో ఎన్నికల నిర్వహణ జరిగే వరకు అధికారం నుంచి తప్పుకొనేది లేదని ప్రధాని అబ్దుల్ హమీద్ అల్-దబేబా తేల్చి చెప్పారు. ఈ తరుణంలో ఆయన నివాసంపై ఆదివారం గ్రనేడ్ దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని ఓ మంత్రి వెల్లడించారు. భవనం స్వల్పంగా ధ్వంసమైనట్లు చెప్పారు. ప్రధాని ఇంటికి సమీపంలో పెద్ద పేలుడు శబ్దాలు వినిపించినట్లు పరిసర ప్రాంతాల్లో ఉన్న పౌరులు చెప్పినట్లు రాయిటర్స్ తెలిపింది. వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలను మోహరించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 2011 నుంచి లిబియాలో శాంతి భద్రతల సమస్యలు కొనసాగుతున్నాయి. పాలనపై పట్టుకోసం 2014లో తూర్పు, పశ్చిమ కింద వైరివర్గాలు ఏర్పడి ఎవరికి వారు సొంతంగా పాలనను కొనసాగిస్తున్నాయి. 2021లో అబ్దుల్ హమీద్ అల్-దబేబా నేతృత్వంలోని నేషనల్ యూనిటీ ప్రభుత్వాన్ని ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసింది. కానీ, ఆ యేడాది చివరికల్లా తూర్పు ప్రాంతంలోని పార్లమెంట్ దీన్ని అధికారికంగా గుర్తించడానికి నిరాకరించింది. జాతీయ స్థాయి ఎన్నికల నిర్వహణకు చేసిన ప్రయత్నం ఫలించకపోవడమే దీనికి కారణం. దీంతో అప్పటి నుంచి రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికల నిర్వహణను సజావుగా చేపట్టేలా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దేశంలోని ముగ్గురు కీలక నేతలు మార్చి ఆరంభంలో అంగీకరించారు. కానీ, ప్రధాని మాత్రం ఎన్నికలు జరిగే వరకు పదవి నుంచి తప్పుకునేది లేదని తేల్చి చెప్పారు.

# కచ్చాతీవులు సరే...చైనా ఆక్రమించిన భూభాగం మాటేమిటి?

## ప్రధాని మోడీపై ధ్వజమెత్తిన కేంద్రమాజీమంత్రి చిదంబరం

**శివగంగ, ఏప్రిల్ 1:** భారత్ పరిధిలో ఉన్న కచ్చాతీవులను అప్పనంగా శ్రీలంకకు కట్టబెట్టేసారని పదేపదే ప్రస్తావన చేస్తున్న ప్రధానిమోడీ సరిహద్దుల్లో చైనా చొరబాట్లపై నోరు మెదపరెందుకని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం ప్రశ్నించారు. భారత భూభాగంలో చైనా ఆక్రమణలపై ఏం చర్యలు తీసుకున్నారని చిదంబరం ప్రశ్నించారు. కొన్ని లక్షలమంది తమిళుల జీవితాలను రక్షించేందుకే ఆనాటిపరిస్థితులకు లోబడి కచ్చతీవులను శ్రీలంకకు ఆనాడు అప్పగించారని అదేదో భారీ ఉపద్రవం, కుంభకోణం జరిగిందంటూ గడచిన కొన్నిరోజులుగా పెద్ద దుమారం రేపుతున్నారని చిదంబరం ఎద్దేవా చేసారు. 1974లో శ్రీలంకతో సెటిల్మెంట్ జరిగిన అంశాన్ని ఇపుడు కావాలనే ఎన్డీయే కూటమి ప్రస్తావిస్తోందని, ఆనాటి చర్యలవల్లనే లక్షలమంది తమిళులను పరిరక్షించగలిగామని ఆయన అన్నారు. 1.9 చదరపు కిలోమీటర్ల నిడివి ఉన్న అతిచిన్న ద్వీపమని కచ్చతీవుల్లో కేవలం చేపల వేట మాత్రమే జరుగుతుందని,జనసంచారం ఉండదని ఆయన గుర్తుచేసారు. అందుకు ప్రతిగా ఆరు లక్షలమంది తమిళులను భారత్‌కు వచ్చేందుకు అనుమతించిందని, వారంతా ఇక్కడకు వచ్చారని, వారి కుటుంబాలు వచ్చాయని, వారికి పూర్తి స్వేచ్ఛ ఉందని స్వేఛ్ఛావాయువులు పీలుస్తున్నారని అన్నారు. వారి పిల్లలు, మనవలు మనవరాళ్లుకూడా ఇక్కడ ఉన్నారన్నారు. 50 ఏళ్లక్రితమే ఈ అంశం ముగిసిపోయిందని అన్నారు. రెండువేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా దళాలు ఆక్రమిస్తే పట్టించుకోని ప్రధాని మోడీ కచ్చా తీవులు ఎందుకు ప్రస్తావిస్తున్నారని, చొరబాట్లను పక్కదారి పట్టించేందుకే ఈ అంశం లేవనెత్తి తన అసమర్థతను మరోసారి చాటి చెప్పారన్నారు. లడక్ ఎంపి జామ్యాంగ్‌త్సేరింగ్ నాంగ్యాల్ మాట్లాడుతూ భారత్ చైనాతో ఇప్పటివరకూ 21 సార్లు చర్చలు జరిపిందని అన్నారు. చొరబాట్లు, ఆక్రమణలు యధేచ్ఛగా జరుగుతున్నా ప్రధాని మాత్రం భారత భూభాగంలో చైనా దళాలు లేవని, భారత భూభాగం ఎక్కడా చైనా ఆక్రమణలో లేదని బుకాయిస్తున్నారని చిదంబరం మరోసారి స్పష్టం చేసారు. అందుకు ప్రతిగా ప్రధాని మోడీ బహిరంగంగానే చైనాకు క్లీన్‌చిట్ ఇచ్చారని, అందువల్లనే ఇపుడు చైనా మీడియా భారతప్రధాని తమదేశానికి క్లీన్‌చిట్ ఇచ్చారని పొగుడుతున్నాయని అన్నారు.గడచిన రెండు మూడేళ్లుగా ఏం జరుగుతున్నదో ప్రధానికి తెలియదా, పరస్పర చర్చలు సంప్రదింపుల ద్వారానే 1974లో అంటే 50 ఏళ్ల క్రితం కచ్చతీవుల సమస్యను పరిష్కరించామని ఇపుడు రెండువేల కిలోమీటర్లు విస్తరించిన చైనా ప్రాబల్యంపై ఏంచెపుతారని చిదంబరం మోడీకి సూటి ప్రశ్నలు వేసారు.



# అరుణాచల్‌లో మరో 30 ప్రాంతాలకు మళ్లీ కొత్త పేర్లు పెట్టిన చైనా



**చైనా, ఏప్రిల్ 1:** భారత్‌తో వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ వితండవాదం చేస్తున్న డ్రాగన్, మరోసారి అక్కడి ప్రాంతాలకు అధికారికంగా పేర్లు పెట్టింది. ఈ మేరకు చైనా పౌర వ్యవహారాల శాఖ ఇటీవల ఈ కొత్త పేర్లను విడుదల చేసినట్లు ఆ దేశ అధికారిక కథనం వెల్లడించింది. అరుణాచల్‌లోని 30 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లను పెట్టినట్లు తెలుస్తోంది. వీటిల్లో 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, కొత్త భూభాగం ఉన్నాయని సదరు కథనం పేర్కొంది. ఆ పేర్ల ఏంటనే దానిపై స్పష్టత లేనప్పటికీ, చైనీస్ క్యారెక్టర్లు, టిబెటన్, పిన్‌యిన్ భాషల్లో వీటిని పెట్టినట్లు సమాచారం. చైనా కేబినెట్ నిర్ణయం మేరకు 'జాంగ్‌నన్‌లోని భూభాగాల' పేరుతో కొత్త జాబితాను ఆ దేశం విడుదల చేసింది. మే 1వ తేదీ నుంచి కొత్త పేర్లు అమల్లోకి రానున్నట్లు కూడా తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమని చాలా యేళ్లుగా వాదిస్తున్న చైనా, ఆ ప్రాంతాన్ని 'జాంగ్‌నన్' అని పిలుస్తోంది. అక్కడి ప్రాంతాలకు డ్రాగన్ ఇలా పేర్లు పెట్టడం ఇదిఇ నాలుగోసారి కావడం విశేషం. 2017లో తొలిసారిగా ఆ రాష్ట్రంలో 6 ప్రాంతాలకు చైనీస్ పేర్లను విడుదలచేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లు పెట్టింది. ఇక గతేడాది ఏప్రిల్‌లో 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, రోమన్ అక్షరాలతో కూడిన పిన్‌యిన్ భాషల్లో అధికారిక పేర్లను ఖరారు చేసింది. చైనా తీరును గతంలోనే భారత్ పలుమార్లు ఖండించింది. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని, నిజాన్ని మార్చలేరని స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ తమ దేశ అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, ఇటీవల ఆ రాష్ట్రంలో మోడీ పర్యటనను బీజింగ్ ఖండించిన విషయం విదితమే.

# అమెరికా అధ్యక్షుడి 'ఎయిర్‌ఫోర్స్ వన్'లో వరుస చోరీలు..

**వాషింగ్టన్, ఏప్రిల్ 1:** ప్రపంచంలోనే అత్యంత భద్రత మధ్య ఉండే వ్యక్తి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్. అలాంటి వ్యక్తి ఉపయోగించే 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానంలో వరుస చోరీలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని ఇటీవల గుర్తించిన భద్రతా సిబ్బంది హస్తలాఘవం ప్రదర్శిస్తున్న సదరు వ్యక్తులను హెచ్చరించారు. కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడి అధికారిక పర్యనటల్లో భాగంగా కొందరు మీడియా కరస్పాండెంట్లను తనతో పాటు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తీసుకెళతారు. ఈ సమయంలో సదరు సిబ్బంది ఆ విమానంలోని విస్కీ, వైన్ గ్లాసులు ఇలా ఒకటేమిటీ శ్వేతసౌధం చిహ్నం ఉన్న వస్తువులను వారి బ్యాగ్‌ల్లో సర్దుకొంటున్నారు. ఆ తర్వాత విమానం దిగేస్తున్నారు. ఈ విషయాన్ని ది వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేల్లీ ఓడేనియల్ (ఎన్‌బిసి) తెలిపారు. ఇక ముందు అలాంటి చర్యలు మానుకోవాలని తోటి సభ్యులను ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణించామనే జ్ఞాపకం కోసం అక్కడి వస్తువులను చాలా కాలంగా మీడియా సిబ్బంది తీసుకెళ్లేవారు. ఈ అంశాన్ని



ఉద్దేశించి కెల్లీ మాట్లాడుతూ మీరు ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణించారని ప్రజలు నమ్మాలంటే ఆ వస్తువులను తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఆ విమానంలో మీరు ఉన్న చిత్రాన్ని మా సిబ్బంది మీకు మెయిల్ చేస్తారని పేర్కొన్నారు.

ఇటీవల ఫిబ్రవరి 5న శ్వేతసౌధం ట్రావెల్ ఆఫీస్ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కొంత సామగ్రి కనిపించడం లేదని గుర్తించింది. వీటిల్లో ఓ పిల్లోకేస్ కూడా ఉంది. దీంతో సిబ్బంది ఆ సమయంలో అధ్యక్షుడి పర్యటనకు వెళ్లిన మీడియా ప్రతినిధులకు ఒక ఇ-మెయిల్ పంపారు.దీంతో ఒకరు పిల్లోకేస్‌ను వాపస్ ఇచ్చారు. దానిని సైలెంట్‌గా తీసుకెళ్లి పెన్సిల్వేనియా అవెన్యూ సమీపంలోని ఆండ్రూ జాక్సన్ విగ్రహం వద్ద సిబ్బందికి అప్పగించారు. ఈ ఘటనపై శ్వేతసౌధం అధికారులు మాట్లా డుతూ మీడియా సిబ్బందిని ఇబ్బందిపెట్టడం తమ ఉద్దేశం కాదని, ఆ తస్కరణలు ఆపటమే లక్ష్యమని వెల్లడించారు.

# రాహుల్‌గాంధీపై ఇసికి బిజెపి ఫిర్యాదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎన్నికల కమిషన్‌కు సోమవారం బిజెపి ఫిర్యాదు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో అధికార పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని, ఎన్నికలను బిజెపి రిగ్గింగ్ చేస్తోందని రాహుల్ ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి ర్యాలీలో ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధుల బృందం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. అనంతరం పూరీ మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇవిఎంలపైనా, ఎన్నికల కమిషన్ విశ్వసనీయతపైనా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘంలో తన మనుషులను పెట్టిందని ఆరోపించారు. రాహుల్ పదేపదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందుకుగాను ప్రస్తుత ఎన్నికల్లో అతడి ప్రచారంపై ఆంక్షలు విధించాలి అని పూరీ డిమాండ్ చేశారు.

2-4pg6exHMNWJQE.qxd:2-4pg6exHMNWJQE.qxd 01/01/01 7:11 AM Page 1



# మున్సిపాలిటీలో ఫర్నీచర్ ధ్వంసం చేసిన కాంట్రాక్టర్లు

## - పెండింగ్ బిల్లులు చెల్లించలేదని ఆగ్రహం



అద్దాలను, ఫర్నీచర్‌ను ధ్వంసం కాంట్రాక్టర్లు

**హిందూపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు ఇంకా క్లియర్ చేయలేదని ఆగ్రహం వ్యక్తంన చేస్తూ మున్సిపల్ కాంట్రాక్టర్లు వీరంగం సృష్టించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంకు సోమవారం కాంట్రాక్టర్లు వైసి ప్రభాకర్, బాలాజీ, తౌసిఫ్ తదితరులు వచ్చారు. మార్చి 31వతేదీ అయిపోయినప్పటికి తమకు రావాల్సిన దాదాపు 2 కోట్ల రూపాయల బిల్లులు ఎందుకు ఇవ్వలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. సిఎఫ్ ఎంఎస్ విధానం ద్వారా స్థానిక కార్యాలయం నుండి బిల్లులను పాస్ చేసి పంపామని ప్రస్తుతం అనంతపురంలోని ఆడిట్ విభాగంలో పెండింగ్‌లో వుందని కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి వివరించే ప్రయత్నంచేశారు. మిగిలిన అన్ని మున్సిపాలిటీల్లో బిల్లులు క్లియర్ అయినప్పటికి ఇక్కడ మాత్రం ఎందుకు రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అకౌంట్స్ విభాగానికి వెళ్లారు. అక్కడి టేబుల్‌పై వున్న అద్దాలను, ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి నిరసన వ్యక్తం చేశారు. పది రూపాయల వడ్డీకి అప్పు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేశామని, ఇప్పుడు బిల్లులు పెండింగ్ పెడితే మా పరిస్థితి ఏంటని వారు మీడియాతో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో వేరే పార్టీ అధికారంలోకి వస్తే బిల్లులు క్లియర్ అవుతాయో లేదో అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కమీషనర్ మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం జరిగిందని అయితే వాటిలో ఇంకా 1.24 కోట్లకు సంబంధించి బిల్లులను తాము ఇక్కడి నుండి పాస్ చేసి ఆడిట్ విభాగానికి పంపడం జరిగిందన్నారు. అడిట్‌లో పని చేసే ముగ్గురు అధికారులను ఉన్నతాధికారులు ఇటీవల ఎన్నికల విధుల్లోకి తీసుకోవడంతో బిల్లులు పాస్ చేసే ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. కాగా కార్యాలయంలో కాంట్రాక్టర్లు దాడి చేసిన సంఘటనపై పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



# ట్యాంకర్ పేలి ఇద్దరు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గొల్లప్రోలు, ఏప్రియల్ 1, ప్రభాతవార్త :** శంఖవరం మండలం కత్తిపూడి గ్రామం రావికంపాడు రోడ్డు శివారులో ఆయిల్ ట్యాంక్ నిచ్చెనకి వెల్డింగ్ చేస్తుండగా ట్యాంకర్ పేలి ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. కత్తిపూడి గ్రామానికి చెందిన బూరా శామ్యూల్ అనే వ్యక్తి ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ట్యాంకర్ వెనుక భాగంలో నిచ్చెన ఊడిపోవడంతో వెల్డింగ్ కోసమని కత్తిపూడి, రావికంపాడు శివార్లలో గల వెల్డింగ్ షాప్ వద్దకు వెళ్లాడు. కత్తిపూడి గ్రామానికి చెందిన కొచ్చెర్ల ప్రభాకర్ అనే వ్యక్తి వెల్డింగ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. వెల్డింగ్ చేసే సమయంలో ఖాళీ ట్యాంకర్ ఒక్కసారిగా పేలడంతో ఆ అదురుకు పక్కన ఉన్న ఇనుప కమ్మెలపై పడి తలకు బలమైన గాయాలు అవ్వడంతో డ్రైవర్, వెల్డర్ అక్కడికక్కడే మృతి చెందారు.

# సైకాలజీ, ఫిలాసఫీల్లో మాస్టర్స్ పూర్తిచేసిన ఏఎన్‌యు విసి రాజశేఖర్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** విద్యకు వయస్సుతో, వృత్తితో సంబంధం లేదంటారు పెద్దలు, చిన్నతనం నుంచే విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను వారిస్తూ ఉంటారు. చాలామంది తమకు నచ్చిన రంగాలవైపు మొగ్గుచూపుతుంటారు. ఈ క్రమంలో వారు అనుకున్న లక్ష్యాలు సాధించి తల్లిదండ్రులకు మంచి గుర్తింపును ఇస్తుంటారు. ఇదిలా ఉంటే "లేటు వయస్సులో లేటెస్టు డిగ్రీలు" సాధించిన వారు చాలా తక్కువ మంది ఉంటారు. వారిలో ముందువరుసలో నిలుస్తారు విసి ప్రొఫెసర్ రాజశేఖర్, ఎంఏ ఇంగ్లీష్, ఎంఫీల్, పిహెచ్‌డి పూర్తిచేసి అధ్యాపక వృత్తిని చేపట్టిన రాజశేఖర్ అనతి కాలంలోనే 100కు పైగా ఎంఫీల్, పిహెచ్‌డి డిగ్రీలను అందించిన అధ్యాపకునిగా ఘనతకెక్కారు. పరిశోధన పటిమ, పరిపాలన అనుభవం పరిగణనలోనికి తీసుకుని రిజిస్ట్రార్ హోదాకు ఎంపికయ్యారు. రిజిస్ట్రార్‌గా తనదైన శైలిలో పరిపాలన చేసి వర్సిటీ అభివృద్ధిని ముందుకు నడిపారు. కొన్నాళ్ళకు ఎఫ్ఏసి వైస్ చాన్సలర్‌గా నియమితులయ్యారు. నాలుగేళ్ళుగా విసిగా పదవి బాధ్యతలు నిర్వహిస్తూనే చదువుపై ఆసక్తికొనసాగిస్తూ విద్యార్థిగా మారాడు. ఎంత బిజీగా ఉన్న నిత్యం 3గంటలపాటు పుస్తకాలు చదవడం ఆయనకు హాబీగా అలవాడుపడింది, తనకు నచ్చిన మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్‌ఫిలాసఫీ, మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ సైకాలజీ కోర్సులను పూర్తిచేశారు. కోర్సులుపూర్తయిన సందర్భంగా విజయవాడ ఇగ్నో రీజనల్ సెంటర్ నుంచి అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రసాద్‌బాబు విసి రాజశేఖర్‌కు కోర్సులకు సంబంధించిన ప్రొవిజనల్ సర్టిఫికేట్‌తో పాటు మార్కుల జాబితాలను కూడా అందజేశారు. తనకు నచ్చిన అంశాలను నేర్చుకోవడానికి ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటానని విసి పేర్కొన్నారు. ఈ సందర్భంలో నూట అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ వైస్ చాన్సలర్‌గా విధులు నిర్వహిస్తూ విద్యార్థిగా పిజీ కోర్సులన పూర్తిచేయడం చాలా అరుదని అలాంటి ఘనతను సాధించిన రాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు. ఇలాంటి ఆలోచన సరళి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కొనియాడారు.

# అనంతలో అసంతృప్త వాదులకు వైఎస్ జగన్ అభయం

## - నేనున్నా.. మీ కండగా పార్టీ కోసం పని చేయండి - సంజీవపురం శిబిరంలో సీఎం జగన్ బుజ్జగింపులు - శింగనమల, అనంతపురం అర్బన్ నేతలతో భేటి



జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సంజీవపురం క్యాంపులో వైసీపీలో చేరుతున్న పుట్టపర్తి టిడిపి నాయకులు, చిత్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కూడా ఉన్నారు.

**అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా రంగంలోకి దిగి వైసీపీలో అసంతృప్తి వాదులతో బుజ్జగింపులకు శ్రీకారం చుట్టారు. వారి సమస్యలు, అభిప్రాయాలు విని నేనున్నా మీకు అండగా నన్ను మీరు ఎప్పుడైనా కలవచ్చు. ప్రస్తుతం పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిన ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను కలిసి కట్టుగా పనిచేసి గెలిపించుకుని రావాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అసంతృప్తి వాదులకు దిశ నిర్దేశం చేసిటన్లు తెలియవచ్చింది. శింగనమల, అనంతపురం అర్బన్, పెనుకొండ, రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి శాసనసభ స్థానాల్లో పలువురు నేతలతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గాల వారీగా వేరువేరుగా మాట్లాడినట్లు సమాచారం. ఒకానొక దశలో ఎమ్మెల్యే అభ్యర్థులపై కొందరు ఫిర్యాదులు కూడా చేయగా వాటిని సీఎం ఆలకించి ప్రస్తుత ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని ప్రత్యేకంగా సీఎం ఆదేశించినట్లు సమాచారం. ఏఏ నియోజకవర్గాల్లో ఎవరెవరు తటస్థంగా ఉన్నారు, ఎవరెవరు అసంతృప్తితో ఉన్నారో అలాంటి నాయకుల పేర్లను ఐ ప్యాక్ బృందం సీఎం కార్యాలయానికి ముందుగా నివేదించినట్లు తెలిసింది. ఆ నివేదికల ఆధారంగా అసంతృప్తితో ఉన్న నాయకులందరినీ నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ వద్ద హాజరయ్యే విధంగా వైసీపీ నాయకులు యత్నించారు. అందులో భాగంగా శింగనమల శాసనసభ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి ఎం.వీరాంజినేయులు ఎంపికపై కొందరు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేసి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అందులో భాగంగా శింగనమల నియోజకవర్గ వైసీపీ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల గోకుళ్‌నాథ్‌రెడ్డి, చామలూరు రాజగోపాల్, బుక్కరాయ సముద్రం రాజశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రామకృష్ణ తదితరులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో సంజీవపురం క్యాంపులో బేటీ అయ్యారు. ఈ బేటీలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా అసంతృప్తి వాదులు తమ అభిప్రాయాలను పార్టీలో తమ ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఎన్నికల్లో శింగనమల వైసీపీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పని చేయాలని మీకు ఎలాంటి సమస్య ఉన్నా ఎవరితో ఇబ్బంది ఉన్నా తమతో కలవచ్చని సీఎం వారికి హితవు చెప్పినట్లు సమాచారం. ఈ సంఘటనతో సీఎం ఇచ్చిన హామీతో శింగనమల నియోజకవర్గంలో వైసీపీ అసంతృప్తి నాయకులు మూడు నాలుగు రోజుల్లో పార్టీలో చురుగ్గా పని చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**అనంతపురం అర్బన్ నేతలు కూడా సీఎంతో బేటి :** అనంతపురం అర్బన్ స్థానానికి టికెట్ ఆశించి దక్కని నేతలు పార్టీలో స్తబ్దతగా ఉన్న నేతలు కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సంజీవపురం క్యాంపులో బేటి అయినట్లు సమాచారం. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, ఉర్దు అ కాదమి చైర్మన్ నదీం, అనంతపురం డిప్యూటీ చైర్మన్‌కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం మాజీ మేయర్‌రాగే పరుశురామ్ తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. అనంతపురం అర్బన్ స్తానంలో పార్టీ నేతలు తమను పట్టించుకోలేదని తమకు ఎలాంటి గుర్తింపు లేదని కొందరు నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నా తమకు టికెట్ దక్కలేదని కూడా అభిప్రాయ పడినట్లు సమాచారం.

# 9నుండి వసంత నవరాత్రులు



వేదవిద్యార్థులకు సంస్కృత పుస్తకాలు అందజేస్తున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 1, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 9 నుండి వసంత నవరాత్రులు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ క్రోథనామ సంవత్సరం ప్రారంభం ఉగాది పర్వదినం సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 9 రోజులు పలు రకాల వర్ణమయ పుష్పములతో దుర్గమ్మకు అర్చనలు నిర్వహిస్తామన్నారు. 9వ తేదీ ఉదయం శ్రీ అమ్మవారికి సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం శ్రీ అమ్మవారికి, ఉపాలయములందలి దేవతామూర్తులకు స్నపనాభిషేకం అనంతరం అలంకారం, నివేదన, మారతి, ఉదయం 8 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 8.15గంటలకు నవరాత్రుల కలశ స్థాపన, ప్రత్యేక పుష్పార్చనలను శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి మందిరము వద్ద ఏర్పాటు చేసిన వేదికవద్ద నిర్వహిస్తామన్నారు. ఉగాది సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు పంచాంగ శ్రవణము ధర్మపథం వేదికపై జరుగుతాయని, సాయంత్రం 4 గంటలకు మండపపూజ, అగ్నిప్రతిష్టాపన, యాగశాలనందు రుద్రహోమం నిర్వహించి, సాయంత్రం 6 గంటలకు వెండి రథోత్సవాన్ని శ్రీ మల్లిఖార్జున మహామండపం నుండి నిర్వహిస్తామన్నారు. ఈ రథోత్సవం మహామండపం నుండి కనకదుర్గానగర్, బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి, కోమలావిలాస్ సెంటర్, రమణయ్య కూల్‌డ్రింక్స్ షాపు, బోడెమ్మ హోటల్, 1టౌన్ పోలీస్ స్టేషన్, సామారంగం చౌక్, శ్రీనుహోటల్, బ్రాహ్మణవీది, రథం సెంటర్, కనకదుర్గానగర్ మీదుగా తిరిగి శ్రీ మల్లిఖార్జున మండవంకకు చేరుకుంటుందన్నారు. అలాగే ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 16వ తేదీన క్షేత్రపాలక ఆంజనేయస్వామివారికి శ్రీ అమ్మవారి మెట్ల వద్ద గల శ్రీ ఆంజనేయస్వామివార్లకు అభిషేకం, ఆకుపూజ, 17వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 10 గంటలకు ధర్మపథం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. 18 వ తేదీ ఉదయం పూర్ణాహుతి జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు శ్రీ రాముల వారి పట్టాభిషేకం జరుగుతుందని భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పుష్పార్చన ఆర్జిత సేవలో పాల్గొనే భక్తులు రు.2,500 ఉభయ రుసుము చెల్లించి ఉదయం 9 గంటలకు దంపతులిద్దరు పాల్గొనవచ్చని, వారికి శేషవస్త్రం, శ్రీ అమ్మవారి శ్రీచక్రపీఠం, పెద్దలడ్డు ఒకటి అందిస్తామన్నారు.

- ఉగాదినాడు నిలిపివేసే పూజల వివరాలు:

దుర్గమ్మ ఆలయంలో ఈనెల 9న శ్రీ అమ్మవారి ప్రదక్షణలు, సుప్రభాతసేవ, వస్త్రాలంకరణసేవ, ఖడ్గమాలార్చన, గణపతిహోమం, నవగ్రహశాంతి హోమం, పల్లకీసేవ నిర్వహిస్తామని, అలాగే ఈనెల 9 నుండి 24వ తేదీ వరకు రుద్రహోమం, మృత్యుంజయహోమం, నిర్వహిస్తామన్నారు. శాంతికళ్యాణము, పల్లకీసేవలను 19వ తేదీ నుండి 27 వరకు నిలిపివేస్తున్నట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు.

- మూలానక్షత్రం సందర్భంగా శ్రీసరస్వతియాగం: దుర్గమ్మ ఆలయంలో మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు శ్రీ సరస్వతి యాగం నిర్వహించారు. పూర్ణాహుతి నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

- దుర్గమ్మసేవలో రాష్ట్ర రోడ్‌సేఫ్టీ అథారిటీ చైర్మన్:

దుర్గమ్మను సోమవారం నాడు రాష్ట్ర రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్, ఐపిఎస్ అధికారిణి అయిన అంజనా సిన్హా దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- వేదవిద్యార్థులకు సంస్కృతభాష పుస్తకాల పంపిణీ:

దుర్గమ్మ ఆలయం నిర్వహిస్తున్న వేదపాఠశాలను సోమవారం ఆలయ ఇఒ కెఎస్ రామారావు దర్శించారు. ఈ సందర్భంగా సంస్కృత భాషయొక్క విశిష్టతను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన దశదిన సంస్కృత శిక్షణా శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం వేదవిద్యార్థులకు శ్రీ అమ్మవారి సుప్రభాతం, సంస్కృతభాష పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రిన్సిపల్ షణ్ముఖశాస్త్రి, ఉపాధ్యాయులు,. ఆలయాధికారులు పాల్గొన్నారు.

- దుర్గమ్మ ఆలయంలో పూలతో శ్రీచక్రం:

దుర్గమ్మ ఆలయంలో ధర్మపథం వేదిక వద్ద సోమవారం నాడు డా అనంతలక్ష్మి భవానీ సేవదారులతో కలిసి పుష్పాలతో శ్రీచక్రాన్ని చిత్రించారు. కార్యక్రమంలో ఇఒ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా అనంతలక్ష్మి ధార్మికోపన్యాసం చేశారు.

- లోకానికి ఆదర్శం శ్రీరామతత్వం: ధర్మపథంలో భాగంగా సోమవారం నాడు ధర్మపథం వద్ద శ్రీరామతత్వము అంశంపై సిహెచ్ వెంకటేశ్వర్లు ధార్మికోపన్యాసం చేశారు. లోకానికి శ్రీరామతత్వం ఆదర్శమని వివరించారు.

# ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న మీసాల గీత!



**విజయనగరం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త ప్రతినిధి** విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో దిగుతున్నారు... ఈమేరకు ఆమె నిర్ణయం తీసుకున్నారు...తన అనుయాయులతో చర్చించిన మీదట ఆమె ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని డిసైడ్ అయిపోయారు... నిజానికి ఆమె ఇప్పటి వరకూ సైలెంట్ మోడ్‌లోనే ఉన్నారు...గత ఎన్నికల్లో టిక్కెట్ రాకపోయినా..ఈసారి జరిగే ఎన్నికల్లో తనను ఎక్కడో అక్కడ ఎకామడేట్ చేయకపోతారా అనే ఆశతో ఆమె ఇప్పటి వరకూ వెయిట్ చేశారు...ఈ క్రమంలోనే ఆమె పేరు కాసేపు గజపతినగరం నియోజకవర్గం అని, మరి కాసేపు చీపురుపల్లి నియోజకవర్గం అని, మళ్ళీ అంతలోనే విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి అని ప్రచారం జరిగింది....ఈ ప్రచారాన్ని నిజం చేస్తూ టీడీపీ నిర్వహించిన ఐవీఆర్‌ఎస్‌లో కూడా ఆమె పేరును చేర్చి అభిప్రాయం తీసుకున్నారు...కానీ అంతలోనే...చీపురుపల్లికి కళా వెంకట్రావు పేరును, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా కలిశెట్టి అప్పల నాయుడి పేరును ఖరారు చేస్తూ అధికారికంగా జాబితా కూడా విడుదల చేశారు.. దీంతో సహజం గానే హతాశురాలైన మీసాల గీత ఆలోచనలో పడ్డారు... పుండు మీద కారం జల్లిన చందంగా జాబితా విడుదల చేసిన తర్వాతైనా పార్టీ హై కమాండ్ తనను పిలిచి ఏదో ఒకటి చెప్పకపోతుందా అని కూడా గీత ఎదురు చూశారు...చీపురుపల్లి లేకా, గజపతినగరం లేకా, విజయనగరం పార్లమెంటరీ టిక్కెట్ లేకా...అదీ ఇదీ ఏదీ లేక తనను పార్టీ హై కమాండ్ చిన్న చూపు చూడడం ఆమెను బాధించింది...ఏదీ ఇవ్వకపోగా, ఎక్కడా ఎకామడేట్ చెయ్యకపోగా కనీసం తనను పిలిపించి మాట్లాడకపోవడాన్ని ఆమె ప్రెస్టేజ్‌గా తీసుకున్నారు...ఈ నేపథ్యంలో ఆమె క్లియర్‌కట్ నిర్ణయం తీసుకున్నారు... ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో దిగుతున్నారు...గెలుస్తామా, ఓడతామా అనేది సెకండరీ అని...కనీసం మాట వరసకైనా అనలేదని ఆమె అంటున్నారు...ఇండిపెండెంట్‌గా బరిలో దిగడం ఖాయమని ఆమె చెబుతున్నారు...

# తాడిపత్రిలో భారీగా నగదు పట్టివేత

## రూ. 1.31 కోట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు

## ఆధారాలు లేకపోవడంతో ఐటీ అధికారులకు అప్పగింత



**తాడిపత్రి,ఏప్రిల్1, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడటంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.1,31,35,750 లు కోట్లు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నగదు రవాణాను అరికట్టడంలో భాగంగా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ సీఎం గంగయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణ సీఐ మురళీకృష్ణ, రూరల్ సీఐ లక్ష్మికాంతరెడ్డిలు చేపట్టిన తనిఖీల్లో ఈ నగదు పట్టుబడింది. తాడిపత్రికి చెందిన బంగారు వ్యాపారి షేక్ మస్తాన్ వలి, షేక్ నజీమున్నీసా, షేక్ రషీదా అనే ముగ్గురు వ్యక్తులు పోలీసుల తనిఖీలను చూసి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో వారిని తనిఖీ చేయగా ఈ నగదు లభ్యమైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు వారి వద్ద లేకపోవడంతో ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. షేక్ మస్తాన్ వలి ఇతర రాష్ట్రాల నుంచి బంగారు కొనుగోలు చేసి ఇక్కడికి తెచ్చి విక్రయిస్తుంటాడని తెలుస్తోంది. పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ గంగయ్య, సీఐలు మురళీకృష్ణ, లక్ష్మికాంతరెడ్డివివరాలు వెల్లడించారు.

# వలంటీర్లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేయాలి

## జైభారత్ నేషనల్ పార్టీ,లిబరేషన్ కాంగ్రెస్ నేతలు జె వివి లక్షీనారాయణ,విజయ్‌కుమార్ ఫిర్యాదు

**విజయవాడ,ఏప్రిల్1,ప్రభాతవార్తప్రతినిధి:** వాలంటీర్లుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్:కుమార్ మీనాకు జైభారత్ నేషనల్ పార్టీ,లిబరేషన్ కాంగ్రెస్ నేతలు జె వివి లక్షీనారాయణ,విజయ్‌కుమార్ ఫిర్యాదు చేసారు.వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని కోరారు.అనంతరం వివి లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఈసీని కోరినట్లు చెప్పారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు పెట్టాలని,వాలంటీర్లు, మెప్మా సిబ్బందిని బదిలీ చేయాలని కోరామని చెప్పారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు జరగాలన్నారు,సస్పెండైన వాలంటీర్లు వైకాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్నారు.ఒక ప్రాంతానికి చెందిన వాలంటీర్లును వేరే ప్రాంతాలకు పంపాలన్నారు. ఉదాహరణకు చెందిన వారిని రాయలసీమ జిల్లాలకు పంపాలన్నారు.వాలంటీర్లు స్థానికంగా ఉంటే ఎన్నికలు పారదర్శకంగా జరగవన్నారు. ఎన్నికల సంఘం వాలంటీర్లును తొలిగించడం గాక,బదిలీ చేయాలన్నారు.వివి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉందన్నారు.పార్టీ అభ్యర్థులను అన్ని నియోజకవర్గాల్లో నిలబెట్టే ఆలోచన ఉందన్నారు.ఇదే సందర్భంలో భావసారుపత్య కలిగిన పార్టీలతో కలసి ముందుకు సాగుతామన్నారు.ఎన్నికల్లో మద్యం,నగదు పంపిణీ నియంత్రించాలన్నారు.ఎన్నికల సంఘం తమ పార్టీకి టార్జిలైటు గుర్తు కేటాయించిందన్నారు.


# జగన్ మాదిగల ద్రోహి: ఎమ్మార్పిఎస్ నేత పేరెల్లి ఎలిషామాదిగ

**విజయవాడ, ఏప్రిల్ 1, ప్రభాత'వార్త' :** జగన్ మాదిగల ద్రోహి అని ఎమ్మార్పిఎస్ నేత పేరెల్లి ఎలిషామాదిగ ఆరోపించారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడైన జగన్ మోహన్‌రెడ్డి ఆయన రాజకీయ వారసుడు మాత్రం కాదంటూ కొట్టిపడేశారు. మందాకృష్ణ మాదిగ పాల్గొంటున్న మార్చి 29న జరగాల్సిన మాదిగల సభను దుర్మార్గంగా జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడ్డుకుందంటూ దుయ్యబట్టారు. ఈ సభను ఎట్టపరిస్థితుల్లోనూ జరిపి తీరుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఫిబ్రవరి 6, 7, 8 తేదీల్లో సుప్రీంకోర్టులో రిజర్వేషన్ల వర్గీకరణ విచారణకు ఏపి ప్రభుత్వం తరుపునుండి ఢిల్లీకి లాయర్‌ను పంపకపోవడం వైసిపి మాదిగల ద్రోహిగా ముద్రించబడిందన్నారు. అలాగే 29 రిజర్వ్‌డ్ సీట్లు వుంటే 19 మాలలకు కేటాయించి. 10 మాత్రమే మాదిగలకు కేటాయించారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన జగన్ ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు. వర్గీకరణకు జగన్ ప్రభుత్వం అనుకూలంగా వుందా లేదా అని ప్రశ్నించారు. మాదిగల అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చిన ఎన్‌డిఏ కూటమికి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికల నిబంధనల ఉల్లంఘన - వైఎస్సార్సీకి సానుకూలంగా పనిచేస్తున్న అధికారులు

## - పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఒక్క క్షణం కూడ బాధ్యతల్లో ఉండే అర్హత లేదు - ఎన్నికల కమిషన్‌కు టిడిపి, జనసేన, బిజెపి నేతల ఫిర్యాదు

**అమరావతి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ వైసిపికి అనుకూలంగా అధికారులు పనిచేస్తున్నారంటూ రాష్ట్ర టిడిపి, బిజెపి, జనసేన నేతలు సోమవారం రాష్ట్రఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదుచేశారు. వెలగపూడిలోని ఈసి కార్యాలయంలో ఆయన్ని మూడు పార్టీల నేతలు కలిశారు.. అనంతరం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడూత, కొంత మంది ప్రభుత్వ అధికారులు యదేచ్ఛగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ప్రతిపక్షనేతలు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఒక్క క్షణం కూడా ఆ పదవిలో ఉండే అర్హత లేదన్నారు. పల్నాడు పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజవకర్గాల్లో వైసిపిని గెలిపించి కానుకగా ఇస్తానని జగన్‌కు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ప్రమాణం చేశారని స్థానిక ప్రజలుచర్చించుకుంటున్నారని అన్నారు. నంద్యాల ఎస్పీకి ఈసి చీవాట్లు పెట్టినా అతని వైఖరిలో ఎలాంటి మార్పు లేదన్నారు. నంద్యాల జిల్లాలో టిడిపి కార్యకర్తలపై ఎన్ని దాడులు జరిగినా ఎస్పీ పట్టించుకోవటం లేదన్నారు. తిరుపతి కలెక్టర్ వైసిపి కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని, వీరందరినీ తొలగించాలని ఈసీని కోరామన్నారు. ఈనెల 5లోపు పింఛన్లు పంపిణీ చేసేలా ఆదేశించాలని కోరామన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పింఛన్లు రావని సోషల్ మీడియాలో వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. దీనికి బాధ్యులైన వారందరినీ అరెస్టు చేయాలని కోరామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆగమేఘాలపై మంగళగిరి మునిసిపాలిటీకి రూ.700 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలపై లేని ప్రేమ ప్రత్యేకంగా మంగళగిరి మునిసిపాలిటీపై ఎందుకు ? అని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోఉండగానే జీఓను ఎలా ఇస్తారని ప్రశ్నించారు.. ఈ జీవోను వెనక్కి తీసుకోవాలన్నారు. మంగళగిరిలో లోకేష్ గెలపు ఖాయమైందని, అందుకే వైసిపి ప్రభుత్వం అనైతిక చర్యలకు పాల్పడుతోందని అన్నారు.. తొలగించిన 440 మంది వలంటీర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, చర్చిలు, దేవాలయాల్లో వైసిపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించటం ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు. గుంటూరు వైకాపా ఎంపి అభ్యర్థి కిలారు రోశయ్య, పొన్నూరు అభ్యర్థి అంబటి రాంబాబు తమ్ముడు అంబటి మురళీ కృష్ణ ఓ గ్రామలోని చర్చిలో



సోమవారం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి, జనసేన, బిజెపి నేతలు

ప్రచారంనిర్వహించారన్నారు..మతం పేరుతో ఓట్లు అడిగారని అన్నారు.. వీరిపై చర్యలు తీసుకోవాలనికోరామని వర్ల రామయ్య తెలిపారు.. మేం చేసిన ఫిర్యాదులపై అన్ని అంశాలపై సిఇఒ సానుకూలంగా స్పందించి వాటిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు.

2-4pg7exHMNWJQE.qxd:2-4pg7exHMNWJQE.qxd 01/01/01 7:17 AM Page 1



### ప్రకృతి వైపరీత్యాన్ని గుర్తించకుండా కరవు పేరిట

# బిఆర్ఎస్, బిజెపి రాజకీయం

### పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి పొన్నం

**కొహెడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాన్ని గుర్తించకుండా కరవు పేరుతో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రాజకీయం చేస్తున్నాయని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేం ద్రంలోని లక్ష్మీగార్డెన్స్ లో నిర్వ హించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీని న మ్ముకొని ఉన్న ప్రతి కార్య కర్తకు పదవులు వచ్చేలా చూస్తా మన్నారు. కార్య కర్తలు సమన్వయంతో మెదిలి పార్లమెంటు ఎన్ని కలలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ కరవు తెచ్చిందని మాజీ సిఎం కెసిఆర్ అనడాన్ని అయన తప్పుపట్టారు. కరువుకు కాంగ్రెస్ కారణమని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించాలన్నారు. ఎంపిగా బండి సంజయ్ 5 యేళ్ల కాలంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలుచేసి తీరుతుందన్నారు. అంతకుముందు మండల పరిధిలోని చెంచల్‌చెరువుపల్లిలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, నవగ్రహ ధ్వజ శిఖర యంత్రం, ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంద ధర్మయ్య, దొమ్మాట జగన్‌రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, శెట్టి సుధాకర్, మల్లారెడ్డి, వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, బోయిని జయరాజ్, దూలం శ్రీనివాస్, అబ్దుల్ రఫీ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# 2023-24లో సరకు రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ పనితీరు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరం 2023...24లో సరుకు రవాణా రంగంలో, సరుకు రవాణా ఆదాయంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసిందని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. జోన్ మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటసారిగా సరుకు రవాణాలో 140 మిలియన్ టన్నుల మార్కును అధిగమించిందని, 141.117 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్‌ను సాధించింది. ఇది గత సంవత్సరం కంటే 8.785 మిలియన్ టన్నుల అధికం అని పేర్కొన్నారు. అదేవిదంగా జోన్ 2023..24 ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా ఆదాయంలో మొట్టమొదటసారి రూ. 13,000 కోట్ల రూపాయలను అధిగమించింది. రూ. 13,438.76 కోట్లకు చేరుకుంది. ఇది గతేడాది కంటే రూ. 506 కోట్లు ఎక్కువ. దక్షిణ మధ్య రైల్వేలోని అత్యుత్తమ పనితీరు జోన్‌లోని మొత్తం ఆరు డివిజన్లు ప్రదర్శించిన సమిష్టి కృషి ఫలితంగా సాధ్యమైంది. జోన్‌లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ దిశలో భాగంగా సరుకు రవాణా వినియోగ దారులను ఆకర్షించడానికి గతి శక్తి కార్గో టెర్మినల్స్, గూడ్స్ షెడ్‌ల మెరుగుదలలు మొదలైన వాటితో సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ఆర్థిక సంవత్సరం 2023...24లో భారతీయ రైల్వేలలోని మొత్తం సరుకు రవాణా పెంపుదలలో దక్షిణ మధ్యరైల్వే నుంచి దాదాపు 11.18 శాతం పెంపుదలకు దోహదం చేసింది. దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ సరుకు రవాణా పనితీరును సాధించడం, మునుపెన్నడూలేని విధంగా అత్యధిక సరుకు రవాణాను నమోదు, ఆదాయాన్ని నమోదు చేయడం ద్వార ఈ కీలక విభాగంలో వృద్ధిని కలుగజేయడంలో జోన్ నిబద్ధత, ప్రత్యేక దృష్టి సారించడాన్ని నొక్కి చెబుతుంది. ఈ అత్యుత్తమ విజయానికి ఆపరే టింగ్, కమర్షియల్ టీం చేసిన కృషిని జీఎం అభినందించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదే చొరవను కొనసాగించాలని వారికి సూచించారు.


సరకును లోడ్ చేస్తున్న సిబ్బంది

# సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

### ప్రయాణికుడి వద్ద భారీగా నగదు పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ స్టేషన్‌లోని పోలీసుల తనిఖీల్లో సరైన పత్రాలు లేని రూ.37 లక్షల డబ్బు బయటపడింది. వివరాల్లోకి వెళ్తే, ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలోని నగరంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తనిఖీల్లో భాగంగా సికిం దరాబాద్ రైల్వేస్టేషన్‌లోని అనుమా నాస్పద ప్రాంతా ల్లోనూ, ప్రయాణికుల్లో అను మానించదగ్గ వారిపైనా తని ఖీలు చేపట్టారు. సర్వ సాధారణంగా పోలీ సుల తనిఖీ జరుగుతుండగా తమిళ నాడుకు చెందిన లక్ష్మణ రామ్ అనే ప్రయాణికుడు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయ త్నంలో బరువైన లగేజీతో తన దారిన తాను వేగంగా నడ వడం ప్రారంభించగా, అనుమా నం వచ్చిన రైల్వే పోలీసులు అతనిని పట్టుకుని సోదాలు చేశారు.అతని బ్యాగ్గులో ఉన్న రూ.37 లక్షల డబ్బుని గుర్తిం చిన పోలీసులు ఈ డబ్బు తనకెలా వచ్చిందని అడుగగా అతడు తడబడుతూ సరైన సమాధానం చెప్పలేక పోయాడు. దాంతో ఆ డబ్బుని స్వాధీనం చేసుకున్న పోలీసులు సరైన పత్రాలు చూపించని కారణంగా ఆ నగదుని సీజ్ చేశారు. లక్ష్మణ రామ్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.


ప్రయాణికుడిని స్వాధీనం చేసుకున్న నగదుతో పోలీసులు

## తెగుళ్ల బారిన మిర్చి.. ఆందోళనలో రైతన్న

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలో మిర్చి పంటపై తెగుళ్లు విజృంభిస్తుండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా మిర్చి తోటలకు ముడత తెగులు వ్యాపిస్తోంది. మొక్కలు నాటిన నెల రోజుల వరకూ పంట బాగానే ఉన్నా తెగులు సోకడంతో చెట్టు పెరుగుదల నిలిచిపోయినట్లు పలువురు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చేతికి రావాల్సిన మిర్చి పంటకు ముడత తెగులు సోకడంతో ఇప్పటికీ పూత కూడా రాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పెరుగుదల లేక పూత, పిందె, కాయ రావడం లేదని అంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కో చెట్టుకు 5 కాయలకు మించి దిగుబడి రావడం లేదని వాపోతున్నారు. దీంతో జగిత్యాల, మెదక్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ తదితర జిల్లాల్లో తెగుళ్లతో చివరికు మిర్చి తోటలను పశువులకు మేతగా వదలివేస్తున్నారు. గడ్డి దొరక్క అల్లాడుతున్న జీవాలకు కనీసం ఆకులైనా ఉండాలని వదలివేస్తున్నారు. ఒక్కో మొక్క 2 రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి గాను నారు కొనుగోలుకు 16 వేల రూపాయలకు పైగా ఖర్చవుతోంది, అంతేకాకుండా పాటు పొలాన్ని సాగుకు సిద్ధం చేసుకునేందుకు ఖర్చులు, ఎరువులు, కూలీల తదతర వాటికి ఎకరానికి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే దాదాపు 900 ఎకరాలకు పైగా తెగుళ్లతో పంట పూర్తిగా నష్టపోగా, మరో వెయ్యి ఎకరాల్లో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాజన్న ఆలయ అభివృద్ధి

### దేవాదాయ శాఖలో అవినీతిపై విచారణ జరిపిస్తున్నాం

### రాజన్నను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ


సోమవారం శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారిని సోమవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయని, వాటిపై విచారణ జరిపించి, దేవుడు పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేసి, పాస్ బుక్‌లు అందజేస్తామని చెప్పారు. ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా నిధులను తీసుకు వచ్చే ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన అన్ని ఆలయాలను తిరుపతి దేవస్థానం నిధుల ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గతంలో జరిగిన దోపిడీలు లేకుండా ఆలయాలను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. బాసరలో జరిగిన అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చాయని, విచారణకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించి, అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, రాజన్న ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు రాకేష్, కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నాను

### ఆ పార్టీ నుండే పోటీ చేస్తా : వరంగల్ ఎంపి అభ్యర్థి బాబుమోహన్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** పార్టీ మారుతున్నట్లు వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నానని ఆ పార్టీ నుండి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ ఎంపి అభ్యర్థి బాబుమోహన్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను పార్టీలో చేరిన రోజు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ నన్ను ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారని, తెలంగాణ రాష్ట్ర ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులుగా కూడా నేను కొనసాగుతున్నానన్నారు. నేను పుట్టింది పెరిగింది నాబాల్యమంతా వరంగల్‌తోనే అనుబంధం ఉందన్నారు.పార్టీ మారుతున్నానని వదంతులు పుట్టించడం చీఫ్ పాలిటిక్స్ చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్నానన్నారు. 25 సంవత్సరాలుగా పాలిటిక్స్‌లో ఉన్నాను ఎక్కడ అబద్ధం ఆడలేదన్నారు. బిజెపికి వెట్టి చాకిరి చేశారు. ఎంతో మంది సభలు నిర్వహించానన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న బాబుమోహన్

# కడియంకు గుణపాఠం చెప్పాలి

### ఆయన వెళ్లాక పార్టీలో జోష్ కనిపిస్తోంది: మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పదవులను, కూతురికి టికెట్‌ను తీసుకొని పార్టీకి ద్రోహం చేసిన శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనిపిస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ మారేదే లేదని చెప్పిన శ్రీహరి ఎందుకు మారాడో సమాదానం చెప్పాలన్నారు. కడియంకు నైతిక విలువలు ఉంటే బిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. దొంగల కండువ కప్పించుకునే స్థాయికి శ్రీహరి దిగజారుడు అవసరమా అన్నారు. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోతున్నాయన్నారు. ఆ పార్టీలోకి శ్రీహరి పోయిండని కష్టపడే కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ద్రోహం చేసిన వాళ్లను మళ్లీ చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు. వరంగల్ తొలి నుంచి ఉద్యమాల గడ్డ బిఆర్ఎస్‌కు అండగా ఉందన్నారు. కార్యకర్తల కాళ్లు కడిగి నెత్తిపై చల్లుకున్నా తక్కువే అన్నారు. వరంగల్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. ఐదు మెడికల్ కాలేజిలు, సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి, టెక్స్‌టైల్ పార్కు తెచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికార చిహ్నంలోని కాకతీయ తోరణాన్ని తీసేస్తామని రేవంత్ అంటున్నారని అదే జరిగితే వరంగల్ అగ్నిగుండమవుతుందన్నారు. కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. కాకతీయ తోరణం వరంగల్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. రెండు లక్షల రుణమాఫీ పించన్, రైతుబంధు పెంపు, వడ్లకు బోనస్, మహిళలకు 2500 కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామి కూడా అమలు కాలేదన్నారు. ఈ హామీలు అమలు అయిన వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, కాని వాళ్లు బిఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దు కష్టాలు మనకు కొత్తకాదు రేవంత్ నాయకులను కొనగలడే కాని ఆత్మగౌరవం ఉన్న ఉద్యమ నాయకులను కొనలేడన్నారు. నిరుద్యోగులకు రూ.4వేల బృతి ఇస్తామని వాళ్లను మోసం చేసింది కాంగ్రెస్ అన్నారు. ఆ హామినే ఇవ్వలేదని అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క అబద్దమాడిండన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. వడ్లను రూ.2500 కొన్నాకనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడుగాలన్నారు.


సోమవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## మంత్రి కొండా సురేఖ దంపతులతో కడియం భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య సోమవారం రాష్ట్ర అటవీ,పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్నదనీ, దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచార వ్యూహాలపై నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కాగా, తమ ఇంటికి వచ్చిన సందర్భంగా కడియం శ్రీహరి, కావ్యలను కొండా దంపతులు నూతన వస్త్రాలతో సత్కరించారు.

## టిక్కెట్ల కేటాయింపులో బిసిలను విస్మరిస్తున్న పార్టీలు

### 7న హైదరాబాద్‌లో విస్తృతస్థాయి సమావేశం : జాజుల

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త:** గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రధాన రాజకీయ పార్టీలు బిసిలకు టిక్కెట్ల కేటా యింపులో అన్యాయం చేశా యని, అదేవిధంగా జనాభా దామాషా ప్రకారం టికెట్ ఇవ్వకుండా పూర్తిగా విస్మరిం చాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బిసి భవన్‌లో జరిగిన బిసి సంఘాల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ బిజెపి 17 పార్లమెంట్ స్థానాల్లో బిసిలకు 5, టిఆర్ఎస్ 6 టికెట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ పార్టీ మాత్రం 13 మంది అభ్యర్థులను ప్రకటిస్తే అందులో బిసిలకు మూడు టికెట్లు కేటాయించడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో కులపాలన చేయవద్దని స్వేచ్ఛ, సమానత్వం ఆత్మగౌరవ నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాల మద్దతు కూడగట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిసిల రాజకీయ భవిష్య త్తుపై రాజకీయ కార్యచరణ కోసం ఈనెల 7న నగరంలో బిసిల రాజకీయ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సమావేశంలో బిసి కులసంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి, కార్యనిర్వాహక అధ్యక్షుడు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జాజుల

## అధికారం పోయిందని కోపంతో కెసిఆర్ అబద్ధాలు చెబుతున్నారు!

### టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్లే కరవు పరిస్థితులు మళ్ళీ వచ్చాయని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోపించడం సిగ్గుచేటని టిపిసిసి అధికార ప్రతినిధి బండిసుధాక్ గౌడ్ విమర్శించారు.
సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్‌కు పంటలు వాడిపోవడానికి ఎండిపోవ డానికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు. జనగామాజిల్లాలో లక్షా 80వేల ఎకరాలలో వరిపంటసాగు చేయగా లక్ష ఎకరాల పంట వారం రోజులలో కోయబోతున్నారని ఆయన తెలిపారు. కెసిఆర్ పొలం బాట అని కొత్తనాటకంకు తెరలేపారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ హాయంలో ఖమ్మంలో రైతుకు బేడీలు వేశారని ఆయన గుర్తుచేశారు. 200మంది రైతులు ఆత్మహత్యచేసుకున్నారని అబద్దంను ఆయన ప్రచారంచేస్తున్నారని బండి ఆరోపించారు. గత ప్రభుత్వం ఎక్కడకూడా 24గంటలు కరెంటు ఉచితంగా ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌పాలన పట్ల ప్రజాదరణ పెరగడంతో ఓర్వలేక అవాస్తవాలను కెసిఆర్ ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## 70 మిలియన్ టన్నులతో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన సింగరేణి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంకు నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఈ ఆర్థిక సంవత్సరంలో 100శాతం సాధించింది. తాజాగా ముగిసిన ఆర్థిక సంవత్సరం లో 700,00,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, మార్చి ముగింపు వరకు 700,20,810 టన్ను లతో ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి వంద శాతం ఉత్పత్తిని సాధించింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్లలో ముగింపు మాసం మార్చిలో సింగరేణిలోనే అత్యధికంగా ఆర్జీ 1 నుంచి 4,01,300 టన్నులకు గాను 6,01,779 టన్నలతో 150శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్లలో నాలుగు డివిజన్లు మినహా మిగతా అన్ని డివిజన్లలో వంద శాతానికిపైగా ఉత్పత్తి సాధించింది. డివిజన్ల వారిగా ఇల్లందులో 109.2శాతం, ఆర్జీ 3లో 107.5శాతం, కొత్తగూడెంలో 106.6శాతం, మణుగూర్‌లో 106.2శాతం, బెల్లంపల్లిలో 102.7శాతం, ఆర్జీ 1లో 102.6శాతం, ఆర్జీ 2లో 102.1శాతం, మందమర్రిలో 91శాతం, శ్రీరాంపూర్‌లో 88.9శాతం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో 85శాతం, భూపాలపల్లి ఏరియాలో 72.6శాతం బొగ్గు ఉత్పత్తి జరిగింది. కాగా వంద శాతం ఉత్పత్తి సాధించడం పట్ల సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఉద్యోగులను, అధికారులను అభినందిస్తూ, ఇదేస్ఫూర్తితో కొనసాగాలని అన్నారు. సింగరేణిలో ఈ ఆర్థిక సంవత్సరం వంద శాతం ఉత్పత్తి సాధించారన్నారు.


ఉద్యోగులు, అధికారులతో సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

## నెట్‌వర్క్ హాస్పిటళ్ల సమస్యలు పరిష్కరించండి

### మంత్రి దామోదరకు అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు డా.వి.రాకేశ్, కార్యదర్శి డా.హరి ప్రకాశ్, డా.ఎం ప్రసాద్, డా.రమేశ్, డా.మధుతో కూడిన ప్రతినిధి బృందం సోమవారం మంత్రి దామోదరను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నెట్వర్క్ హాస్పిటల్స్ ఎదుర్కొంటునున్న సమస్యలపై రూపొందించిన వినతిపత్రం మంత్రికి సమర్పించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యల పరిష్కారంపై మంత్రి దామోదర సానుకూలంగా స్పందించారనీ, సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం అవుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## నల్గొండలో ఓటమి నమ్మలేకపోతున్నా

### ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచిన బిఆర్ఎస్

### చేసిన అభివృద్ధిని ప్రచారం చేసుకోలేకపోయాం: కెటిఆర్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** దశాబ్ద కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశాం. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలు చేశారు. చేసిన అభివృద్ధిని గడిచిన శాసనసభ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసుకోలేకపోయాం. నిరుద్యోగుల మనస్సును దోచుకోవడంలో విఫలమయ్యామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం నల్గొండ పర్యటనలో భాగంగా ఎండిన వరిపైర్లను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో నల్గొండలో బీఆర్ఎస్ ఓటమిని నమ్మలేక పోతున్నామని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచార సభల్లో ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి మెజార్టీ సీట్లు గెలుచుకుంటామని ఆశించామని, దురదృష్టవశాత్తు ఓటమి పాలయ్యామని అన్నారు. ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

## రాజకీయాలతో బాగుపడిన డికె అరుణ కుటుంబం

### టిపిసిసి అధికార ప్రతినిధి కల్వల సుజాత

**హైదరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త :** రాజకీయాలతో డికె అరుణ కుటుంబం మాత్రమే బాగుపడింది, పాలమూరు జిల్లాకు ఏమీ ఒరగలేదని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వల సుజాత ఆరోపించారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ దొరసాని అన్నందుకు జడుసు కుంటున్న డికె గతంలో రేవంత్‌రెడ్డిని ఎలాంటి మాటలు మాట్లాడిందో పాలమూరు ప్రజలకు తెలుసని ఆమె అన్నారు. పాలమూరు కరవుకు కారణం నీవే అని ఆమె ఆరోపించారు. జాతీయనాయకురాలుగా మంచి పరిచయాలు ఉన్న నీవు మహబూబ్‌నగర్‌కు ఏం అభివృద్ధి పనులు తీసుకొచ్చావని నిలదీశారు. పాలమూరు రంగారెడికి జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ఆమెను సుజాతప్రశ్నించారు.


గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న కల్వల సుజాత

2-4pg10.qxd:2-4pg10.qxd 01/01/01 6:39 AM Page 1



# సరికొత్త చరిత్ర సృష్టించిన శ్రీలంక



## ఒక్క శతకం లేకుండానే 531 పరుగుల భారీ స్కోరు

## టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయుల విధ్వంసం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక సరికొత్త చరిత్రను సృష్టించింది. టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై లంకేయులు విధ్వంసం సృష్టించారు. 48 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టిన లంక బంగ్లా బౌలర్లకు పీడకలను మిగిలిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగుల భారీ స్కోరు చేసింది. లంక తరఫున ఏ బ్యాటర్ కూడా సెంచరీ మార్క్‌ను అందుకోకపోవడం విశేషం. ఒక్క బ్యాటర్ కూడా సెంచరీ చేయకుండా శ్రీలంక 531 పరుగులు చేసింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఏ ఒక్క బ్యాటరూ శతకం సాధించకుండా ఈ అత్యధిక పరుగులు చేసిన జట్టుగా లంక రికార్డు సాధించింది. టాప్ ఏడుగురు బ్యాటర్లు అర్ధ శతకాలతో మాత్రమే మెరిశారు. కుశాల్ మెండిస్ 93 పరుగులతో అత్యధిక స్కోరు చేయగా, కమిందు మెండిస్ 92 పరుగులతో అజేయంగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు భారత్ పేరిట ఉండేది.

1976లో కాన్పూర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు ఒక్కరూ కూడా సెంచరీ చేయకపోయినా భారత్ 524/9 స్కోరు చేసి ఈ రికార్డును సృష్టించింది. ఇప్పుడు ఈ రికార్డును లంక బద్దలు కొట్టింది. ఓవర్‌నైట్ స్కోరు 314/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన లంక దినేశ్ చండిమాల్ 59 పరుగులు, ధనంజయ డిసిల్వా 70 పరుగులు, కమిందు మెండిస్ 92 పరుగులో నాటౌట్‌గా ఉండి అర్ధ సెంచరీలు సాధించడంతో 531 పరుగులు చేసి ఆలౌట్ అయింది. శ్రీలంక 521 పరుగులకు ఆలౌట్ చేసిన తర్వాత రెండో టెస్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 55 పరుగులు చేసింది. నైట్ వాచ్‌మెన్ తైజుల్ ఇస్లాం పరుగులేమీ లేకుండా బంగ్లా ఓపెనర్ జకీర్ హసన్ 28 పరుగులతో క్రీజులో ఉన్నాడు. కాగా బంగ్లాదేశ్ మ్యాచ్‌లో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 531 పరుగులు చేసి రికార్డు సృష్టించగా, ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ మరోసారి మెరిశాడు.

మెండిస్ వరుస ఇన్నింగ్స్‌లో మూడో టెస్టు సెంచరీని త్రుటిలో కోల్పోయాడు. లంక చివరి బ్యాటర్ అసిత ఫెర్నాండ్ డకౌట్ అయినప్పుడు మెండిస్ 92 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. కమిందు మెండిస్ తొలి టెస్టులో 102, 164 పరుగులతో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు చేశాడు.



# మెగా వేలంపై ప్రత్యేక చర్చ

## ఐపిఎల్ ఫ్రాంచైజీలతో 16న బిసిసిఐ కీలక సమావేశం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీలతో మెగా వేలంపై ప్రత్యేక చర్చ జరపాలని భారత్ క్రికెట్ కంట్రోల్ కౌన్సిల్ నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 16వ తేదీన కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను మొదలవగా, ఇప్పటి వరకూ 14 మ్యాచ్‌లు ముగిశాయి. టోర్నీలో పాల్గొన్న 10 ఫ్రాంచైజీల యాజమాన్యాలతో భారత్ క్రికెట్‌న నియంత్ర మండలి ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16వ తేదీన అహ్మదాబాద్‌లో జరగనుంది. అదే రోజు నరేంద్ర మోడీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సమావేశానికి ఐపీఎల్ జట్ల జట్ల యజమానులతో పాటు, చీఫ్ ఇగ్జిక్యూటివ్‌లు, ఆపరేషనల్ బృందాలను సైతం సమావేశానికి పిలిచే వీలుందని కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి. ఈ కీలక సమావేశానికి బిసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ సింగ్ ధూమాల్ సైతం హాజరుకానున్నారు. ప్రధానంగా మెగా వేలానికి ముందే పాలసీలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఫ్రాంచైజీలకు పంపిన అహ్వానంలో ఎజెండాను మాత్రం స్పష్టంగా వెల్లడించ లేదు. అలాగే ఐపీఎల్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై సైతం చర్చించనుంది. వేలానికి ముందు ఆటగాళ్ల రిటైన్‌పై చర్చించే వీలుందుంది. రిటైన్ విషయంలో జట్ల యాజమాన్యాల మధ్య ఇప్పటికే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దీనిపై వేలానికి ముందే ఒక నిర్ణయానికి రావాలని బిసిసిఐ భావిస్తోంది. అంతేకాకుండా కొన్ని ఫ్రాంచైజీలు రిటైన్ ఆటగాళ్ల సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నాయి. అయితే దీన్ని మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయి. వీటితో పాటు సాలరీ క్యాప్‌పై చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# ఢిల్లీ కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్

## ఐపిఎల్‌లో స్లో ఓవర్ రేట్‌తో రూ.12 లక్షల భారీ జరిమానా



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17లో ఢిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు షాక్ తగిలింది. ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై గెలిచి ఢిల్లీ క్యాపిటల్స్ బోణీ కొట్టింది. ఈ విజయంలో హాఫ్ సెంచరీ 51 పరుగులతో ఢిల్లీ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ మెరిశాడు. దాదాపు ఏడాదిన్నర తర్వాత మైదానంలోకి అడుగుపెట్టిన అతడు రెండు మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఇప్పుడు మూడో మ్యాచ్‌లో అదరగొట్టాడు. ఒంటి చేత్తోనే సిక్స్ కొట్టి పాత పంత్‌ను గుర్తు చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత దీని గురించి మాట్లాడాడు. మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుతం చేశారని పేర్కొన్నాడు. పృథ్వీ షా, ముఖేశ్ కుమార్ మంచిగా రాణించారని కితాబునిచ్చాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో తమ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారన్నారు. గత మ్యాచ్‌లో జరిగిన తప్పిదాలను గుర్తించి, వాటిని అధికమించి బరిలోకి దిగామని వివరించాడు పృథ్వీ షా బాగా కష్టపడ్డాడని, అందుకే అతనికి ఛాన్స్ ఇచ్చినట్లు చెప్పాడు. అలాగే ముఖేష్ కుమార్ కీలక సమయాల్లో వికెట్లు తీసి అదరగొట్టాడని తెలిపాడు. పరిస్థితులు ఆధారంగా అతడితో బౌలింగ్ చేయించాలని భావించామని పేర్కొన్నాడు. అలాగే డెత్ ఓవర్లలో అతడు అద్భుతంగా బౌలింగ్ చేశాడని వెల్లడించాడు. తమ జట్టు పుంజుకున్న తీరు మంచిగా ఉందని, తాను కూడా ప్రారంభంలో కాస్త టైమ్ తీసుకున్నట్లు చెప్పాడు. చాలా రోజుల తర్వాత క్రికెట్ ఆడుతున్నామని, కచ్చితంగా మంచి ఇన్నింగ్స్ ఆడతానని భావించిటన్లు తెలియచేశాడు. ఒటి చేత్తో సిక్స్ కొట్టడంపై మాట్లాడటానికి ఏమీ లేదని, ఈ ఆట కోసమే దాదాపు ఏడాదిన్నర పాటు వెయిట్ చేసినట్లు పేర్కొన్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్‌కు ఓ చేదు అనుభం కూడా ఎదురైంది. అతడికి 12 లక్షల రూపాయల మేర జరిమానా విధిస్తూ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు. స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్ కు జరిమానా విధించినట్లు తెలిపారు. కాగా ఈ మ్యాచ్‌లో పంత్ ప్రదర్శనకు ప్రశంసలు దక్కుతున్నాయి.



## 17న కోల్‌కతా, రాజస్థాన్ మ్యాచ్ జరిగేనా?

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో వివిధ జట్ల మధ్య ఉత్కంఠ పోరాటాలు క్రికెట్ అభిమానులను అలరిస్తున్నాయి. ఈ మెగా టోర్నీని 11 రోజు లుగా ఫ్యాన్స్ మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే కోల్‌కత్తా నైట్ రైడర్స్ (కెకెఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్) మధ్య ఈ నెల 17న జరిగే మ్యాచ్ తేదీ మారే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈడెన్ గార్డెన్స్‌లో ఏప్రి యల్ 17న శ్రీరామ నవమి పర్వదినం సంద ర్భంగా అదే రోజు జరగాల్సి న ఈ మ్యాచ్‌ను మరొక తేదీ లేదంటే వేరే స్టేడియంలో నిర్వహించే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా శ్రీరామ నవమి పండుగను భక్తి శ్రద్ధలతో చేసుకుంటారు. అందుకని ఆ రోజున కోల్‌కతాలోని పోలీస్ సిబ్బంది అంతా భద్రతా ఏర్పట్లలో మునిగి ఉంటుంది. అందువల్ల క్రికెట్ మ్యాచ్‌కు పోలీస్ సెక్యూరిటీ కల్పించడం సాధ్యం కాకపోవచ్చని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లు అభిప్రాయ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు అసోసియేషన్లు పోలీస్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాయి. దీంతో త్వరలోనే కోల్‌కతా, రాజస్తాన్ జట్ల మధ్య మ్యాచ్ షెడ్యూల్ గురించి ఇండియన్ ప్రీమియర్ లీగ్, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్వహకులు ఒక ప్రకటన చేయనున్నారు.

# అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సభ్యుడు దీపక్ అరెస్ట్



**న్యూఢిల్లీ:** ఇద్దరు క్రీడాకారిణులపై భౌతిక దాడికి పాల్పడినందుకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు దీపక్ శర్మను గోవా పోలీసులు అరెస్ట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘానికి దీపక్ కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఇండియన్ వుమెన్స్ ఫుట్‌బాల్ (ఐడబ్ల్యూఎల్) రెండో డివిజన్ లీగ్‌లో పాల్గొనేందుకు ఖాడ్ ఎఫ్‌సీ (హిమాచల్‌న ప్రదేశ్) ఫుట్‌బాలర్లు గవా వచ్చారు. మార్చి 28వ తేదీ రాత్రి ఖాడ్ ఎఫ్‌సీ యజమాని దీపక్ అమ్మాయిల గదిలోకి చొరబడి క్రీడాకారిణులపై భౌతికంగా దాడికి పాల్పడ్డాడన్నది ఆరోపణలు వచ్చాయి. దీనిపై అధికారికంగా ఫిర్యాదు అందడంతో దీపక్‌ను పిలిచి పోలీసులు విచారించారు. తదుపరి మహిళలపై భౌతిక దాడికి పాల్పడడంతో సంబంధిత సెక్షన్ల కింద దీపక్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ సందేశ్ వెల్లడించారు.

# పదేళ్లలో ఆర్‌బిఐ చర్యలు భేష్: మోడీ

**ముంబై, ఏప్రిల్ 1:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై ప్రధాని మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. గడచిన పదేళ్లలో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావడంలో ఆర్‌బిఐ కీలక భూమిక పోషించిందని కొనియాడారు. రిజర్వ్ బ్యాంకు ఏర్పాటై 90యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముంబైలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బిఐ గవర్నర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. '2014లో ఆర్‌బిఐ 80వ వార్షికోత్సవానికి హాజరయ్యా. అప్పట్లో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ట్విన్ బ్యాలెన్‌షీట్ సమస్య తీవ్రంగా వేధించింది. పారు బాకీలతో బ్యాంకులు తీవ్ర ఒత్తిడితో ఉండేవి. అప్పట్లో బ్యాంకింగ్ వ్యవస్థ భవిష్యత్‌పైనా ప్రశ్నలు తలెత్తాయి. అలాంటిది పదేళ్లలో చాలా మార్పు వచ్చింది. బ్యాంకుల బాగుకోసం మా ప్రభుత్వం రూ.3.5లక్షలకోట్లను జొప్పించింది. నాడు దిక్కుతోచని స్థితిలో ఉన్న బ్యాంకులు ఇవాళ లాభాలబాటపట్టాయి. రుణాల జారీలో కొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. ఈ 10యేళ్లలో ఈ మార్పులు అంతసులువుగా ఏమీ జరగలేదు. మా ప్రభుత్వం, ఆర్‌బిఐ అనుసరించిన విధానాలే అందుకు కారణం. బ్యాంకింగ్‌వ్యవస్థ బాగు విషయంలో మా ఉద్దేశాలు స్పష్టంగా ఉండడంతో ఇవాళ ఈ పరిస్థితి సాధ్యమైంది. భవిష్యత్‌లోనూ ఆర్‌బిఐ భిన్నంగా ఆలోచించాలి. ఇందులో గవర్నర్ శక్తికాంత దాస్‌ది అందవేసిన చేయి' అని మోడీ కొనియాడారు. రాబోయే పదేళ్లలో దేశం ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సి న అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. అప్పుడే ఇతర దేశాల ప్రభావం మనపైపడదన్నారు. మూడోసారి తాము అధికారంలోకి వచ్చాక ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. ఈ పదేళ్లలో చూసింది కేవలం ట్రైలర్ మాత్రమేనని, భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో చేయాల్సింది ఇంకా చాలా ఉందని అభిప్రాయపడ్డారు. కొవిడ్‌ప్రభావంతో చాలాఆర్థికవ్యవస్థలు ఇబ్బందిపడితే,భారతదేశ ఆర్థిక వ్యవస్థమాత్రం సరికొత్తరికార్డులను నెలకొల్పిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణంకట్టడిలో ఆర్‌బిఐ బాగా పనిచేసిందని కితాబిచ్చారు.



# ఇపిఎఫ్‌ఒలో కొత్త నిబంధనలు

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త ఫైనాన్షియల్ యేడాది ప్రారంభంతోనే పలు ఆర్థికనిబంధనల్లో మార్పులు అమల్లోకి వచ్చాయి. వీటిలో ప్రత్యేకంగా వేతన జీవుల కోసం ఇపిఎఫ్, ఎన్‌పిఎస్, టాక్స్ విధానం, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి రూల్స్‌ను ప్రభుత్వం మార్చింది. అయితే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్‌ఒ) ఓ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇప్పటి వరకు ఉద్యోగులు కంపెనీ మారిన అనంతరం వారి పిఎఫ్ అకౌంట్స్‌ను మాన్యువల్‌గా కొత్త కంపెనీకి లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ పద్ధతికి చరమగీతం పాడాలని ఇపిఎఫ్‌ఒ భావించింది. ఆటోమేటిక్ విధానాన్ని అమలు చేయనుంది. పిఎఫ్ ఖాతా నిర్వహణ గురించి చాలా మందికి అంతగా అవగాహన ఉండదు. ఓ కంపెనీని విడిచి మరో కంపెనీలో జాయిన్ అయిన అనంతరం సంస్థ హెచ్‌ఆర్ విభాగం కొత్త పిఎఫ్ అకౌంట్ క్రియేట్ చేస్తుంది. పాత ఖాతా మాత్రం అలాగే ఉండిపోతుంది. ఎవరైనా ఖాతాను కొత్త అకౌంట్‌తో విలీనం చేయాలంటే హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌కు రిక్వెస్ట్ ఫార్వార్డ్ చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడంలో చాలా మంది విఫలమై ఓ ఉద్యోగికి విభిన్న ఖాతాలు ఉంటున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు ఇపిఎఫ్‌ఒ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఉద్యోగి నుంచి అభ్యర్థన అవసరం లేకుండానే ఆటోమేటిక్‌గా పాత కంపెనీ ఖాతా కొత్త అకౌంట్‌లో విలీనం అయ్యేలా మార్పులు తీసుకు వచ్చింది. ఉద్యోగుల పోర్టబిలిటీకి సంబంధించి ఇదో పెద్ద టాస్క్ కాగా కంపెనీల యాజమాన్యానికి కూడా పిఎఫ్ ఖాతాల నిర్వహణ ప్రక్రియ సులభతరం అవుతుంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లోముగిసాయి. సెన్సెక్స్ చివరికి 363 పాయింట్లు పెరిగి 74,014 పాయింట్లకు చేరింది. నిఫ్టీ కూడా 135 పాయింట్లు పెరిగి 22,464 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో బ్యాంకు నిఫ్టీ 454 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 836 పాయింట్ల మేర లాభపడడంతో ఇన్వెస్టర్లు ఆనందంగా ఉన్నారు. ఇదే సమయంలో నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్ రంగాల్లోని కంపెనీల షేర్లు భారీగా లాభపడడంతో సూచీలు అధిక లాభాలను నమోదు చేశాయి. ఎన్‌ఎస్‌ఇలో జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్, దివీస్ ల్యాబ్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, అపోలో హాస్పిటల్స్, కోల్ ఇండియా, అదానీ ఎంటర్ ప్రైజెస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిండాల్కో, డాక్టర్ రెడ్డీస్, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని ముగించాయి. ఇదే క్రమంలో ఐషర్ మోటార్స్, టైటాన్, నెస్లే ఇండియా, ఎల్ టిఐఎమ్, టాటా కన్జూమర్, బజాజ్ ఆటో, ఎయిర్ టెల్, హీరోమోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ లైఫ్, బ్రిటానియా, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్‌మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఐటిసి, ఇన్ఫోసిస్, మారుతి, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# భారత్‌ను హరిత ఆర్థికవ్యవస్థగా మార్చడమే లక్ష్యం: గడ్కరీ

**ముంబై, ఏప్రిల్ 1:** భారత్‌ను హరిత ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ఆశయంలో భాగంగా హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. దేశంలో ఉన్న 36 కోట్ల పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి దేశాన్ని విముక్తం చేయాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్ కార్లను పూర్తిగా వదిలించుకోవడం కష్టమే కానీ అసాధ్యం కాదని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి గడ్కరీ సోమవారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంధన దిగుమతులపై భారత్ యేటా రూ.16 లక్షల కోట్లు వెచ్చిస్తోంది. ఈ డబ్బును రైతుల జీవితాల మెరుగుదలకు వినియోగిస్తామని, తద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని, యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి వివరించారు. హైబ్రిడ్ వాహనాలపై జిఎస్‌టిని ఐదు శాతానికి, ఫ్లెక్స్ ఇంజిన్లపై 12శాతానికి తగ్గించే ప్రతిపాదనను ఆర్థిక మంత్రిత్వ శాఖ పంపామని గడ్కరీ తెలిపారు. జీవ ఇంధనాల వినియోగాన్ని పెంచడం ద్వారా దేశ ఇంధన దిగుమతి నుంచి బయటపడగలమనే విశ్వాసం ఉంది. తాను 2004 నుంచి ప్రత్యామ్నాయ ఇంధనాల కోసం ప్రయత్నిస్తున్నానని, వచ్చే 5-7యేళ్లలో పరిస్థితులు మారతానే నమ్మకం తనకుందన్నారు. ఇది పూర్తిగా జరిగేందుకు నిర్దిష్ట తేదీ, సంవత్సరం చెప్పలేను. ఇది ఎంతో కష్టమైన పనే అయినప్పటికీ, అసాధ్యం కాదని గడ్కరీ అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి వేగాన్ని బట్టి రానున్న కాలంలో ప్రత్యామ్నాయ వాహనాల కల నెరవేరుతుందనే నమ్మకం పెరిగింది. బజాజ్, టివిఎస్, హీరో లాంటి కంపెనీలు ఫ్లెక్స్ ఇంజిన్‌లతో కూడిన మోటార్‌సైకిళ్ల తయారీపై పనిచేస్తున్నాయి. అదే టెక్నాలజీతో ఆటో రిక్షాలు కూడా తయారు కానున్నాయి. తాను కూడా హైడ్రోజన్‌తో నడిచే కారులో తిరుగుతున్నాను. టాటా, అశోక్ లేలాండ్ కంపెనీలు హైడ్రోజన్‌తో నడిచే ట్రక్కులను తీసుకొచ్చాయి. ఈ మార్పులన్నీ గమనిస్తే త్వరలో భారత్ ఇంధన దిగుమతులు ఉండవని అనిపిస్తోందని గడ్కరీ పేర్కొన్నారు.



# అదానీ టోటల్ గ్యాస్ జోష్


**ముంబై, ఏప్రిల్ 1:** దేశీయ స్టాక్‌మార్కెట్లు కొత్త ఆర్థిక సంవత్సరం రోజే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ సమయంలో గౌతమ్ అదానీకి చెందిన అదానీ టోటల్ గ్యాస్ షేర్లపై ఇన్వెస్టర్లు కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. ట్రేడింగ్ సమయంలో షేరు దాదాపు 8శాతం పెరిగి రూ.1000 స్థాయికి చేరుకుంది. వాస్తవానికి అదానీ టోటల్ అనుబంధ సంస్థ అదానీ టోటల్ ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ మథుర జిల్లాలో ఉన్న బర్సానా బయో గ్యాస్ ప్లాంట్‌లో ఫేజ్-1 కార్యకలాపాలను ప్రారంభించింది. ఉత్తరప్రదేశ్‌లోని బర్సానా బయోగ్యాస్ ప్రాజెక్ట్ మొత్తం నిర్మాణ 3 దశలను కలిగి ఉంది. ఇది రోజుకు 600 టన్నుల ఫీడ్‌స్టాక్ సామర్థ్యాన్ని సాధిస్తుందని అదానీ టోటల్ గ్యాస్ తెలిపింది. దీని ద్వారా 42 టిపిడి కంప్రెస్డ్ బయో గ్యాస్, 217 టిపిడి సేంద్రీయ ఎరువులు ఉత్పత్తిఅవుతాయి. బర్సానా బయో గ్యాస్ ప్లాంట్ కోసం ప్రాజెక్ట్ మూడు దశల వ్యయం రూ.200 కోట్లకుపైగా ఉండనుంది. ఇది అదానీ టోటల్‌ఎనర్జీ బయోమాస్ లిమిటెడ్ కంపెనీ మొదటి కంప్రెస్ట్ బయోగ్యాస్ ఉత్పత్తి సౌకర్యం. కంపెనీ లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌ఎన్‌జి) విభాగంలో, అదానీ టోటల్ గ్యాస్ గుజరాత్‌లోని దహేజ్‌లో తన మొదటి ఎల్‌ఎన్‌జి రిటైల్ అవుట్‌లెట్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా దేశంలోని వ్యూహాత్మక ప్రదేశాల్లో ఎల్‌ఎన్‌జి స్టేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసే యోచనలో ఉంది.



# వాణిజ్యం

## మార్కెట్లోకి 8 కంపెనీల ఐపిఒలు..

**ముంబై, ఏప్రిల్ 1:** కొత్త నెల ప్రారంభమైంది. దేశీయ స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లు కొత్త ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వరుస ఐపిఒలు మార్కెట్లను ముంచెత్తేందుకు సిద్ధం అవుతున్నాయి. భారతీ హెక్సాకామ్ ఐపిఒ ఏప్రిల్ 3 నుంచి 5 వరకు పెట్టుబడిదారులకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ పరిమాణం రూ.4,275 కోట్లు. ఐపిఒ ద్వారా కంపెనీ 7.5 కోట్ల షేర్లను జారీచేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.542-570గా నిర్ణయించబడింది. రేడియోవాలా ఐపిఒ గత వారమే ప్రారంభమై నేటి వరకు తెరిచి ఉంది. ఈ ఎస్‌ఎమ్‌ఇ ఐపిఒ పరిమాణం రూ.14.25 కోట్లుగా ఉంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరు రూ.72నుంచి రూ.76గా నిర్ణయించబడింది. టిఎసిఇన్ఫోసెక్ ఐపిఒ ఏప్రిల్2 వరకు సమయం ఉంది. ఐపిఒ పరిమాణం రూ.29.99 కోట్లు. కంపెనీ 28.3 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.100 నుంచి రూ.106గా నిర్ణయించబడింది. యష్ ఆప్టిక్స్ అండ్ లెన్స్ ఐపిఒ మార్చి 27న ప్రారంభమైంది. ఏప్రిల్3 వరకు సమయముంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.53.15 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కోషేరుకు రూ.75నుంచి రూ.81గా నిర్ణయించబడింది. జై కైలాష్ నమ్కీన్ ఐపిఒ మార్చి 28 నుంచి ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఐపిఒకు ఒక్కో షేరు ధరను రూ.70 నుంచి రూ.73గాకంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా కంపెనీ 16.34 కోట్ల తాజా షేర్లను జారీచేయనుంది. కె2 ఇన్‌ఫ్రాజెన్ ఐపిఒ మార్చి 28నఐపిఒ ప్రారంభమై ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఈ ఐపిఒ పరిమాణం రూ.40.54 కోట్లు. ఈ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.111 నుంచి రూ.119గా నిర్ణయించబడింది. అలువింద్ ఆర్కిటెక్చరల్ ఐపిఒ మార్చి 28న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపిఒ ధరను రూ.45గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పరిమాణం రూ.29.70కోట్లు. క్రియేటివ్‌గ్రాఫిక్స్ సొల్యూషన్స్ ఇండియా ఐపిఒ ఈ ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.80 నుంచి రూ.85. మార్చి 28 నుంచి ఏప్రిల్ 4 వరకు తెరిచిఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా కంపెనీ 64 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపిఒ పరిమాణం రూ.54.40 కోట్లుగా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14